
Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com






కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 213 Issue No : 213 | మంగళవారం Tuesday | జూన్ 9, 2026 9 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# మేం రాజముద్రతో పట్టాలిస్తున్నాం..

- వాళ్లు దొంగ పట్టాలు సృష్టిస్తున్నారు
- గొడ్డలి పట్టే చేతులకు నాగలి పట్టే చేతులు ఎలా గుర్తుంటాయి..?
- 2027 నాటికి భూ రికార్డులు క్లీన్
- రికార్డుల పూర్తి ప్రక్షాళనకు 3 ఏళ్ల సమయం
- కరెన్సీ నోట్ల తరహాలో పాస్ పుస్తకాలకు భద్రతా ఫీచర్లు
- రాష్ట్రంలో రాజకీయం చేసే అర్హత గొడ్డలి పార్టీకి ఎక్కడిది..?
- ప్రజలకు, నిరుద్యోగులకు ఆ పార్టీ క్షమాపణలు చెప్పాలి
- సిద్ధాంతంలో మీ భూమి
- మీ హక్కు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి, ఆచంట :

2027 నాటికి రాష్ట్రంలో భూ రికార్డులను ప్రక్షాళన చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత పాలకులు పశ్చిమ గోదావరి జిల్లా లాంటి పచ్చని ప్రాంతంలోనూ భూ చిచ్చు పెట్టారని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. గజం భూమిని కూడా సద్వినియోగం చేసుకునే రైతులనూ గత ప్రభుత్వం వదిలి పెట్టలేదని తీవ్రస్థాయిలో ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో మీ భూమి- మీ హక్కు పేరిట రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దుర్మార్గమైన గత పాలకుల నిర్వాకంతో రికార్డులన్నీ గందరగోళంగా తయారయ్యాయని ప్రజలకు చెందిన భూముల విషయంలో సమస్యలు సృష్టించారని పేర్కొన్నారు.

2 పేజీలో..

ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన భూ రికార్డులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేసి యాజమాన్య హక్కుల్ని రక్షించామని వివరించారు. క్యూ ఆర్ కోడ్ సహా కరెన్సీ నోట్ల తరహాలోనే అత్యంత పటిష్టమైన భద్రతా ఫీచర్లతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు చేసిన అవకతవకల కారణంగా భూమి రికార్డుల ప్రక్షాళనకు 3 ఏళ్ల సమయం పడుతుందని సీఎం అన్నారు. దేశంలోనే తొలిసారి బ్లాక్ చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతీ యూనిట్ కు శాశ్వతమైన బ్లాక్ చైన్ ఐడీలు ఇస్తున్నామని.. దీని ద్వారా రికార్డులను ట్యాంపరింగ్ చేసేందుకు అవకాశం ఉండదని తెలిపారు. ప్రజల ఆస్తి పత్రాలపై ఫోటోలు ముద్రించుకున్నారని.. పొలం సరిహద్దు రాళ్లపై బొమ్మల కోసం రూ.800 కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ప్రస్తుతం భూముల రీసర్వే ప్రక్రియలో రైతులను కూడా భాగస్వాములను చేస్తున్నామని... ఈకేవైసీ చేశాకే పట్టాదారు పాస్ పుస్తకాలను ముద్రించి రైతులకు అందిస్తున్నామని అన్నారు.



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన

## ఘోర ప్రమాదం అత్యంత విషాదకరం

- మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి :

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్టీల్ మెల్టింగ్ షాప్–2 (ఎస్ఎంఎస్–2)లో హాట్ మెటల్ బకెట్లు కూలి పోవడంతో లిక్విడ్ స్టీల్ కార్మికులపై పడటం వల్ల పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దలను కోల్పోయిన బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

వివరాలు 2లో..



తెలంగాణను

## తాకిన నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు తెలంగాణను తాకినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం తెలిపింది. దీంతో రాష్ట్రంలో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే పూర్తిగా విస్తరించిన రుతుపవనాలు.. ఎపి, మహారాష్ట్రలో 30శాతం విస్తరించాయి. మరోవైపు నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలో పూర్తిగా వ్యాపించాయి.

## విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

- ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు
- 9మంది కార్మికుల దుర్మరణం
- ఏడుగురికి తీవ్ర గాయాలు..ఆస్పత్రికి తరలింపు
- మంటలు చెలరేగడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు
- ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..అధికారులతో ఆరా
- హుటాహుటిన విశాఖ బయల్దేరిన హోంమంత్రి అనిత






ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం :

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిప్రమాక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు.

2 పేజీలో..



ఒమన్ తీరంలో భారతీయ


## నౌకపై దాడి

న్యూఢిల్లీ : ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి జరిగింది. హార్ముజ్ జలసంధికి దక్షిణంగా 24మంది భారతీయ నావికులతో వెళుతున్న ఎంటి మారివెక్స్ నౌకపై దాడి జరిగిందని ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల మంత్రిత్వ శాఖ (ఎంఒపిఎస్ డబ్ల్యు) సోమవారం ధృవీకరించింది. అయితే ప్రస్తుతం సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని తెలిపింది. పశ్చిమాసియాలోని తాజా పరిణామాలపై జరిగిన అంతర్ మంత్రిత్వ

- మిగతా 2లో..

## ఫిలిప్పీన్స్‌లో భూకంపం

- 15 మంది మృతి



మనీలా : సోమవారం దక్షిణ ఫిలిప్పీన్స్ లో మిండానో ద్వీపానికి సమీపంలో 7.8 తీవ్రతతో భూకంపం సంభవిం చింది. ఈ భూప్రకంపనల కారణంగా భవనాలు కుప్పకూలి పోయాయి. దీంతో వీటి శిథిలాల కింద పడి 15 మంది మృతి చెందారు.

129 మంది క్షతగాత్రులయ్యారు అని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సోమవారం ఉదయం 7.40 గంటల సమయంలో ఈ భూప్రకంపనలు సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) వెల్లడించింది. భూకంప కేంద్రం మిండనో ద్వీపం దక్షిణ కొనలో ఉన్న సరంగాని ప్రావిన్స్‌లోని మాసిమ్‌కు పశ్చిమాన 32 కిలోమీటర్ల (20 మైళ్ల) దూరంలో సముద్రంలో ఉన్నట్లు యుఎస్‌జిఎస్ పేర్కొంది. అయితే నష్టం గురించి ఇంకా పూర్తి వివరాలు అధికారులు వెల్లడించలేదు.కాగా, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్స్ సిద్ధంగా ఉండాలని విపత్తు దళాలకు

2 పేజీలో..

## ఢిల్లీలో - ఇండియా బ్లాక్ కీలక సమావేశం



న్యూఢిల్లీ : ప్రతిపక్ష 'ఇండియా' బ్లాక్ సోమవారం న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ లో సమావేశమైంది. వామపక్ష నేతలు జాన్ బ్రిట్టాస్, దీపాంకర్ భట్టాచార్య, పి. సంతోష్ కుమార్ సహా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికా ర్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్లమెం టరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ

- మిగతా 2లో..

మహిళలకు అండగా..వృద్ధులకు భరోసాగా..

## ప్రతి వర్గానికీ ఆలంబనగా

సంక్షేమంలో రికార్డులు సృష్టిస్తూ సాగిన రెండేళ్ల కూటమి పాలన

- ఆర్థిక కష్టాలున్నా పండుగలా సంక్షేమం అమలు
- గతానికంటే డబుల్, త్రిబుల్ సంక్షేమం అందిస్తోన్న ఎన్డీఏ
- రెండేళ్ల పాలనపై సంక్షేమం థీమ్‌తో తిరుపతిలో బహిరంగ సభ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయింది. అనేక కష్టాలతో... విధ్వంసమైన వ్యవస్థల నడుమ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. జీతాలే సరిగా ఇవ్వలేని పరిస్థితుల్లో ఎన్డీఏ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టింది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టాలన్నా వీలు లేని విధంగా అప్పటి వ్యవస్థలన్నీ విధ్వంసం అయ్యాయి. పైసా ఖర్చు పెట్టాలన్నా... అనేక రకాలుగా ఆలోచించే పరిస్థితి నాడు ఉండేది. అలాంటి పరిస్థితి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గట్టెక్కించారు. సంపద పెంచారు.. ఆ మేరకు సంక్షేమం అందించారు. ఏపీలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమం రికార్డులు సృష్టిస్తోంది.

2 పేజీలో..




మాజీ సైనికోద్యోగుల సేవలను పార్టీ బలోపేతానికి

## వినియోగించుకుంటాం

- సజ్జల రామకృష్ణారెడ్డి

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మాజీ సైనికోద్యోగులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాజీ సైనికులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన మాజీ సైనికోద్యోగులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన సైనికులు ఇప్పుడు సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు.

2 పేజీలో..

## మాజీ సైనికోద్యోగుల సేవలను పార్టీ బలోపేతానికి

# వినియోగించుకుంటాం

మాజీ సైనికోద్యోగుల అనుభవం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను సమాజాభివృద్ధి కోసం వినియోగించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు




తెలిపారు.రాజకీయాలను ప్రజల సంక్షేమం, అభ్యుదయానికి సాధనంగా మాత్రమే భావించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలు అంటే అధికార రాజకీయాలు కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే జగన్ గారి లక్ష్యమని అన్నారు.డిఫెన్స్ సర్వీసుల్లో పనిచేసిన మాజీ సైనికుల సేవలను పార్టీ పరంగా ఎలా వినియోగించుకోవాలన్న దానిపై సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులతో ఒక అడ్‌హక్ కమిటీ ఏర్పాటు చేసి, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలు, అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మాజీ సైనికులు తమ అనుభవాన్ని వినియోగించాలని సూచించారు. అలాగే వైఎస్సార్‌సీపీపై తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందనే నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ వేదికపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. మంచి సమాజ నిర్మాణంలో మాజీ సైనికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సహకారంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నదే వైఎస్ జగన్ గారి ఆలోచన అని పేర్కొన్నారు.రెండు నుంచి మూడు నెలల్లో మరోసారి సమావేశం నిర్వహించి, మాజీ సైనికోద్యోగుల వింగ్ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, ప్రజా కార్యక్రమాలపై సమగ్రంగా చర్చిస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. సమావేశంలో పాల్గొన్న మాజీ సైనికులు పార్టీ నాయకత్వానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**మాజీ సైనికోద్యోగుల సమస్యల పరిష్కారానికి వైఎస్సార్సీపీ కట్టుబడి ఉంది: లేళ్ళ అప్పిరెడ్డి :** ఈ సమావేశంలో ఎమ్మెల్సీ, వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికుల సేవలను పార్టీ నిర్మాణంలో భాగం చేయాలని పార్టీ అధినేత శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ఆలోచిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు లక్షా పదివేల మంది మాజీ సైనికులు ఉన్నారని, వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి అనుభవం, క్రమశిక్షణ, నాయకత్వ సామర్థ్యాలను సమాజాభివృద్ధికి వినియోగించాలన్నదే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయాలన్న సంకల్పంతో పనిచేయాలని, అందులో మాజీ సైనికోద్యోగులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.దేశ రక్షణలో క్రమశిక్షణ, అంకితభావంతో విశిష్ట సేవలు అందించిన మాజీ సైనికులు, రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక విధానాలు, అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో ముందుండాలని సూచించారు. వారి సేవలు, అనుభవం పార్టీకి ఎంతో అవసరమని అన్నారు.వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మాజీ సైనికోద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. మాజీ సైనికుల సంక్షేమం, ఉపాధి, పునరావాసం తదితర అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించేందుకు పార్టీ కట్టుబడి ఉందన్నారు. పార్టీ అనుబంధ విభాగాల మాదిరిగానే మాజీ సైనికోద్యోగుల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, పార్లమెంట్, నియోజకవర్గ స్థాయిల వరకు కమిటీలను ఏర్పాటు చేసి సంస్థాగతంగా బలోపేతం చేస్తామని చెప్పారు. మాజీ సైనికోద్యోగులందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చి, వారి సామర్థ్యాలను ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించే దిశగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి మాజీ సైనికుడు భాగస్వామి కావాలని, సమిష్టిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని లేళ్ళ అప్పిరెడ్డి కోరారు.

# విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది.



గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కిందపడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ప్రమాదంపై వెంటనే స్పందించారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి హోంమంత్రి బయలుదేరారు.

# మేం రాజముద్రతో పట్టాలిస్తున్నాం..

ఇప్పటికే 6688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి భూమి రికార్డులను అప్డేట్ చేశామని అన్నారు. 26.46 లక్షల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. వచ్చే 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 67.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. 2027 నాటికి రాష్ట్రంలో ప్రతీ రైతు వద్దా తప్పుల్లేని పాస్ పుస్తకం ఉంటుందని అన్నారు.

**రెవెన్యూ శాఖలో సమూల మార్పులు**

రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తీసుకువస్తున్నామని... రీ-సర్వే 2.0 కింద ఇప్పటికే 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశామని సీఎం వివరించారు. విక్రయం, బహుమతి, విభజన వంటి 9 లక్షల లావాదేవీలకు 100 శాతం ఆటో మ్యుటేషన్ తెచ్చామని తెలిపారు. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేశామని... రూ.10 లక్షల లోపు ఆస్తులకు రూ.100తో బదిలీ చేస్తున్నామని స్పష్టం చేశారు. 1బీ, అడంగల్, డీకేటీ, ఇనాం, సీలింగ్ వంటి పాత రికార్డుల డిజిటైజేషన్ ప్రక్రియ చేపట్టామని అన్నారు. 80 శాతం ఈ-కేవైసీ పూర్తయిన తర్వాతే గ్రామాలను వెబ్ ల్యాండ్ 2.0లోకి తీసుకుంటున్నామని అన్నారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు, ట్రాకింగ్ సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలోని 1.37 లక్షల ఎకాల విలేజ్ సర్వీసు ఇనామ్ భూములను 22 ఏ నుంచి తప్పించామని తెలిపారు. తిరుపతి జిల్లాలో దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామ భూములను పరిష్కరించి వారికి అప్పగించామన్నారు. అక్వా రైతులకు అండగా నిలబడ్డామని సీఎం స్పష్టం చేశారు. గోదావరి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలతో పాటు, ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరిచారు. ఆక్వా జోన్ పరిధిలోని చెరువులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. అక్వా ఫీడ్ రేట్లు పెరగడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని రాయితీలు ఇవ్వాలని సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించాలని కేంద్రాన్ని కోరామన్నారు. పశ్చిమ గోదావరి లాంటి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై దృష్టి పెట్టామని సీఎం వివరించారు. ఆక్వా పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలు కాలుష్య సమస్యగా మారకుండా న్యూట్రాసిటికల్ ఔషధాల తయారు చేసుకునే అవకాశం ఉందన్నారు.

**రెండేళ్లుగా సమపాళ్లలో సంక్షేమం- అభివృద్ధి**

కూటమి ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని సంక్షేమం- అభివృద్ధి-సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా తిరుపతి, అమరావతి, విశాఖలో మూడు ప్రాంతాల్లో మూడు సభలు నిర్వహిస్తున్నామని సీఎం తెలిపారు. అభివృద్ధిని ట్రాక్ లో పెట్టామని .. పెట్టుబడులు ఉద్యోగాల కల్పన జరుగుతోందని అన్నారు. సంక్షేమంలో దేశంలో ఎవరూ చేయలేని విధంగా ప్రజలకు మేలు చేస్తున్నాం అని వివరించారు. సూపర్ సిక్స్ లో చెప్పినవాటికంటే అదనంగా ఇచ్చామని తెలిపారు. పెన్షన్, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్లు, మత్స్యకారులు ఇలా అందరికీ సంక్షేమం అందిస్తున్నామని వివరించారు.

**గొడ్డలి పార్టీది ఓర్వలేనితనం :** డీఎస్సీ ద్వారా దాదాపుగా 16 వేల మందికి టీచర్ ఉద్యోగాలు ఇచ్చామని .. పరీక్షలు అంటే తెలీని వ్యక్తులు, రిజర్వేషన్ల గురించి అవగాహన లేని వాళ్లు బురద జల్లే ప్రయత్నం చేస్న?న్నారని సీఎం ఆరోపించారు. గత పాలకులు జాబ్ క్యాలెండర్ ఇస్తామని దగా చేశారని.. కూటమి ప్రభుత్వం వచ్చాకే ఉద్యోగాలు ఇచ్చి జాబ్ కేలండర్ విడుదల చేశామన్నారు. దీన్ని చూసి ఓర్వలేకే నేరాలు ఘోరాలు చేసి ఎదుటివారిపై దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. గొడ్డలి పార్టీ చరిత్ర రాష్ట్రంలో అందరికీ తెలుసని... నేరాలు చేసి ఎదుటి వాళ్లపై నెట్టేస్తుందని ఆక్షేపించారు. చేసిన ప్రతీ ఆరోపణకూ మంత్రులు అధికారులు పూర్తిగా వివరణ ఇచ్చారని.. దీనికి ఆ వైపు నుంచి సమాధానం లేదని అన్నారు. అసలు రాష్ట్రంలో రాజకీయాలు చేసే అర్హత ఆ పార్టీకి లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులను గొడ్డలి పార్టీ నేతలు క్షమాపణలు కోరాలన్నారు. ప్రజల్ని క్షమాపణ కోరకుండా రాష్ట్రంలో రాజకీయాలు చేసేందుకు గొడ్డలి పార్టీకి అర్హత లేదన్నారు. ప్రజలకు రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నందుకు తాను సంతోషిస్తున్నానని.. కానీ వైసీపీ పార్టీ నేతలు రాష్ట్రంలో భూ కబ్జాలు చేశారని రికార్డులు తారుమారు చేశారన్నారు. తెలంగాణా రాష్ట్రానికి వెళ్లి అక్కడి ఎమ్మార్వో, జేసీ సంతకాలు ఫోర్జరీ చేసి రికార్డులు తారుమారు చేశారన్నారు. ఈ నేరంలో రూ.1500 కోట్ల అక్రమాలు జరిగాయన్నారు. ఇంత నేరం జరిగితే గొడ్డలి పార్టీ అధ్యక్షుడు.. వినుకొండ మాజీ ఎమ్మెల్యేను ఎందుకు సస్పెండ్ చేయలేదని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. గొడ్డలి పట్టుకునే చేతులకు నాగలి పట్టే రైతులు గుర్తుకు రారని.. కోడి కత్తి డ్రామాలు ఆడేవారికి వరికోతలు ఎలా తెలుస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. గంజాయి బ్యాచ్ లను ఓదార్చేవారికి పంటల సాగు ఎలా తెలుస్తుందని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలంటే గొడ్డలి పార్టీ వ్యక్తులను దూరంగా పెట్టాలని సీఎం వ్యాఖ్యానించారు.

**అందరి ఆరోగ్యం కోసం యోగాంధ్ర :** అనంతరం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై జిల్లా నివేదికను ముఖ్యమంత్రి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందించే వివిధ పౌరసేవలను మెరుగ్గా అందించటంలో కృషి చేస్తున్న అధికారులను అభినందించారు. ఆగస్టు 15 లోగానే రాష్ట్రవ్యాప్తంగా సంజీవని డిజిటల్ హెల్త్ రికార్డుల కార్యక్రమాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నట్టు వివరించారు. ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. త్వరలో రాష్ట్రంలో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మృగశిర కార్తెను పురస్కరించుకుని చేపలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. జూన్ 21 తేదీన రాష్ట్రంలో కోటి మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2047 సంపన్నమైన, ఆనందకరమైన ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయటమే లక్ష్యమని వివరించారు. అనంతరం సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఉత్పత్తి అవుతున్న కోకో ద్వారా తయారైన చాక్లెట్లను, కొబ్బరి, పామాయిల్ ఉత్పత్తుల ప్రదర్శనల్ని పరిశీలించారు. వరి ఊక, గడ్డి ద్వారా తయారైన వివిధ ఉత్పత్తులు, గుర్రపు డెక్క ద్వారా తయారైన వర్మీ కంపోస్టును సీఎం పరిశీలించారు. ఆక్వా వ్యర్థాల ద్వారా తయారైన ఉప ఉత్పత్తులను పరిశీలించి తయారీ దారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

# ఢిల్లీలో - ఇండియా బ్లాక్' కీలక సమావేశం

వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా , పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, బీహార్ ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్ మాజీ సిఎం, టిఎంసి అధ్యక్షురాలు మమతా బెనర్జీ తో పాటు టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా సమావేశానికి హాజరయ్యారు. శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాకరే వర్చువల్ విధానంలో ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఇటీవల తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టివికె)తో కాంగ్రెస్ చేతులు కలిపి, డిఎంకెతో ఉన్న దీర్ఘకాల భాగస్వామ్యానికి ముగింపు పలకడంతో .. ఈ సమావేశానికి స్టాలిన్ దూరంగా ఉన్నారు. అయితే, తమిళనాడుకు చెందిన విదుతలై చిరుతైగళ్ కచ్చి (వీసీకే) అధ్యక్షుడు తోల్ తిరుమావళవన్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్‌ఎస్‌పి) ఎంపీ ఎన్‌కె ప్రేమచంద్రన్ ఈ భేటీకి హాజరయ్యారు.ఇండియా బ్లాక్ సమావేశాన్ని చూసి బిజెపి భయపడుతోందని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కె.సి.వేణుగోపాల్ పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తనకు అటువంటి పోస్టర్లు కనిపించలేదని కొట్టిపారేశారు. బిజెపి రాజకీయ ఆధిపత్యాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు, కూటమిలోని అంతర్గత విభేదాల పరిష్కారానికి కూడా ఈ సమావేశం అత్యంత కీలకంగా మారనుంది. పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి ఓటమి తర్వాత ఈ భేటీ జరగడం గమనార్హం. కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్ డి ఎఫ్)కు వ్యతిరేకంగా కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలను ఈ సమావేశంలో ఎండగడతామని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు వామపక్షాలకు బిజెపితో పొత్తు ఉందంటూ కాంగ్రెస్ అధిష్టానం వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. పరస్పర గౌరవం, విశ్వాసం లేనప్పుడు ఐక్య ఉద్యమాన్ని నిర్మించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. 'దేశాన్ని కాపాడండి, బిజెపి హటావో' అనే ఉమ్మడి లక్ష్యంతో ఏర్పడిన ఇండియా బ్లాక్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చిస్తామని రాజా తెలిపారు. కేరళ ఎన్నికల సమయంలో తమ నాయకత్వంపై జరిగిన 'వ్యవస్థాగత ప్రచారం'పై సిపిఐ(ఎం) సైతం అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే ఇండియా బ్లాక్ ఐక్యతను కాపాడేందుకు ఎంపీ జాన్ బ్రిట్టాస్‌ను సమావేశానికి పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ సీనియర్ నేత నాయకుడు జైరామ్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కీలక సమావేశానికి మొత్తం 23 రాజకీయ పార్టీలు హాజరవుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. పార్టీల మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే ఊహాగానాలను కొట్టిపారేస్తూ.. ఇండియా బ్లాక్ ఐక్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## మహిళలకు అండగా..వృద్ధులకు భరోసాగా..

# ప్రతి వర్గానికీ ఆలంబనగా

సంక్షేమ పథకాల అమలు ఏ విధంగా చేయాలనే అంశంపై వివిధ రాష్ట్రాలు ఏపీ వైపే చూస్తున్నాయి. రెండేళ్ల కాలంలో ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ల మొత్తం అక్షరాలా రూ. 65,887 కోట్లు. అంటే ఏడాదికి సుమారు రూ.33 వేల కోట్లను పేదల సేవలో పేరుతో పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నారు. పొరుగు రాష్ట్రాలతో సహా.. దేశంలోని మరే ఇతర రాష్ట్రం కూడా ఈ విషయంలో ఏపీకి దరిదాపుల్లోకి కూడా రాలేకపోతోంది. ఇంకా కొన్ని రాష్ట్రాల్లో రూ.200, రూ. 500 మాత్రమే సామాజిక భద్రత పెన్షన్లను ఇస్తున్నారు. మన పొరుగునున్న రాష్ట్రాల్లో ఏపీ ఇస్తున్న దానిలో సగమే. ఈ సమయంలో దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఏపీ ప్రభుత్వం సామాజిక భద్రతా పెన్షన్లను రూ.4 వేలు చేసింది. ఈ పథకం అమలు ఓ రికార్డ్ అనే చెప్పాలి. అలాగే పేదవాడికి మూడు పూటలా తిండి పెట్టే అన్న క్యాంటీన్ల ఏర్పాటు దగ్గర నుంచి పేద, మధ్య తరగతి ప్రజలు గౌరవంగా జీవనం సాగించేందుకు అవసరమైన ప్రతీ అంశాన్ని చంద్రబాబు ప్రభుత్వం దగ్గరుండి చూసుకుంటోంది.

**అందరికీ వర్తించే సంక్షేమ పథకాల అమలు ఘనత కూటమిదే**

రెండేళ్ల పాలనలో తొలి రోజు నుంచి సంక్షేమానికే ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీట వేశారు. ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేశారు. ఆర్థికంగా ఎన్ని కష్టాలున్నా ఆడిన మాట తప్పకుండా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... సంక్షేమాన్ని కొత్త పుంతలు తొక్కించింది ఎన్డీఏ ప్రభుత్వం. సంక్షేమ పథకాలంటే.. ఏదోక వర్గానికి చెందిన వారిని లబ్దిదారులుగా ఎంపిక చేసుకుని లక్ష్యం చేసుకుని అందించడమనేది ప్రభుత్వాలకు అలవాటు. కానీ దీనికి భిన్నంగా కూటమి ప్రభుత్వం అందరికీ సంక్షేమాన్ని, ప్రభుత్వ సబ్సిడీలను అందించేలా ఓ రెండు పథకాలను అమలు చేసింది. వీటిల్లో ముందుగా చెప్పుకోవాల్సింది అన్న క్యాంటీన్ల గురించి. అన్న క్యాంటీన్లల్లో ఫలానా వర్గం వాళ్లకే భోజనం అందిస్తారనే రూల్ ఏమీ లేదు. అలాగే పేదవారికే అనే ఆంక్షలు లేవు. అన్న క్యాంటీన్లకు ఎవరైనా రావచ్చు... ఎవరైనా తినొచ్చు.. ఇదీ విధానం. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా రాష్ట్రంలోని అన్న క్యాంటీన్లల్లో చక్కగా భోజనం చేయవచ్చు. ఈ పథకం ద్వారా పేదలు, ఆటోడ్రైవర్లు, రోజు కూలీలు ఇలాంటి వారు ఎక్కువగా లబ్ది పొందుతున్నారు. నెలకు రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు వారి సంపాదనలో ఆదా చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 269 క్యాంటీన్లు ఉంటే వాటి కోసం ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.230 కోట్లను వెచ్చించింది. ఇక మహిళల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించింది. ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా పేద, మధ్య తరగతి నిబంధనలేవీ లేకుండా... ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. ఉద్యోగాలకు వెళ్లే స్త్రీలకు.. స్వయం ఉపాధి పొందుదామనే మహిళా రైతులకు, తమ ఉత్పత్తులను మార్కెట్టుకు తీసుకెళ్లే డ్వాక్రా మహిళలకు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే యువతులకు ఈ పథకం చక్కగా ఉపయోగపడుతోంది. అలాగే వివిధ పుణ్యక్షేత్రాలకు, టూరిస్ట్ స్పాట్లకు, బంధువుల ఇళ్లకు మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. అంతే కాకుండా.. గతంలో బస్ పాస్ తీసుకోవడానికి క్యూలైన్లల్లో గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. స్త్రీ శక్తి పథకం అమలుతో ఆ శ్రమ కూడా తప్పింది. ఈ పథకం కోసం ఇప్పటి వరకు రూ.2,565 కోట్ల సబ్సిడీ భారాన్ని భరించింది.

**రికార్డు సృష్టించిన తల్లికి వందనం..** రాష్ట్రంలో స్కూల్ కు వెళ్తోన్న ప్రతి పిల్లవానికి రూ.15 వేలను వారి తల్లుల ఖాతాలో వేయడమనేది దాదాపు అసాధ్యమని నాడు అధికారులు చెప్పారు. మరికొంత సమయం తీసుకుని తల్లికి వందనం అమలు చేద్దామని ఆర్థిక శాఖ అధికారులు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు సూచించారు. కానీ మహిళలకు ఇచ్చిన హామీని తప్పడానికి వీల్లేదని ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులను సమకూర్చుకుని తల్లికి వందనం అమలు చేసి తీరాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో సుమారు 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం అమలు చేస్తూ సుమారు 47 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లను జమ చేశారు. ఒక సంక్షేమ పథకానికి సంబంధించి ఒకేసారి ఇంత మొత్తం కేటాయించడం ఇదే తొలిసారి... ఇది ఓ రికార్డు. ఇక్కడ మరో ముఖ్య అంశం ఏమిటంటే... తల్లికి వందనం పథకం కిందే.. సుమారు రూ.75 వేలు.. అంతకు మించి కూడా డబ్బులు తీసుకున్న కుటుంబాలు ఉన్నాయి. మళ్లీ స్కూళ్ల రీ-ఓపెన్ చేసిన తర్వాత మరోసారి తల్లికి వందనం నిధులను జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీపం-2.0 పథకం ఇప్పటి వరకు 4.26 కోట్ల సిలిండర్లను ఉచితంగా ప్రభుత్వం అందించింది. దీని నిమిత్తం రూ. 3,100 కోట్లను కూటమి ప్రభుత్వం భరిస్తోంది. అలాగే అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మందికి రైతులకు ఇప్పటి వరకు రూ.8985 కోట్లను జమ చేశారు. దీని ద్వారా సుమారు 46 లక్షల మంది రైతులు లబ్ది పొందారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ. 7 వేలు మాత్రమే ఇస్తే... ఇప్పుడు రాష్ట్ర వాటా కింద రూ.14 వేలు చెల్లిస్తూ... కేంద్ర వాటాతో కలిపి ప్రతి రైతుకూ రూ.20 వేలు చొప్పున ప్రభుత్వం అందించింది. అలాగే ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో వంటి పథకాలను చాలా అందించారు. అందుకే కూటమి ప్రభుత్వానికి సంక్షేమ ప్రభుత్వం అనే బ్రాండ్ వచ్చింది.

## ఫిలిప్పీన్స్‌లో

# భూకంపం

ఆయన సూచించారు. ఈ విపత్తుపై ఫిలిప్పీన్స్ ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుంది అని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఫిలిప్పీన్స్‌కి సహాయమందించడానికి మలేషియా ప్రభుత్వం ముందుకొచ్చింది. 'బాధిత ప్రజలందరి భద్రత, క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను. ఈ కష్టకాలంలో వారికి బలం, ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను' అని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఎనిమిది నెలల క్రితం సెబు ద్వీపం సమీపంలో 6.9 తీవ్రతతో భూకంపం సంభవించింది. అప్పుడు 79 మంది మృతి చెందారు. మళ్లీ అంతకంటే తీవ్రతతో రెండు వారాల వ్యవధిలోనే ఇప్పుడు భూకంపం సంభవించడం తీవ్రంగా కలచివేస్తోంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం అత్యంత

# విషాదకరం

ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంస్థల్లో కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని వైఎస్ జగన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రమాద బాధి తులు, వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని విశాఖ జిల్లా, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ నాయ కులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ ఆదేశాలు జారీ చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు.

## ఒమన్ తీరంలో భారతీయ

# నౌకపై దాడి

సమావేశంలో షిప్పింగ్ విభాగం డైరెక్టర్ ఒపేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ.. ఈ రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు నౌకలో అగ్ని ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందిందని అన్నారు. సిబ్బంది అంతా క్షేమంగా ఉన్నారని అన్నారు. సముద్రయాన సిబ్బంది భద్రతను నిర్ధారించడానికి తమ మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విదేశాల్లోని భారత మిషన్లు, భారత నౌకాదళం, రక్షణ మంత్రిత్వ శాఖల సంప్రదిస్తున్నామని అన్నారు. నౌకపై ఆయుధం లేదా డ్రోన్ వంటివి ఢీకొట్టాయా లేదా అనేది ఇప్పుడే స్పష్టం చేయలేమని అన్నారు. ఆ నౌక హార్ముజ్ జలసంధికి దక్షిణ దిశగా స్పష్టమైన దూరంలో ఉందని అన్నారు. దాడి జరిగిన నౌకలో ఎటువంటి సరుకు లేదని అన్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, జూన్ 09, 2026


# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజల అర్జీల స్వీకరణ

## మంత్రి కొల్లు రవీంద్ర చొరవ



అమరావతి/ప్రజాభూమి ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ (సమస్యల పరిష్కార) కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్య క్రమంలో ఆయనతో పాటు టీడీపీ సీనియర్ నాయకుడు బూరగడ్డ వేదవ్యాస్, బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలయపాలెం విజయ్ కుమార్ కూడా భాగస్వాములయ్యారు.రాష్ట్రం నలుమూలల నుండి తమ సమస్యలను విన్నవించుకోవ డానికి వచ్చిన వందలాది మంది ప్రజల నుంచి వారు స్వయంగా వినతి పత్రాలను స్వీకరించారు.అర్జీదారుల వద్దకు వెళ్లి వారి బాధలను, సమస్యలను మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర నాయకులు ఓపికగా అడిగి తెలుసుకు న్నారు.

**తక్షణ పరిష్కారాలు:** ప్రజలు సమర్పించిన పలు తీవ్రమైన సమస్యలపై మంత్రి వెంటనే స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లలో మాట్లాడి, నిబంధనల ప్రకారం వాటిని త్వరితగతిన పరిష్కరించా లని ఆదేశాలు జారీ చేశారు.

**భరోసా ఇచ్చిన నాయకత్వం:** ప్రజల సమస్యల



పరిష్కారమే కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని, అర్జీలు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా నాయకులు హామీ ఇచ్చారు.



# సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బంది ఆవేదన

## జీతాలు ఎగ్గొడుతూ, కార్మికులను వేధిస్తున్న ఇన్‌ఛార్జ్.. కలెక్టర్‌కు ఫిర్యాదు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి (గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్) లో శానిటేషన్ విభాగం అవినీతి, అక్రమాలకు, నిరంకుశత్వానికి నిలయంగా మారిందని కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం విధులు నిర్వహించిన ఫస్ట్ అబ్జెక్ట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొందరు కార్మికులకు రావాల్సిన ఈపీఎఫ్ మరియు జీతాల డబ్బులు చెల్లించకుండా ఎగ్గొట్టిందని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదని ఆసుపత్రి శానిటేషన్ సిబ్బంది వాపోతున్నారు.పాత కాంట్రాక్టర్లతో కుమ్మక్కు.. కొత్త కాంట్రాక్ట్‌లోనూ వేధింపులుప్రస్తుతం ఆసుపత్రిలో కాంట్రాక్ట్ తీసుకున్న ఆల్ గ్లోబల్ సర్వీసెస్' సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు కూడా ఈపీఎఫ్, జీతాలు అందకుండా ఆసుపత్రి శానిటేషన్ ఇన్‌ఛార్జ్ బోరగడ్డ చక్రవర్తి అడ్డుపడుతున్నారని కార్మికులు నేరుగా ఆరోపి స్తున్నారు. పాత కాంట్రాక్టర్ల దగ్గర భారీగా లంచాలు తీసుకుని, ఆసుప త్రిలో దొంగ బిల్లులు సృష్టించి పంపించారని.. ఇప్పుడు కొత్త కాంట్రాక్ట్ సంస్థ దగ్గర కూడా డబ్బులు వసూలు చేస్తూ శానిటేషన్ విభాగాన్ని తన గుప్పిట్లో పెట్టుకుని శాసిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.మహిళా కార్మికులపై అమానుషం.. భయానక వాతావరణంనేను చెప్పిందే వేదం.. నా మాట వింటేనే డ్యూటీ ఉంటుంది, లేకపోతే ఇంటికి పంపిస్తా అంటూ ఇన్‌ఛార్జ్ చక్రవర్తి కార్మికులను తీవ్రంగా బెదిరిస్తున్నట్లు బాధితులు తెలి పారు. ఆసుపత్రిలో ఏ పనీ జరగకుండా చూస్తూ, శానిటేషన్ లో పని చేస్తున్న మహిళా కార్మికులని కూడా చూడకుండా అత్యంత అమా నుషంగా, భయానక పదజాలంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నలుగురు చేయాల్సిన పనిని కేవలం ఒకరిద్దరితోనే బలవంతంగా చేయిస్తున్నారని, కాంట్రాక్టర్ సైతం నేను చెప్తేనే మీకు జీతాలు.. లేదంటే మానేసి వెళ్ళిపోండి అంటూ బెదిరింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.110 మంది కార్మికుల పొట్టగొడుతున్న ఇన్‌ఛార్జ్‌పై చ ర్యలు తీసుకోవాలిడబ్బులకు ఆశపడి, సర్వజన ఆసుపత్రిలో రాత్రింబగళ్లు కష్టపడుతున్న 110 మంది శానిటేషన్ వర్కర్లను నానా ఇబ్బందులకు గురిచేస్తూ, ఆసుపత్రి శానిటేషన్ విభాగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిన ఇన్‌ఛార్జ్ బోరగడ్డ చక్రవర్తిని తక్షణమే ఆ విభాగం నుంచి తొలగించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. తమకు రావలసిన ఈపీఎఫ్, బకాయి జీతాలు ఇప్పించి, తమ పొట్టగొడుతున్న సదరు ఇన్‌ఛార్జ్‌పై వెంటనే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ కి మరియు మచిలీపట్నం సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ కి శానిటేషన్ సిబ్బంది, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లిఖితపూర్వ కంగా విజ్ఞప్తి చేశారు.

# కూటమి ప్రభుత్వ వెన్నుపోటుకు రెండేళ్లు

**- ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలారుమ హిళలపై దాడులు, అక్రమ కేసులు, రైతులను ఆదుకోవడంలో విఫలం**

**రౌండ్ టేబుల్ సమావేశంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట జూన్ 8 ప్రజా భూమి

ఎన్నికలకు ముందు ప్రజలకు చేసిన వాగ్దానాలను అమ లు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వ వెన్నుపోటు పొడిచిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వర రావు తో సహా వివిధ పార్టీల నేతలు ప్రముఖులు రౌండ్ టేబుల్ సమా వేశంలో కూటమి ప్రభుత్వ వైఖరి పై ధ్వజమెత్తారు.జగ్గయ్యపేట పట్టణం ఆర్టీసీ డిపో దగ్గర ఎలక్ట్రికల్ యూని యన్ కార్యాలయం నందు కూటమి ప్రభుత్వం వైఫ ల్యాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కార్యక్రమం పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్ అధ్యక్షతన జరిగినకార్య క్రమంలో వామపక్ష నాయ కులు పలు కార్మిక సంఘాలు, బీసీ సంఘ నాయకులు, పలూ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వ వైఫల్యాలను దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్న ప్రజలకు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు, ప్రముఖులు,మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మహిళలు, రైతులు, యువత, పేదల అభ్యున్నతే లక్ష్యమని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, వేధింపులు పెరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో, పంట నష్టాలకు తగిన పరిహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.గతంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం రైతులు, మహిళలు, విద్యార్థులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజలు కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న రోజుల్లో ప్రజల సమస్యలపై మరింతగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో పరిపాలన విధానంలో గాని, అభివృద్ధి విధానంలో గాని పూర్తిగా విఫలం అయింది, అభివృద్ధి సంక్షేమమైన పథకాలు అడిగితే ఒక అమరావతి చూపించి చంద్రబాబు పబ్బం గడుపుతున్నారని విమ ర్శించారు .మెగా డీఎస్సీ కాదు దగాడిఎస్సి అనితీవ్రంగా ఖండించారు, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తున్న మోసాలను రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజా ఉద్యమం చేస్తాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ పార్టీ కార్యదర్శి అంబోజి శివాజీ , బీసీ ఉద్యమ నాయకులు తుమ్మాటి కృష్ణ మా చారి, , ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు నం బూరు చలపతిరావు , కాంగా వెంకటేశ్వరరావు , దర్శి వెంకటేశ్వర్లు, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజు న్నిసా, సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, చల్లా వైకుంఠ రావు, మండల శ్రీనివాస్ గౌడ్, చింతకుంట్ల వెంకటరెడ్డి, బత్తుల రామారావు, కన్నమాల శ్యామల్, పెంటి శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాసరావు, నంబూరి రవి, శివరాత్రి పృథ్వి, దర్శనాల వెంకటర మణ, ఆదోరి సుజాత, చల్లా సుశీల, మాతంగి నాగబాబు, గొర్రెపాటి బుల్లయ్య, బజార్ సాయి, శీలం మంగారావు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# మచిలీపట్నం నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో ముందుకు తీసుకెళ్దాం

**వైసీపీ ఐదేళ్ల పాలనలో పడకేసిన పారిశుధ్యం టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మండిపాటు**

**చెత్తపై కూడా పన్ను వేసి ప్రజలను పీడించిన ఘనత ఆ పార్టీదే**

**45వ డివిజన్‌లో ఆపరేషన్ క్లీన్ స్వీప్.. శానిటేషన్ సిబ్బందికి ఘనంగా నూతన వస్త్రాల పంపిణీ**

**కార్మికులు సామాజిక బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ ప్రశంస**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సిడింబి అగ్రహారంలో సోమవారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, డివిజన్ ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు.నాయకులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ సైనికులు స్వయంగా రోడ్లు ఊడ్చి, డ్రైనేజీలలో పూడిక తీసి, రోడ్డు మార్జిన్ల పక్కన పేరుకుపోయిన మట్టిని తొలగించి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా రాత్రి పగలు కష్టపడుతున్న శానిటేషన్ వర్కర్లకు దాతల సహకారంతో బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు, గ్లౌజులు, టవల్స్ అంద జేశారు. వైసీపీ పాలనపై గోపీచంద్ నిప్పులు..గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నగరంలో పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. ఎక్కడ చూసినా మురికికూపాలు, పేరుకుపోయిన డంపింగ్ యార్డులే దర్శన మిచ్చాయి. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసి ప్రజలను పీడించిన దుర్మార్గపు పాలన అది. అందుకే రాష్ట్ర ప్రజలు ఆ పార్టీని తరిమికొట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నాం. తడి, పొడి చెత్త డస్ట్‌బిన్లు అందిస్తూ అవగాహన పెంచుతున్నాం. ప్రజలంతా ఈ 'ఆపరే షన్ క్లీన్ స్వీప్'లో భాగస్వాములై మచిలీపట్నాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చాలి.గొర్రెపాటి గోపీచంద్, టీడీపీ సీనియర్ నాయకుడుకరోనా కాలంలో ప్రాణాలు పణంగా పెట్టిన మానవతావాదులుబెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ మాట్లా డుతూ, శానిటేషన్ సిబ్బందిని *'సామాజిక డా క్టర్లు'*గా అభివ ర్ణించారు. మనం నిద్ర లేవకముందే వీధులను శుభ్రం చేస్తూ, బ్లీచింగ్ చల్లుతూ మన ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశు ధ్ధ్య కార్మికుల సేవ వెల క ట్టలేనిది. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సేవలు చేయడమే కాకుండా, మృతుల అంత్య క్రియలు నిర్వహించిన గొప్ప మానవ తావాదులు వీరు అని కొనియాడారు.కార్యక్ర మంలో పాల్గొన్న ప్రముఖులుఈ సేవా కార్యక్రమంలో బొల్లా ప్రసాద్, పరస మధు సూ దనరావు, మురాల నాగేంద్రం, కొనకళ్ళ



భాను ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావులతో పాటు డివిజన్ సచివాలయ శానిటేషన్ సెక్రటరీ మాచవరపు మానస, సచివాలయ సిబ్బంది, డివిజన్ స్వచ్ఛ సైనికులు మరియు శానిటేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సహాయ వేసవి శిక్షణ ముగింపు వేడుకలు

**కన్నులపండువగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవం.. 300 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ**

**సామాజిక సేవలో సహాయ రికార్డు.. 2200వ కార్యక్రమం పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కటింగ్**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక మిరియాల కన్వెన్షన్ హాల్ వేదికగా సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ తరగతుల ముగింపు మరియు సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగింది. ప్రతి ఏటా వేసవి కాలంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించేందుకు సహాయ ఫౌండేషన్ ఉచితంగా డాన్స్, కరాటే వంటి రంగాల్లో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తూ వస్తోంది. ఈ ఏడాది కూడా మచిలీపట్నం వ్యాప్తంగా దాదాపు 300 మంది విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ముగింపు వేడుకల్లో తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. 2200 సేవా కార్యక్రమాల మైలురాయిసహాయ ఫౌండేషన్ నిరంతరాయంగా అందిస్తున్న సామాజిక సేవల్లో భాగంగా.. నేటికి 2,200 సేవా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుంది.

ఈ అరుదైన మైలురాయిని పురస్కరించుకుని వేదికపై ముఖ్య అతిథులు, సంస్థ ప్రతిని ధుల సమక్షంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆర్థిక అండగా.. ప్రముఖ వ్యాపారవేత్త గాజుల సాంబయ్య నాయుడుఈ బృహత్తర ఉచిత శిక్షణ శిబిరానికి మరియు ముగింపు కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త, ప్రముఖ సంఘసేవకులు గాజుల సాంబయ్య నాయుడు పూర్తి సహకారాన్ని అందించి, విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలిచారు.తరలివచ్చిన ప్రముఖు లు.. అభినందనల జల్లాఈ ముగింపు వేడుకకు పట్టణంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ, సామా జిక నేతలు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ముఖ్య అతి థులుబండి రామకృష్ణ (DCMS చైర్మన్)కుంచె నాని గారు (మార్కెట్ యార్డ్ చైర్మన్)లంకిశెట్టి బాలాజీ (ప్రముఖ న్యాయవాది)హాసిం బేగ్ (ఏపీ మైనారిటీ స్టేట్ డైరెక్టర్)విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలను కేవలం చదువులకే పరిమితం చేయకుండా, ఇలా డాన్స్, కరాటే వంటి శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే విద్యలను ఉచితంగా నేర్పించడం అభినందనీయమని, సహాయ ఫౌండేషన్ సేవలు మరెందరికో ఆదర్శమని కొనియాడారు.విజయవంతం చేసిన 'సహాయ' సేనానులుకార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహాయ ఫౌండేషన్ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో పాల్గొన్నారు:మొహమ్మద్ ఉస్మాన్ భాషా (సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు)కోన వెంకటేశ్వరమ్మమాదిరెడ్డి శ్యామ్‌తుమ్మల వరప్రసాద్‌బడుగు ఉమసప్పరపు రాజు ఖాజా, రాము తదితర ముఖ్య నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకోసం అర్జీలను సత్వరమే పరిష్కరించండి

**కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం**

**కలెక్టరేట్‌లో ఘనంగా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'**

**కలెక్టర్, జేసీల ఆధ్వర్యంలో 152 అర్జీల స్వీకరణ**

**పశుసంపదపై పుస్తకావిష్కరణ..**

**ప్లాస్టిక్ బ్యానర్లపై నిషేధం**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లా ప్రజల నుంచి అందే మీకోసం అర్జీలను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసు కో వాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశిం చారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరే ట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ (జేసీ) ఎం. నవీన్, ఎస్డీసీ పోతురాజు, డీఎస్పీ శ్రీనివా స రావులతో కలిసి కలెక్టర్ మీకోసం కార్య క్ర మాన్ని నిర్వహిం చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వారు స్వయంగా అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎంతో ఓపికగా అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను అక్కడికక్కడే పిలి పించి, ఆయా సమస్యలను సకాలంలో పరిష్క రించాలని సూచించారు. సోమవారం నాటి కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం మొత్తం 152 అర్జీలను స్వీకరించింది.కలెక్టరేట్‌లో వెల్లువెత్తిన వినతులు – కొన్ని ముఖ్యమైనవి వృద్ధాప్య పింఛన్ కోసం ఆర్తి ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన గోపు నాంచారయ్య తనకు 60 సంవత్సరాలు నిండాయని, జీవనాధారం కోసం వృద్ధాప్య పించను మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.కళాకారులను ఆదుకోవాలి గుడివాడకు చెందిన కళాభారతి కల్చరల్ సొసైటీ ఆర్గనైజర్ ఎం. ప్రశాంత్ కుమార్ వినతిపత్రం ఇస్తూ.. తాము 20 ఏళ్లుగా జానపద కళపైనే ఆధారపడి బతుకుతున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రదర్శనలు ఇచ్చేందుకు తమకు అనుమతి ఇచ్చి, కళాకారులను ఆదుకోవాలని కోరారు.భూమి రికార్డుల సవరణ: ఘంటసాల మండలం తాడేపల్లికి చెందిన కొండేటి చిన్నమ్మా యి తనకు కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 58-1, 7-8 లలో ఉన్న 0.40 సెంట్ల భూమి ఆన్‌లైన్‌లో వేరొకరి పేరుతో (కొండేటి మౌనిక పాప) చూపిస్తోందని, గతంలో విన్న వించినా రెవెన్యూ వారు పట్టించుకోలేదని, తన కు న్యాయం చేయాలని వేడుకున్నారు.చక్రాల కుర్చీ వద్దకే వెళ్లిన జేసీ: పెనమలూరు మండలం గోసాల గ్రామానికి చెందిన దివ్యాం గుడు షేక్ బాజీ చక్రాల కుర్చీలో రాగా, జేసీ ఎం. నవీన్ స్వయంగా అతని వద్దకు వెళ్లారు. బాజీ తమ్ము డు నాగుల్ మీరా మాట్లాడుతూ.. తాము స్థలం కోసం షేక్ రఫీ అనే వ్యక్తికి రూ. 12 లక్షలు ఇచ్చామని, రెండేళ్లుగా చుట్టూ తిప్పుకుం టున్నా స్థలం అప్పగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జేసీ తక్షణమే స్పందించి, కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పశుసంపదపై పుస్తకావిష్కరణఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పశుసంపదతో గ్రామసంపద పెంపు అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆవిష్కరిం చారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల బాధలను అర్థం చేసుకుని సేవ చేయాలన్నారు.10న జిల్లాకు 'బీసీ అంకిత కమిషన్'ఈనెల 10వ తేదీన బీసీ సంక్షేమ అంకిత కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కమిషన్ జిల్లాకు రానుందని కలెక్టర్ వెల్లడించారు. ఆ రోజు అధికారు లతో సమీక్ష నిర్వహించడంతో పాటు బీసీ సంఘాల ప్రతినిధుల నుండి అర్జీలు స్వీకరిస్తారని, అందుకే జిల్లా అధికారులు తమ నివేదికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.సమావేశాల్లో 'గుడ్డ బ్యానర్లే' వాడాలి!పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా అధికారులు నిర్వ హించే ప్రతి ప్రభుత్వ సమావేశంలోనూ తప్పనిసరిగా గుడ్డ బ్యానర్లనే వాడాలని, ప్లాస్టిక్ బ్యానర్ల వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. హాజరైన అధికారులు:ఈ కార్యక్రమంలో డ్వామా, డీఆర్డీఏ పీడీలు శివ ప్రసాద్, హరిహ రనాథ్, డీపీఓ ఎం. ధనలక్ష్మి, జెడ్పీ డీసీఓ ఆనందకుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, పశుసంవర్ధక శాఖ అధికారి







నాగభూషణ బాబు, పౌరసరఫరాల సంస్థ డీఎం శివరాం ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి జ్యోతి మణి, ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్. రాణి, డీటీడబ్ల్యూఓ పని ధూర్జటి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, మార్కెటింగ్ ఏడీ నిత్యానందం, మార్క్‌ఫెడ్ డీఎం మురళీ కిషోర్, డీఎండబ్ల్యూఓ రబ్బాని, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, డీసీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి

4

మంగళవారం 9, జూన్ 2026


## జనవాణి భరోసా ద్వారా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

-రెడ్డి అప్పలనాయుడు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జనసేన పార్టీ నిర్వహిస్తున్న జనవాణి-జనసేన భరోసా కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.సోమవారం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి 30కి పైగా అర్జీలను స్వీకరించిన ఆయన, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. భూ సమస్యలు, పెన్షన్లు, ఉపాధి, వైద్య సహాయం, రైతు సమస్యలు తదితర అంశాలపై వచ్చిన వినతులను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజలే పార్టీకి బలం, ప్రజల సమస్యలే పార్టీ అజెండా అనే సిద్ధాంతంతో జనసేన పనిచేస్తోందని, ప్రజలకు న్యాయం జరిగేలా ఎప్పటికీ వారి పక్షాన నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

## వీఎస్ఎస్ సభ్యులకు హక్కు పత్రాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలి

-బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లాలోని వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్) సభ్యులకు కేటాయించిన భూములపై వ్యక్తిగత హక్కు పత్రాలు అందజేయడంతో పాటు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని బీకేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు.సోమవారం ఏలూరులో సీపీఐ, బీకేఎంయూ ఆధ్వర్యంలో నిర్వహించిన వన సంరక్షణ సమితుల సమస్యలపై జిల్లా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.వీఎస్ఎస్‌లను బలోపేతం చేసి, కొత్త సమితులను ఏర్పాటు చేయాలని కోరారు. సభ్యులకు యాజమాన్య హక్కులు కల్పించి, వారి జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వన సంరక్షణ సమితులను పునరుద్ధరించి సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీకేఎంయూ నాయకులు మాట్లాడుతూ అటవీ శాఖ వేధింపులు నిలిపివేసి, ఫలసాయం ఇచ్చే మొక్కలను కూడా పంపిణీ చేయాలని కోరారు.ప్రభుత్వం తక్షణమే వీఎస్ఎస్ సభ్యుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

## ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (ప్రజా దర్బార్)లో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు డా. ఘంటా ప్రసాద రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న రెవె న్యూ సంబంధిత సమస్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా భూ హక్కుల పత్రాల జారీ, పట్టా దార్ పాస్‌బుక్స్, భూ సరిహద్దుల వివాదాలు, భూ రికార్డుల సవరణ, వారసత్వ హక్కుల నమో దు, ప్రభుత్వ భూములకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ప్రజల నుండి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న సమ స్యలను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని డా. ఘంటా ప్రసాద రావు కోరారు.

## కూటమి ఐక్యతే లక్ష్యం.. స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయం

-ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



కూటమి పార్టీల క్యాడర్‌లో ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించడం తమ ప్రధాన లక్ష్యమని టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. జోనల్ కో-ఆర్డినేటర్‌గా నియామకం అనంతరం తొలిసారిగా ఏలూరుకు వచ్చిన ఆయనకు ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి పార్టీల మ ధ్య సమన్వయం, సర్దుబాటుకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జరుగుతున్న విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ శ్రేణుల కు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రత్తిపాటి అనుభవం ఉపయోగపడుతుందని, కార్యకర్తలకు న్యాయం జరిగేలా అధిష్టానం దృష్టికి అంశాలను తీసుకెళ్లాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## బి.సి. రిజర్వేషన్ కోటాపై డేడికేటెడ్ కమీషన్ వినతుల స్వీకరణ.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రత్యేకంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి రిజర్వేషన్ కోటాకు సంబంధించి వివిధ బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి అభిప్రాయాలు, వినతులను డేడికేటెడ్ కమీషన్ చైర్మన్, విశ్రాంత ఐ.ఏ.యస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఈనెల 11 వతేదీ ఉదయం 10 గంటల నుండి ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల బిసి సంఘాలు, ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజలతో సమావేశమై అభిప్రాయాలు, సూచనలు, వినతిపత్రాలు స్వీకరిస్తారని, కావున, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలలో బీసీ వర్గాలకు చెందిన సంఘాలు లేదా అవగాహన కలిగిన వ్యక్తులు స్థానిక సంస్థలకు సంబంధించిన రిజర్వేషన్లు మదింఎపుకు అవసరమయిన తమ అభిప్రాయాలు, సూచనలు వినతి పత్రముల రూపంలో సంబంధిత ఆధారాలతో డెడికేటెడ్ కమిషన్ ను కోరవచ్చని కలెక్టర్ తెలియజేసారు.

## స్కూల్ స్థాయిలో సివిల్స్ అవేర్‌నెస్‌కు శ్రీకారం చుట్టిన అక్షర స్కూల్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని భవిష్యత్తులో వంటి అత్యున్నత సివిల్ సర్వీసుల్లో రాణించాలనే ఉద్దేశంతో అక్షర స్కూల్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని స్కూల్ కరస్పాండెంట్ అర్చనా చౌదరి తెలిపారు.ఏలూరులోని అక్షర స్కూల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ,స్కూల్ చైర్మన్ జవ్వాజి సురేంద్ర కుమార్ నాయకత్వంలో విద్యార్థులకు ఎలాంటి అదనపు ఫీజులు లేకుండా క్లాస్‌రూంలోనే సివిల్ సర్వీసులపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.సమాజంలో అధికారులు నిర్వహించే బాధ్యతలు, ప్రజలకు అందించే సేవలు,పోటీ పరీక్షల ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు చిన్న వయసు నుంచే అవగాహన పెంపొందిస్తున్నామని వివరించారు.కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా డిజిటల్ మరియు ప్రాక్టికల్ విధానంలో బోధన అందిస్తున్నామని, దీంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మ విశ్వాసం,సృజనాత్మక ఆలోచనా విధానం పెరుగుతాయని తెలిపారు.జిల్లాలో అనేక పాఠశాలలు ఒలింపియాడ్,ఐఐటీ ఫౌండేషన్ కోర్సులు నిర్వహిస్తున్నప్పటికీ,స్కూల్ స్థాయిలోనే సివిల్స్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని ఉచితంగా ప్రవేశపెట్టిన తొలి పాఠశాలగా అక్షర స్కూల్ నిలిచిందన్నారు.విద్యార్థులను ఉన్నతాధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా ఇటీవల చెన్నైలో నిర్వహించిన ఇండియన్ ఎడ్యుకేషన్ సమిట్లో అక్షర స్కూల్‌కు నేషనల్ అవార్డు లభించిందని అర్చనా చౌదరి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమని,నాణ్యమైన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జిలు కిరణ్, లలిత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను అధికారులు

## సమన్వయంతో పనిచేసి శాశ్వత పరిష్కారం చూపాలి

### జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారం చూపాలని జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యలు పరిష్కారవేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయీ అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ నిర్వహించారు. జిల్లా జాయింటు కలెక్టరుతో పాటు ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం. ముక్కంటి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జి.మల్లిఖార్జునరావులు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజలు నుండి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులను కార్యాలయాలు చుట్టూ త్రిప్పుతూ కాలయాపనలు చెయ్యకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఒక్కసారి వచ్చిన అర్జీ మరలా అదే అర్జీ వచ్చినట్లయితే సంబంధిత శాఖల అధికారులుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి





చాట్రాయి మండలంలోని చిన్నంపేట గ్రామానికి చెందిన అడ్డగట్ల కవిత చిన్నంపేట జడ్పీహెచ్ హైస్కూల్లో పదో తరగతిలో మండల ప్రథమ స్థానం సాధించినందుకు సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు కొమ్ము సుజాన్ రావు మాట్లాడుతూ 20 సంవత్సరాలు తలదించుకుని చదివితే 80 సంవత్సరాలు తల ఎత్తుకొని జీవిస్తారని కృషి పట్టుదల విద్యార్థికి అవసరమని అలాంటి కృషి పట్టుదలతో చదివి చిన్నంపేట గ్రామానికి ఆదర్శవంతంగా నిలిచినటువంటి పరస కవితా రాణి ఇంకా జీవితంలో మునుముం దుకు వెళ్లాలని ఉన్నత చదువులు అభ్యసించి చరిత్రను తిరగరాయాలని కోరారు అనంతరం 2000 రూపాయలు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా బుడుపుల రామకృష్ణ మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి తల్లి యొక్క కష్టార్జితాన్ని గుర్తించి ఎంతో కష్టపడి చదివిన కవితకు మంచి భవిష్యత్తు ఉందని. నేను చిన్నప్పుడే తల్లిని కోల్పోయానని ఆదరణ కరువైందని అయినా కృషి పట్టుదల ధైర్యంతో చదివి ముందుకొచ్చి పదిమందికి సహాయపడుతున్నానని అదే నేను లక్ష్యంగా ఎంచుకొని దేవుడు నాకు మంచి ఉద్యోగాన్ని ఇచ్చారని నువ్వు కూడా అలా చదివి అలా ముందుకు వచ్చి సొంత లాభము కొంత మానుకుని పొరుగు వారికి సాయపడ ఓయ్ అని సందేశం ఇచ్చిన గురుజాడను ప్రతి ఒక్కరు స్పందించుకోవాలని ఆయన బాటలో నడవాలని నేను అలానే నడుస్తున్నానని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం పదివేల రూపాయల ఆర్థిక సహాయం బుడుపుల రామకృష్ణ కవితకు అందజేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు అడ్డగట్ల సతీష్ భాను మాస్టర్ , చిన్నంపేట మహిళా టైలర్స్ యూని యన్ నాయకులు తాటిచెర్ల సుబ్బలక్ష్మి అడ్డగట్ల సుధారాణి పరస చెన్నమ్మ గ్రామస్తులు పాల్గొని కవితను అభినందించారు.


### ప్రజా సమస్యలను అధికారులు

## సమన్వయంతో పనిచేసి శాశ్వత పరిష్కారం చూపాలి

### జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ్.


ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ప్రజా సమస్యలు పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమస్యలను పరిష్కారం చూపాలని జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజాసమస్యలు పరిష్కారవేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయీ అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ నిర్వహించారు. జిల్లా జాయింటు కలెక్టరుతో పాటు ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జి.మల్లిఖార్జునరావులు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రజలు నుండి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖలు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులను కార్యాలయాలు చుట్టూ త్రిప్పుతూ కాలయాపనలు చెయ్యకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఒక్కసారి వచ్చిన అర్జీ మరలా అదే అర్జీ వచ్చినట్లయితే సంబంధిత శాఖల అధికారులుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా డి ఏ పి ఎరువులు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి.

చాట్రాయి మండలంలోని రైతులకు APAIMS యాప్ ద్వారా యూరియా , డిఏపి ఎరువులను సోమవారంఅందించడం జరిగినది.ఈ విధానం ద్వారా సాగు చేసే ప్రతి వ్యవసాయ భూమికి ఎరువులను ఇవ్వబడును ఖరీఫ్ సీజన్లో ఈ పంట నమోదు చేసిన రైతులు,కౌలు రైతుల వివరాలు రెవెన్యూ పోర్టల్ లోని డేటా అనుసంధానంతో ప్రతి సాగు చేసే రైతుకి అందించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ అన్నారు. APAIMS ద్వారా మన మండలంలోని అన్ని,డీలర్లను అనుసంధానం చేయబడినదని రైతుకు అందించే ఎరువులు దపాలు వారీగా ఇవ్వబ డును.కాబట్టి రైతులు అందరికీ వెబ్లాంట్ లేని యెడల భూమి వివరాలను హీూా , VAA/VHA ల ద్వారా వివరాలు నమోదు చేసుకుని కూడా సౌకర్యం కల్పించబడింది. కావున రైతులు APAIMS యాప్ ద్వారా ఓటిపి విధానంలో PACS లు లేదా ప్రైవేట్ షాపుల వద్ద పొందగలరని తెలియజేస్తున్నా మని అంతేకాకుండా సాగు దారులు పంట మార్చుకోవాలన్నా సర్వే నెంబరు రాకపోయినా యాప్ నందు VAA/VHA ల ద్వారా యాడ్ చేసుకొనే అవకాశం ఉందని కావున రైతులు మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద మీ వివరాలను సరిచూసుకో వాలని వ్యవసాయ శాఖ అధికారి బి. శివశంకర్ తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో రైతులు పిఎసిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు ప్రత్యేక కేటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన సోమవారంతో ముగిసింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మద్దాలి లక్ష్మీనారాయణరావు, డైరెక్టర్ ఆచార్య గోపాలరాజు, ఏవో డా. లక్ష్మణరావు, అకడమిక్ డీన్ డా. చిరంజీవి ధృవపత్రాల పరిశీలనా ప్రాంతాన్ని సందర్శించారు. ప్రతీ విభాగాన్ని ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా జరుపుతున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్.సి.సి 305 మందికి 185 మంది, క్యాప్ 55 మందికి 42 మంది, స్పోర్ట్స్ 119 మందికి 90 మంది, భారత్ స్కౌట్స్ & గైడ్స్ 282 మందికి 195 మంది మొత్తంగా 761 మంది అభ్యర్థులకు 512 మంది సర్టిఫికేట్ వెరిఫికేషన్ కొరకు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్నివిశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ మరియు ఆర్జీయూకేటీ ప్రవేశాల కన్వీనర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ పర్యవేక్షించారు. ఈ ప్రక్రియలో డీఎస్డబ్ల్యు డా. రాజేష్, గణిత అధ్యాపకులు సతీష్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అర్జునరావు, ఇంకా వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి

### వట్లూరు టిటిడిసి లో యోగ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ.

ప్రజా భూమి ప్రతినిధి పెదపాడు.



ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న యోగ అందరి జీవితంలో ఒక భాగం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ పిలుపునిచ్చారు. . యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక వట్లూరులోని టిటిడిసి లో సోమవారం ఉదయం విద్యార్థులు, ఉద్యోగులతో యోగా కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ మన దేశ సంస్కృతిలో యోగా కు ప్రముఖ స్థానం ఉందన్నారు. యోగ ద్వారా ఎన్నో మానసిక, శారీరక రుగ్మతలు తొలగించుకోవచ్చని పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతీ రోజు యోగ సాధన చేయాలనీ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ కి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. యోగా ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థి స్థాయి నుండి అవగాహన కలిగి ఉండాలన్నారు. యోగా ప్రాముఖ్యతపై ఈనెల 9వ తేదీ వరకు గ్రామ స్థాయిలో, 10, 11, 12 తేదీలలో మండల స్థాయిలోను, 14, 15, 16 తేదీలలో జిల్లా స్థాయిలోను యోగాసనాలు, యోగాపై స్లోగన్స్, పాటలు, షార్ట్ ఫిలిమ్స్, వీడియో, ఫోటోగ్రఫీ, క్విజ్, తదితర అంశాలపై పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ఎంపిక నిమిత్తం పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 21 వ తేదీ వరకు ఉదయం 7.30 ని.ల నుండి 8.30 ని.ల వరకు వట్లూరులోని టిటిడిసి లో యోగా కార్యక్రమాలు జరుగుతాయని, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొంటారని, ఆసక్తి కలిగిన ప్రతీ ఒక్కరూ పాల్గొనవచ్చున్నారు. యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలను ప్రతీ ఒక్కరూ తెలుసుకుని ప్రతీ ఒక్కరూ యోగాను సాధన చేయాలనీ జేసీ అభిషేక్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. డీఈఓ వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, ఆర్ఐఓ యోహాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలోని ప్రహరీ గోడ, కూలిపోవడంతో ఆ విషయాన్ని ఆర్టీసీ అధికారులు ఏలూరు జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి షబ్నం దృష్టికి తీసుకెళ్లగా ఆమె వెంటనే స్పందించి బస్టాండ్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. కూలిన ప్రహరీ గోడ పునర్నిర్మాణంతో పాటు బస్టాండ్ లోని పాడైన మరుగుదొడ్లు, లైటింగ్ వ్యవస్థను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఆమె ఆదేశాల మేరకు ప్రహరీ గోడ, ముందు భాగంలోని దెబ్బతిన్న గోడ నిర్మాణ పనులు పూర్తికాగా, శానిటేషన్, లైటింగ్ వ్యవస్థ అభివృద్ధి పనులు కూడా పూర్తి చేశారు. ఈ సందర్భంగా నూజివీడు ఆర్టీసీ డీఎం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

అలాగే సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు కూడా ఆగిరిపల్లి బస్టాండ్‌కు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జంగారెడ్డిగూ డెం డిపో బస్సు బస్టాండ్‌కు రాకపోవడంపై స్పందించిన జంగారెడ్డిగూడెం ఆర్టీసీ సీఐ వరలక్ష్మి, ఇకపై ఆ బస్సు తప్పనిసరిగా ఆగిరిపల్లి బస్టాండ్‌కు వచ్చి వెళ్లేలా డ్రైవర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# భారతీయ అద్భుత వరం యోగా

- వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు ద్వారా ఏపీ పర్యాటక రంగానికి కొత్త ఊపు
- ఐశ్వర్యానికి, ఆనందానికి ఆరోగ్యమే తొలిమెట్టు:మంత్రి కందుల దుర్గేష్
- మానసిక ఒత్తిడికి యోగా ఒక చక్కని పరిష్కారం: కలెక్టర్ కీర్తి చేకూరి

**ప్రజాభూమిప్రతినిధి - రాజమహేంద్రవరం**

భారతదేశానికి అనాదిగా లభించిన గొప్ప వరం యోగా అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.' యోగాంధ్ర - 2026' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ శ్రీమతి మేఘా స్వరూప్ లతో పాటు పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్, అధికారులు కలిసి యోగా శిక్షకుల ఆధ్వర్యంలో విభిన్న ఆసనాలు వేశారు. అనంతరం



అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. దైనందిన జీవితంలో యోగా భాగం చేసుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, క్రమశిక్షణ లభిస్తాయన్నారు. ఒత్తిడిని జయించడానికి యోగా ఒక్కటే మార్గమని ప్రపంచమంతా గుర్తిస్తోందని పేర్కొన్నారు. ఇటీవల కేరళలో 'బెస్ట్ టూరిజం ప్రమోషన్ స్టేట్' అవార్డు తీసుకున్న సందర్భంలో అక్కడ వెల్‌నెస్ సెంటర్ల ప్రాధాన్యతను గమనించానని గుర్తుచేశారు. యోగా, ఆయుర్వేదాల వల్లే అక్కడ పర్యాటకం బాగా వృద్ధి చెందింది, విదేశీయులు కూడా ఆసక్తి చూపుతున్నారు. అదే తరహాలో ఏపీలోని 1058 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరంలో పెద్ద ఎత్తున వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి, పర్యాటకులను ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోందని స్పష్టం చేశారు. "ఈ రోజు ఒక్కపూట యోగా చేయడం వల్లే నాకు ఎంతో మానసిక ప్రశాంతత లభించింది. సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. యోగా అనేది కేవలం ఈ రోజుతో ముగిసేది కాదు, ఇది ఆరోగ్యకరమైన జీవితానికి ఒక ఆరంభం మాత్రమే" అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారాగార అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అత్యంత క్రమశిక్షణతో యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో పాల్గొన్న వారందరికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలియజేశారు.

## ప్రజా సేవే పరమావధి : మంత్రి కందుల దుర్గేష్

- నిడదవోలులో ఉచిత మజ్జిగ పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ.. పాల్గొన్న మంత్రి దుర్గేష్
- ఎండల్లో దాహార్తిని తీర్చడం అభినందనీయం: మంత్రి కందుల దుర్గేష్



**ప్రజాభూమి ప్రతినిధి - నిడదవోలు**

నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణంలోని గణేష్ చౌక్ వద్ద మానవత నిడదవోలు శాఖ ఆధ్వర్యం లో వేసవికాలాన్ని పురస్కరిం చుకుని ప్రతిరోజూ నిర్వహి స్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ చేసి, మండుతున్న ఎండల్లో దాహార్తిని తీర్చే ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ప్రజా సేవే పరమావధిగా భావించి నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవత సంస్థ సభ్యులను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## రాజ్యసభ అభ్యర్థులను సత్కరించిన ఎమ్మెల్యే బండారు



**ప్రజాభూమిప్రతినిధి - కొత్తపేట**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సోమవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థులు సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి చిత్రపటం, ఆలయ ప్రసాదాన్ని అందజేసి వారి విజయవంతమైన ప్రజాసేవకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజ్యసభ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం రాజ్యసభలో సమర్థవంతంగా పనిచేసి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : కార్మిక శాఖ మంత్రి సుభాష్ హామీ

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సమైక్య జేఏసీ ప్రతినిధులు మంత్రిని సోమవారం కలిసి భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి సుభాష్ సమస్యలను సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. జేఏసీ ప్రతినిధులు సమ



స్యలు విని కార్మికుల సమస్యలపై స్పందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించాలని మంత్రిని కోరారు. సమయాభావం కారణంగా ఈసారి సుదీర్ఘంగా చర్చించే అవకాశం లేకపోయినప్పటికీ, మరోసారి ప్రత్యేకంగా సమయం కేటాయించి కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సమైక్య జేఏసీ ప్రతినిధులు అప్పారి శ్రీనివాస్, ఎం. శివకుమార్ గౌడ్, రమణాతి రవి, కోటిపల్లి రాంబాబు, గానాల సత్యసాయి, గుత్తికొండ శ్రీను, వేముల శ్రీనివాస్, గాలిదేవర వెంకటేశ్వరరావు, డి. మాచిరాజు, బి. నాగు, ఎం. సత్తిబాబు, వేమన గణపతిరావు, రామోజి శ్రీను, లక్కిశెట్టి శివనాగరాజు, దుళ్ల పోసియ్య, కొవ్వాడ చిన్నబాబు, సలాది వి.వి.ఏ.ఎస్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించాలంటూ తాసిల్దార్కు విఆర్వోలు వినతిపత్రం

**ప్రజాభూమిప్రతినిధి - కాజులూరు**

వీఆర్వోలకు పనిఒత్తిడి తగ్గించాలంటూ కాజులూరు మండల పరిధిలో గల విఆర్వోలు కాజులూరు తహసిల్దార్ జి ఆర్ ఠాగూర్ వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం ఈ సంధర్భంగా మండల విఆర్వోలు కాజులూరు తాసిల్దార్ కార్యాలయం విచ్చేసి కర్నూలు జిల్లాలో కర్నూలు మండలం నందలి గ్రామ రెవెన్యూ అధికారి మహ్మద్ హుస్సేన్ అధికారుల పని వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య కు పాల్పడంతో రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాజులూరు మండల విఆర్ఓలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ క్రింది స్థాయి అధికారులపై పై వతిడులు తగ్గించాలి అని, మరణించిన గ్రామ రెవిన్యూ అధికారి కుటుంబం నకు న్యాయం చేయాలని ప్రతి మండలంలో గల గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్‌లు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్‌లు సోమవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, 9వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, 10వ తేదీన రాష్ట్రము అంతటా నిరశనలు చేయుటకు పిలుపునిచ్చిన నేపథ్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టమని పేర్కొన్నారు.

## రొయ్యలు, చేపలు మంచి పోషక విలువలు ఆహారం : మంత్రి నిమ్మల రామానాయుడు



**ప్రజాభూమిప్రతినిధి - పాలకొల్లు**

మంచి పోషక విలువలు కలిగిన ఆహారం రొయ్యలు,చేపలును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఫ్రాన్ డొమెస్టిక్ సేల్ దుకాణాన్ని మంత్రి నిమ్మల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జపాన్ వంటి దేశాల్లో ప్రోటీన్లు కలిగిన ఆహారం రొయ్యలు, చేపలు వినియోగించి ఎంతో ఆరోగ్యంగా ఉంటున్నారని, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో రొయ్యలు, చేపలు వినియోగం ఎంతో కనిష్టంగా ఉందని, అందు వల్లే అనారోగ్యంతో ఎక్కువగా బాధపడుతున్నారని తెలిపారు. ఏంటి బయోటిక్ మందులు వాడని ఆహారం రొయ్యలు, చేపలు అని ఈ ఆహారం చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్ళు కూడా వినియోగించుకుని ఆరోగ్యంతో పెంచుకోవాలని మంత్రి నిమ్మల సూచించారు. 1000 రూపాయలు తో కిలో మటన్ కొనుగోలు చేసే కంటే అనేక పోషక విలువలు కలిగిన కిలో 350 రూపాయలతో కిలో రొయ్యలు కొనుగోలు చేయడం ఎంతో ఉత్తమమని మంత్రి పేర్కొన్నారు. రొయ్యలు, చేపల ఆహారం తీసుకుంటే బి12, క్యాల్షియం, యాంటీ ఆక్సిడెంట్, ప్రోటీన్లు, చర్మ సౌందర్యం లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న రొయ్యలు, చేపలు వినియోగం భారతదేశంలో బాగా పెరగాలని మంత్రి నిమ్మల ఆకాంక్షించారు. మృగశిర కార్తి ప్రారంభం నుంచి పూర్వీకులు పోషకాహారం కోసం రొయ్యలు చేపలు వినియోగించే వారి ఆచారాన్ని తిరిగి ప్రారంభించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని మంత్రి నిమ్మల సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, కార్యదర్శి నాగభూషణం, జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘ ప్రతినిధులు బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ డేవిడ్ రాజు, ఆర్ సత్యనారాయణ రాజు, పి సత్యనారాయణ రాజు, అంగర విజయ ప్రసాద్, ఇంటి శ్రీరాముడు, పనమట మావుళ్ళు,శ్రీనివాస్ రాజు, తదితర ఆక్వా రైతు సంఘ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మ, జీడి మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. బలరాం డిమాండ్

**ప్రజాభూమిప్రతినిధి - బుట్టాయగూడెం**



నిమ్మ, జీడి మామిడి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, ఆయా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.బలరాం డిమాండ్ చేశారు. మండలంలోని దొరమామిడిలో సోమవారం జరిగిన రైతు సంఘం సమావేశంలో నిమ్మ, జీడిమామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభంపై చర్చించారు. ఈ సమావేశంలో బలరాం మాట్లాడుతూ రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నిమ్మ రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తుంటే మార్కెట్‌లో ధరలు లేక తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని అన్నారు. జీడిమామిడి దిగుబడులు తగ్గి, గిట్టుబాటు ధర లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగినా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిమ్మ రైతులకు బస్తాకు రూ.2,000 గిట్టుబాటు ధర, జీడిగింజలకు కిలోకు రూ.200 ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి వారికి నష్టాలు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులను ఆదుకుంటామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బి. బలరాం ప్రశ్నించారు. వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధానాలు అవలంబించడం వల్ల రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిమ్మ, జీడిమామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి, పంట నష్టపరిహారం, పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధరలు కల్పించాలని సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో తెల్లం రామకృష్ణ, పోలోజు నాగేశ్వరావు, తెల్లం బాలాజీ, జోడి చంద్రరావు, మోహన్రావు, పాయం అక్కమ్మ, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కార్డులు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు**

కాజులూరు మండలం కోలంక సొసైటీ ఆవర



ణలో మండల వ్యవసాయ అధికారి విత్తనాల అశోక్ అధ్యక్షతన సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ఆధ్వర్యంలో రైతులకి యాప్ ఆధారిత ఎరువులు పంపిణీ విధానాన్ని వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమవారం సొసైటీ పరిధిలో గల రైతులకి తొలకరి పంటకు సంబంధించి యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కాజులూరు మండల జనసేన పార్టీ అధ్య క్షులు బొండా వెంకన్న,కోలంక సొసైటీ అధ్య క్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, ఎ.వో అశోక్,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యలు, చేపల పులుసుతో వేలాది మందికి అన్నదానం

పశ్చిమ లో పేద ప్రజల ఆరోగ్యం, ఆక్వా రైతుల కోసం వినూత్న ప్రయోగం

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

రొయ్యలు చేపల పులుసుతో పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గంల లో వేలాది మంది పేదలకు వినూత్న రీతిలో జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. దేశంలోనే ఈ కార్యక్రమం మొట్టమొదటిసారిగా జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ఆక్వా సంఘ అధ్యక్షుడు, స్థానిక జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ పూర్వకాలంలో మృగశిర కార్తి నుంచి వ్యవసాయం తదితర పనులు ఆరోగ్యకరంగా చేసుకునేందుకు పోషక విలువలు ఉన్న చేపలు రొయ్యలు ఆహారం తీసుకునే వారని కాలక్రమమైన ఆ రకమైన అలవాట్లు మరుగున పడిపోవడంతో మళ్లీ ఆ అలవాటును తిరిగి తీసుకురావడానికి పేద ప్రజలకు ఉచితంగా చేపలు రొయ్యలతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనేక పోషక విలువలు ఉన్న రొయ్యలు చేపలు ప్రతి ఒక్కరు మృగశిర కార్తి నుంచి వినియోగించాలని ఆయన కోరారు. త్వరలోనే పాఠశాలల్లో మిడ్ డే మీల్స్, ఆర్మీ జవాన్ల ఆహారంలోనూ వినియోగించేలా తమ సంఘం తరపున ప్రభుత్వానికి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. యాంటీబయటిక్ లేని రొయ్యల ఆహారాన్ని ఇతర దేశాలు వినియోగించడం జరుగుతుందని, మన దేశంలో అతి తక్కువగా వినియోగిస్తున్నారని ఈ వినియోగం పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనివల్ల ఒకపక్క ప్రజల ఆరోగ్యం, మరోపక్క రైతులకు ఆక్వా ఉత్పత్తు ల డిమాండ్ పెరిగి గిట్టుబాటు ధరలు లభిస్తాయనే సదుద్దేశంతో సంఘం తరపున ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు గాంధీ భగవాన్



రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కర్ణన గౌరు నాయుడు సంఘ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం, స్థానిక ఆక్వా రైతు సంఘం నాయకులు రుద్రరాజు సత్యనారాయణ రాజు, మేడిది జాన్ డేవిడ్ రోజు, బొప్పన హరి కిషోర్,పి సత్యనారాయణ రాజు, సూర్యనారాయణ రాజు, రామ్భద్రరాజు, తదితరులు పాల్గొని మాట్లాడారు. పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గం లో వేలాదిమంది పేదలు రొయ్యలు గోంగూర కూర, చాపల పులుసు భోజనాలు చేశారు.

## వీఆర్వో ఆత్మహత్య ఘటనపై ఆత్రేయపురంలో నిరసన

బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగుల డిమాండ్

**ప్రజభూమి ప్రతినిధి - కొత్తపేట**




రాష్ట్ర సంఘం పిలుపు మేరకు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రే యపురం మండల తహసీల్దార్ కార్యాల యం వద్ద సోమవారం గ్రామ రెవెన్యూ అధికారులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు నగర పాలక సంస్థలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న ఎం.డి. హుస్సేన్ పని ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న ఘటనపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఒత్తిడులు, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. హుస్సేన్ ఆత్మహత్యకు కారణమైన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబా నికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతూ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో గ్రామ రెవెన్యూ అధికారుల మండల అధ్యక్షుడు శేషగిరిబాబు, కార్యదర్శి సురేష్, గ్రామ సర్వేయర్ హేమంత్ సాయి, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తే అధికారుల పని తీరుకు కొలమానం

కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్

**ప్రజాభూమిప్రతినిధి - అమలాపురం**

ప్రజల సంతృప్తే అధికారుల పని తీరుకు కొలమానమని,అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. స్థానిక కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టర్ వైఖోశీ నైదియా దేవి డి.ఆర్.ఓ. బి. సుబ్బారావులు ప్రజలు నుండి పి.జి. ఆర్.ఎస్. రెవిన్యూ క్లీనిక్‌లో నుండి సుమారుగా 210 ఆర్జీ లను స్వీకరించారు. పి.జి.ఆర్. ఎస్. మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు నుండి అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖలు అధికారులు క్షేత్ర



స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ధరఖాస్తు దారులతో మాట్లాడి నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా, వారికి సంతృప్తి కలిగే విధంగా నాణ్య మైన పరిష్కారం చూపాలన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే, దానికి గల కారణాలను లబ్దిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని, సమస్యలు పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులకు శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలుసరైన స్పందన ఇవ్వడం ద్వారా పెన్షన్ పంపిణీ రేషన్ బియ్యం ఎల్పిజి గ్యాస్ సరఫరా, ఆసుపత్రి సేవలు వంటి అంశాలలో ఐ.వి.ఆర్.ఎస్. సర్వేలో గణనీయమైన పురోగతిని తీసుకురావాలన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రసంగిస్తూ అధికారులు ఫిర్యాదులను సమగ్రంగా స్వయంగా విచారించి, ప్రజలకు శాశ్వ తమైన పరిష్కారాలు సమగ్రంగా అందించా లన్నారు. మన మిత్ర యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదులో నాణ్యమైన, శాశ్వతమైన పరిష్కారం అందించాలన్నారు. సమన్వయంతో పనిచేసి వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## భూమయ్య గారి పల్లిలో దారుణ హత్య -భూ వివాదమే కారణం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

చిలమత్తూరు మండలం భూమయ్య గారి పల్లిలో సోమవారం రామకృష్ణ అనే వ్యక్తి దారుణ హత్యకు గురికాగా రామచంద్రప్ప అనే వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యాడు. భూ వివాదంతోనే ఈ హత్య జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భూమయ్య గారి పల్లిలో ప్రభుత్వ అధికారుల రామచంద్రప్ప అనే రైతు భూమిని సర్వే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన శివప్ప అనే వ్యక్తి భూ సర్వే ను అడ్డుకొని ఘర్షణకు దిగాడు. సర్వే చేస్తున్న అధికారులు. కొంతమంది గ్రామస్తులు చూస్తుండగానే ఒక్కసారిగా రామచంద్రప్పపై శివప్ప కొడవలితో దాడి చేసి చేయి నరికాడు. అక్కడే ఉన్న రామకృష్ణప్ప అడ్డుకోపోగా శివప్ప ఆగ్రహంతో రామకృష్ణ మెడ, తలపై కొడవలితో నరకడంతో తీవ్ర గాయాలకు గురైన ఆయన్ను వెంటనే చిలమత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ సంఘటన తెలుసుకున్న రూరల్ సీఐ జనార్ధన్, ఎస్సై శ్రీధర్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని ఘర్షణను సద్దుమణిగించి తీవ్ర గాయాలకు గురైన రామచంద్రప్పను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాడిలో దారుణ హత్యకు గురైన రామకృష్ణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా తమకు హక్కు గల భూమిని ప్రభుత్వ అధికారులు రీ సర్వే చేస్తుండగా తమపై కక్షగట్టిన శివప్ప అనే వ్యక్తి తమను చంపడానికి ముందస్తుగానే కొడవలి తీసుకొని వచ్చి దాడి చేశారని, తమ సమీప బంధువైన రామకృష్ణ అడ్డు రాగా అతనిని కొడవలితో నరికి చంపాడని బంధువులు ఆరోపించారు. ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకుని తమకు న్యాయశీ చేయాలని కోరుతున్నారు.

## నేరాల అడ్డుకట్టకు ప్రత్యేక చర్యలు

### -నైట్ విజన్‌తో నిఘా-డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. ఓవైపు ఎప్పటికప్పుడు పోలీసులను శాంతిభద్రతల పర్యవేక్షణ పై అప్రమత్తం చేస్తూ మరోవైపు నైట్ విజన్ డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఇందులో భాగంగా హిందూపురం పోలీసులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నైట్ విజన్ డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాలు, జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, సున్నిత ప్రాంతాలు, ఉత్సవాలు జరుగుతున్న ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించి నేరాలను అరికట్టే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం రాత్రి హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ తన సిబ్బందితో కలిసి హిందూపురం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నైట్ విజన్ డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు భంగం కలిగించే అంశాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. డ్రోన్ నిఘా ద్వారా నేరాలను ముందుగానే గుర్తించి అడ్డుకోవడం, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించడం, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడం, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలు తమ పరిసరాల్లో ఏమైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే డయల్-100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించి పోలీస్ శాఖకు సహకరించాలని పోలీసు అధికారులు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని, ఈ క్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరం ఉందని పేర్కొన్నారు.




## మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలి

### -పని ఒత్తిడి, వేధింపులే కారణమంటూ ఆగ్రహం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కర్నూలు జిల్లా వెంకయ్యపల్లి గ్రామ వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. మహమ్మద్ హుస్సేన్ మృతికి సంతాపంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించే రెవెన్యూ సిబ్బందిపై ప్రభుత్వం రోజురోజుకు అధిక పనిభారం మోపుతోందని విమర్శించారు. ముఖ్యంగా ఎన్నికల విధుల్లో భాగంగా చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కారణంగా వీఆర్వోలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నుంచి వస్తున్న ఒత్తిళ్లు, లక్ష్యాల పేరుతో జరుగుతున్న వేధింపులు ఉద్యోగుల్లో మానసిక ఆందోళనలను పెంచుతున్నాయని పేర్కొన్నారు. మహమ్మద్ హుస్సేన్ మృతి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఆయన కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం వీఆర్వోలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అమరేంద్రకు అందజేశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



## సామాన్యుడి బడ్జెట్‌కు మంటలు...!! -వెయ్యి దాటిన సిలిండర్ ధర

● మూడు నెలల్లో రెండోసారి ధరల పెంపు ● ఉమ్మడి జిల్లాపై ఏడాదికి రూ.21 కోట్లకు పైగా అదనపు భారం

● హోటళ్లు, చిన్న వ్యాపారులకు మరో గుదిబండ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అప్పుల ఊబిలో కూరుకుపోయిన సామాన్య ప్రజలకు మరోసారి వంటగ్యాస్ ధరల పెంపు గట్టి దెబ్బగా మారింది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి కుటుంబ బడ్జెట్‌లు అస్తవ్యస్తమవుతున్న తరుణంలో వంటగ్యాస్ ధరలు మళ్లీ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చమురు సంస్థలు గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.29 పెంచడంతో ధర వెయ్యి రూపాయల మార్క్ ను దాటింది. ఆదివారం నుండి కొత్త ధరలు అమల్లోకి రావడంతో వినియోగదారులపై అదనపు భారం పడింది. మూడు నెలల వ్యవధిలో ఇది రెండో పెంపు కావడం గమనార్హం. మార్చి నెలలోనే ఒక్కసారిగా రూ.60 పెంచగా, తాజాగా మరో రూ.29 పెంచడంతో మొత్తం మూడు నెలల్లో రూ.89 పెరిగింది. గతంలో రూ.900 లోపు లభించిన సిలిండర్ ధర ప్రస్తుతం రూ.1,008కు చేరుకోవడం మధ్యతరగతి, పేద కుటుంబాలకు భారంగా మారింది.

జిల్లావ్యాప్తంగా కోట్ల రూపాయల భారం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 89 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో మొత్తం 12,41,618 గృహ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక్కో సిలిండర్‌పై రూ.29 పెరగడంతో ఒక్క రీఫిల్‌కే జిల్లాలో సుమారు రూ.3.60 కోట్ల అదనపు భారం పడుతోంది. సగటున ఒక్కో కుటుంబం ఏడాదికి ఆరు సిలిండర్లు వినియోగిస్తుందని భావిస్తే, ఉమ్మడి జిల్లా ప్రజలపై ఏడాదికి రూ.21.60 కోట్లకు పైగా అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉంది. ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఇది మరో గుదిబండగా మారింది.

దీపం-2 ఉన్నా పూర్తి ఉపశమనం లేదు...

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం-2 పథకం కింద అర్హులైన కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 9.40 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకంలో ఉన్నారు. అయితే మిగిలిన అవసరాలకు వారు కూడా మార్కెట్ ధరలకే కొనుగోలు చేయాల్సి వస్తోంది. అంతేకాకుండా జిల్లాలో 3,01,618 మంది ఈ పథకానికి అనర్హులు. వీరంతా పూర్తిస్థాయిలో పెరిగిన ధరల భారాన్ని భరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కుటుంబాల నెలవారీ ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరల పెరుగుదల, పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, విదేశాల నుంచి గ్యాస్ దిగుమతుల వ్యయభారం పెరగడం వంటి కారణాలతో చమురు సంస్థలు ధరలను పెంచినట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ పరిస్థితులు ప్రతికూలంగా మారినప్పుడల్లా దేశీయ వినియోగదారులపై భారం మోపడం పరిపాటిగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొరత నుంచి కోలుకోకముందే ధరల షాక్. కొద్ది నెలల క్రితం జిల్లాలో గ్యాస్ కొరత తీవ్రంగా కనిపించింది. బుకింగ్ చేసినప్పటికీ వారాల తరబడి సిలిండర్లు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో 20 నుంచి 30 రోజుల వరకు సరఫరా ఆలస్యమవగా,



మరికొన్ని చోట్ల రెండు నెలల వరకు నిరీక్షించాల్సి వచ్చింది. గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. సరఫరా సమస్యలు కొంతమేర సద్దుమణిగిన సమయంలో ఇప్పుడు ధరల పెంపు వినియోగదారులను మరోసారి కలవరపెడుతోంది.

హోటళ్లకు గ్యాస్ ధరల మోత

గృహ వినియోగదారులకే కాకుండా వ్యాపార రంగానికీ ఈ పెంపు తీవ్ర ప్రభావం చూపుతోంది. ఉమ్మడి జిల్లాలో 13,885 వాణిజ్య గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర జూన్ లో రూ. 3406 చేరుకుంది. గతంలో రూ. 1800 నుంచి రూ. 1950 మధ్య ఉండేది నేడు రెట్టింపు అయిందని వ్యాపారులు వాపోతున్నారు. గత మూడు నెలల్లో వాణిజ్య సిలిండర్ల ధరలను మూడుసార్లు పెంచడంతో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు, బేకరీలు, చిన్న ఆహార వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కో వ్యాపార సంస్థపై నెలకు సగటున రూ.5 వేల వరకు అదనపు భారం పడుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

సామాన్యుడి జేబుకే చివరి దెబ్బ

వ్యాపారులపై పెరిగిన ఖర్చు చివరకు వినియోగదారులకే బదిలీ అవుతోంది. హోటళ్లలో అల్పాహారం, భోజనం, టీ, టిఫిన్, కర్రీల ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పటికే పెరిగిన కూరగాయలు, నూనెలు, ఇతర ముడి సరుకుల ధరలకు గ్యాస్ ధరల పెరుగుదల తోడవడంతో ఆహార పదార్థాల ధరలు మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది.

నల్లబజారుకు ప్రోత్సాహమా...!

గ్యాస్ ధరలు పెరిగిన ప్రతిసారీ నల్లబజారు వ్యవహారాలు పెరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. కొంతమంది డెలివరీ సిబ్బంది, మధ్యవర్తులు కుమ్మక్కై గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య రంగానికి తరలిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యామ్నాయాల వైపు వ్యాపారులు గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో కొందరు హోటల్ నిర్వాహకులు విద్యుత్, స్టీమ్ ఆధారిత వంట వ్యవస్థల వైపు మొగ్గుచూపుతున్నారు. మరికొందరు తిరిగి కట్టెల పొయ్యిలను వినియోగించే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే వీటికి కూడా అదనపు పెట్టుబడులు అవసరమవడంతో చిన్న వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలు



ప్రజాభూమి, పుట్లూరు.

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించాలని మంగళవారం దేశవ్యాప్తంగా ఆందోళనకు వామపక్ష పార్టీలు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా పుట్లూరు మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐమండల కార్యదర్శి ఐ,పెద్దయ్య. సిపిఎం,మండల కార్యదర్శి, సూరి మాట్లాడుతూ!మే 1వ తేదీన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలుపడ్డాయి. అప్పటినుంచి మోడీ,అమిత్ షాలు పెట్రోల్ ఉత్పత్తులు ధరలు పెంచబోమని చెబుతూ వచ్చారు. ప్రయాణాలకు కుదించుకొని ఇంధనం పొదుపు పాటించాలనీ, వంట నూనెలు వాడకం తగ్గించాలని, ఎరువులు వినియోగం తగ్గించి. సేంద్రీయ సేద్యం చేయాలని... ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా అమెరికాకు దాసోహం అవడం వల్లే ఈ సమస్యలు ఉత్పన్నమయ్యాయి అని ఉక్రెయిన్ రష్యా యుద్ధం వల్ల రష్యాపై అమెరికా పెట్టిన ఆంక్షలు ఫలితంగా రష్యా మనకు కేవలం 50 డాలర్లకె (65 డాలర్ల రేటు ఉండగా) చమురు ఇచ్చింది. ఇరాన్ కూడా డాలర్ల అడగకుండానే రూపాయలలోనే ఇచ్చింది. ట్రంపు చేసిన హెచ్చరికల మేరకు ఆ రెండు దేశాల నుండి చౌకగా వచ్చే ఆయిల్ ను మోడీ ప్రభుత్వం నిలిపివేసింది. మరో దారుణం ఏమంటే రష్యా నుంచి రిలయన్స్, నాయారా ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి వారికి లాభాలు చేకూర్చారు తప్ప ప్రభుత్వ రంగం నూజా హెచ్పీసీఎల్, బిపిఎల్, ఐఓసీ లకు ఇవ్వలేదు. ఆ ఫలితంగా ప్రజలకు పెట్రోల్ ధరలు తగ్గలేదు. ఇప్పుడు అమెరికా చెప్పినట్లు అధిక ధరకు వెనిజులా ద్వారా అమెరికన్ కంపెనీలు అవేఆయిల్ కొని ఆ భారం మనపై వేస్తున్నారు.

పెట్రోల్ ధరల్లో సగానికి పైగా కేంద్ర రాష్ట్రాల పన్నులే!

రాష్ట్ర ప్రభుత్వం 31 శాతం పన్నుతోపాటు 4 రూ" వ్యాట్ ను లీటరుకు2రూ "చొప్పున రోడ్డు పన్ను వసూలు చేస్తూ దేశంలోనే అత్యధిక పన్ను వసూలు చేస్తున్నది. అందుకే కార్మికులు, రైతు కూలీలు పాలకులు ప్రదర్శిస్తున్న సామ్రాజ్యవాద లొంగుబాటు విధానాలపై సమర శంఖం పూరించాలి. కార్మికుల వేతనాలు, కూలీలు ఏమాత్రం పెంచకుండా నిత్యవసర సరుకులు రోజువారి ఖర్చు పెరుగుదలకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడాలని వామపక్షాలు పిలుపునిస్తున్నాయి. ఈనెల 9వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరుగు ఆందోళన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ వామపక్షాల పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి, , బాలు,,పెద్దయ్య,,పెద్దన్న,నాగభూషణ, రాఘవ, భాస్కర్ రెడ్డి, ఓబుళపతి, ,పెద్దయ్య,రాజు,రఘువీర, రామాంజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతగా పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 643 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించడం చేయాలన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడంపై ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పెండింగ్ ఉన్న అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజా సానుకూల స్పందన పెంపొందేలా మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, సిపిఓ అశోక్ కుమార్, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, హౌసింగ్ పిడి శైలజ, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, డిఎంహెచ్ఓ ఈబి.దేవి, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎంపీ అంబిక



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

గార్లదిన్నె మండలంలోని జంబులదిన్నె పిఎసిఎస్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం బ్యాంకు చైర్మన్ శ్రీ కేశవరెడ్డితో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సోదరులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పీఎం డిడి కేవై ద్వారా అనంతపురం జిల్లా వ్యవసాయ రంగానికి గణనీయమైన మేలు చేకూరనున్న విషయాన్ని వివరించాను. రైతులపై భారం తగ్గించేందుకు యూరియా, డీఏపీ ఎరువులపై కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల లభ్యత వివరాలను తెలుసుకోవాలని సూచించాను. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనంతపురం జిల్లాను, ఆంధ్రప్రదేశ్‌ను "ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది. జిల్లాలో సాగునీటి కాలువల విస్తరణ, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, అనంతపురం జిల్లా ప్రత్యేకతను దేశ ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడం, తాడిపత్రి నుంచి గల్ఫ్ దేశాలకు అరటి ఎగుమతులు, జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌ల ఏర్పాటు, త్వరలో కార్గో ఎయిర్‌పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రైతాంగానికి మరింత బలం చేకూర్చే దిశగా కృషి చేస్తున్నాం. విశాఖపట్నాన్ని రైల్వే జోన్‌గా అభివృద్ధి చేయడం వంటి కీలక నిర్ణయాలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్నదాత సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది. ఈ కార్యక్రమంలో ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి, ఇల్లూరు రామాంజినేయులు, మండల కన్వీనర్ పాండు రంగనాయకులు, గేట్ కృష్ణారెడ్డి, నీటి సంఘాల అధ్యక్షులు శేఖర్, ఏపీ సి ఓ బి బ్యాంకు జిల్లా అధికారులు, గార్లదిన్నె మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి ఉచిత మొక్కలు

### -దరఖాస్తుల ఆహ్వానం

### -చిన్న, సన్నకారు రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) కింద పండ్ల తోటల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తున్న నేపథ్యంలో, మండల వ్యాప్తంగా ఉన్న చిన్న, సన్నకారు రైతుల నుంచి ఉచిత పండ్ల మొక్కల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ లలిత తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ఈ వివరాలను వెల్లడించారు. వ్యవసాయానికి అనుబంధంగా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పండ్ల తోటల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం కింద మామిడి, సీతాఫలం, సపోటా, జామ, నేరేడు, కొబ్బరి, చింత, డ్రాగన్ ఫ్రూట్, దానిమ్మ తదితర 16 రకాల పండ్ల మొక్కలను అందజేయనున్నట్లు తెలిపారు. పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి, అర్హత కలిగిన చిన్న, సన్నకారు రైతులు అవసరమైన ధృవీకరణ పత్రాలతో మూడు రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే మొక్కలతో పాటు రైతులు తమకు నచ్చిన నాణ్యమైన మొక్కలను కడియం తదితర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసుకునే వెసులుబాటు కూడా కల్పించినట్లు వివరించారు. అటువంటి సందర్భాల్లో మొక్కల ధరను ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, రవాణా ఖర్చులను కూడా భరిస్తామని చెప్పారు. ఒక రైతు వద్ద ఐదు ఎకరాల లోపు భూమి ఉన్నట్లయితే, నిబంధనల మేరకు రెండున్నర ఎకరాల వరకు పండ్ల తోటలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలను ఉపాధి హామీ పథకం కింద కూలీల ద్వారా తవ్విస్తామని, మొక్కల సంరక్షణ, నీరు పోయడం వంటి పనులకు కూడా నిర్దిష్ట కాలం వరకు ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే రైతులు జాబ్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం, 1-బి, చిన్న/సన్నకారు రైతు ధృవీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో కూడిన దరఖాస్తును ఉపాధి హామీ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు శాశ్వత ఆదాయ వనరులు పెంపొందించుకునేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఏపీఓ లలిత సూచించారు.

# పెండింగ్ లో ఉన్న దొంగతనాల కేసులు ఛేదించిన శ్రీరామ్

## బాధితుల, ప్రజల మన్ననలు పొందుతున్న సిఐ శ్రీరామ్ - బాధితులకు న్యాయం చేయడమే శ్రీరామ్ కర్తవ్యం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పోలీస్ స్టేషన్లో అర్బన్ సీఐ గా శ్రీరామ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఎన్నో దొంగత నాల కేసులు ఛేదించి, దొంగలనుంచి భారీగా నగదును రికవరీ చేస్తూ అటు ప్రజలకు ఇటు బాధితులకు న్యాయం చేస్తూ శభాష్ శ్రీరామ్ అంటూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. పులివెందులలో అసాంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించి వారి భరతం పడుతు న్నాడు ,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలను సానుకూలంగా వింటూ, వారి నుంచి ఫిర్యాదును స్వీకరించి, సకాలంలో సమస్యను పరిష్కరిస్తున్నారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న దొంగతనాల కేసులను చేదిస్తూ వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి భారీగా నగదును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేస్తున్నారు. గంజాయిని విక్రయిస్తూ తమ జేబులు నింపుకునేందుకు యువకుల జీవితాలను బుగ్గి పాలు చేస్తున్న గంజాయి విక్రేతల భరతం పట్టారు.గత రెండు నెలల క్రితం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా, గంజాయి,చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డ 17 మందిని అరెస్టు చేసి, పులివెందులలో ఎన్నడు లేని విధంగా 15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టు ముందు హాజరు పరిచారు. అలాగే పులివెందులతో పాటు,జిల్లాలో పలు స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాలను దొంగలించిన ఏడు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి, బంగారు, వెండి, ఆభరణాల తో పాటు 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పులివెందుల పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా పశువులు, పందులు, గొర్రెలు, ద్విచక్ర వాహనాలను దొంగలించి, బాధితులు అడ్డువస్తే రాళ్లు,సీసాలనుతో దాడి చేసి, అడ్డు వచ్చిన వాహనాలను ఢీ కొట్టి, పోలీసుల కన్నుగప్పి తప్పించుకుంటున్న అనంతపురం కు చెందిన దొంగలతో పాటు బుల్లెట్ వాహనాన్ని దొంగలించిన దుండగులను చాకచక్యంతో పోలీస్ సిబ్బందితో కలిసి అరెస్టు చేసి వారి వద్ద నుంచిరూ 30, 65,000 రూపాయల రికవరీ , ఒక బుల్లెట్ వాహనం ను స్వాధీనం చేసుకొని బాధితుల నుంచి శభాష్ శ్రీరామ్ అనిపించుకున్నారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టు చేసిన నిందితులలో పలు స్టేషన్లలో దాదాపు 22 కేసులు ఉన్నట్లు సమాచా రం. పోలీస్ స్టేషన్కు వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించి, పెండింగ్ లో ఉన్న దొంగతనాల కేసులను ఛేదించి నిందితుల వద్ద నుంచి భారీగా నగదును రికవరీ చేసి, పోయింది,ఇక రాదు అనుకున్న సొమ్మును బాధితులకు అందజేసి ప్రతి ఒక్కరి మన్ననలు పొందుతున్నాడు. ఆకతాయిల ఆట కట్టించి, గంజాయి బాచ్ లను చట్టపరంగా రిమాండ్ చేయడంతో పాటు గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో పులివెందుల ప్రజలు జీవిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు - కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలి

- జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అన్ని స్థానాలు కైవశం -నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- ఓట్లేసి గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు
- నల్ల బెలూన్స్‌తో నిరసన తెలిపిన వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్మోహన్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల




కూటమి నాయకుల కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసు కోవడం ఖాయమని, ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుల్లా పనిచేసే అవసరం ఎంతైనా ఉందని, ఓట్లేసి గెలిపించిన రాష్ట్ర ప్రజలను రెండేళ్లుగా మాయమాటలు చెబుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు వెన్నుపోటు పొడుస్తున్నాడని. వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట అని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదనమోహన్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ దుష్యంత్ రెడ్డి లు అన్నారు. సోమవారం పట్టణంలోని భాకరాపురం లోని వైయస్సార్ ఆడిటోరియంలో జరిగిన వెన్ను పోటుకు రెండేళ్లు కార్యక్రమంలో నల్ల బెలూన్స్ పట్టుకొని నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరిస్తున్నారన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాలన్నిటినీ కొన సాగిస్తామని, ఇంకా అదనంగా కొత్త పథకాలను అమలు చేస్తామని చెప్పిన చంద్రబాబు అధికారం లోకి వచ్చిన తరు వాత సంక్షేమ పథకాలను అమలు చేయకుండా నమ్మిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వారన్నారు. రాష్ట్రం లో 18 సంవత్సరా లు దాటిన మహిళలందరికీ ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు రూ.1500 అందిస్తామని చెప్పి అధికా రంలోకి వచ్చి రెండేళ్లయినా ఏ ఒక్కరికీ ఇచ్చిన పాపాన పోలేదని వారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యో గులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ఉద్యోగం వచ్చేలోపు ప్రతి ఒక్కరికి నెలకు రూ.3 వేల నిరు ద్యోగ భృతి ఇస్తామని నిరుద్యోగులకు మాయమా టలు చెప్పడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని వారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఏడాది ఆలస్యంగా ప్రారంభించిన చంద్రబాబు ఏడాది తిరక్కుండానే ఆర్టీసీ డిపోలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఉచిత బస్సు పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని వారన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామ ని. ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు రైతులను నట్టేట ముంచారని వారన్నారు. జగనన్న పాల నలో రైతన్నలకు ఉచిత బీమా పథకాన్ని అమలు చేశారని వారు గుర్తు చేశారు. ఇప్పుడు రైతులే ప్రీమియం చెల్లించాల్సి వస్తుందని, ఇది రైతులకు భారంగా మారిందని వారు మండిపడ్డా రు. చంద్రబాబు ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశమంటాయన్నారు. రాష్ట్రంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అవస్థలు పడుతుంటే పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఆరోగ్య శ్రీని అటకెక్కించారన్నారు. జగనన్న హయాంలో రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకొస్తే వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేం దుకు కుట్రలు చేస్తున్నారని వారు మండిపడ్డారు. 50 సంవత్సరాలకే ఎస్సీ ఎస్టీ బీసీలకు పెన్షన్ ఇచ్చా అని చెప్పి ఇంతవరకు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్‌అయిం దని ప్రచారం చేసుకుంటూ డ్యాన్సులు వేస్తున్న కూటమి పాలకులను చూసి ప్రజలు నవ్వుకుంటు న్నారన్నారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మి ఓట్లువేసి మోస పోయామని ప్రజలు పశ్చాత్తాపం పడుతున్నారని, సం క్షేమ పథకాలను ఇంటి వద్దకే తీసుకొచ్చిన జగనన్న పరిపా లన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎదురుచూస్తున్నారని వారన్నారు. కూటమి ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు భద్రత కరువైందన్నారు. రాజన్న, జగనన్న పాలనలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగలేదన్నారు. రాష్ట్రంలో రెండేళ్లపాటు రెడ్బుక్ రాజ్యాంగమే అమలు చేశారు తప్ప అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్య క్షుడు పార్లపల్లె కిషోర్, సింహాద్రిపురం మండలం వైకాపా ఇన్చార్జ్ దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, అంబకపల్లె బాబు రెడ్డి, రిషికేశవ రెడ్డి, చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి, దాసరి ఈశ్వరయ్య, శ్రీరాములు, కోళ్ల భాస్కర్, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు యూరియా, డీఏపీ పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు యూరియా, డీఏపీ పంపిణీ చేస్తున్నట్లు జెడిఎ సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని ధరణి క్రాప్ కేర్ ఎరువుల దుకాణంలో రైతులకు యూరియా, డిఏపీని పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఏ ఎం ఎస్ యాప్ ద్వారా పంట వేసిన రైతులకు పంటను బట్టి పంపిణీ చేయుటకు నిర్ణయించడం జరిగినదని, ఈ పంపిణీ వ్యవస్థను రాష్ట్రంలోని రైతు సేవా కేంద్రాలు, ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్స్ ద్వారా ప్రారంభించడం జరిగినదని ఆయన తెలిపారు. పంట వేయని రైతులకు పంపిణీ చేయడం జరగదు అని తెలిపారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులు రైతులు కొనేటప్పుడు బస్తాపై ఉన్న ఎమ్మార్పీ ధర మాత్రమే కొనుగోలు చేయవల సి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి కార్యాలయ ఏ డి ఏ మాధవి ,జెడి కార్యాలయ వ్యవసాయ అధికారి కృష్ణ సుమంత్ రెడ్డి, పులివెందుల టెక్నికల్ ఏవో సునీల్ కుమార్ రెడ్డి, పులివెందుల మండలం వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి, పులివెందుల వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవ్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన జనసేన పార్టీ నేత పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె తహశీల్దార్‌గా నూతనంగా బాధ్య తలు స్వీకరించిన జిల్లా శివశంకర్‌రెడ్డిని జనసేన పార్టీ నేత పోతిరెడ్డి వెంకట చలపతి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి వెంకట చలపతి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పరిధిలోని ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్క రించడంతో పాటు భూ సంబంధిత అంశాలు, పాస్‌బుక్‌లు, వివిధ ధృవపత్రాల జారీ ప్రక్రియలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకో వాలని కోరారు. దీనికి స్పందించిన తహశీల్దార్ శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల కు అనుగుణంగా పారదర్శక పరిపాలన అందించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారుతి, సూర్యనారాయణ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరగాలి

### ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా నమోదైన రైతులకే ఎరువులు అందించాలి

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు- జేడీఏ సుబ్రహ్మణ్యేశ్వరరావు

ప్రజాభూమి, వేంపల్లె

వ్యవసాయ శాఖ చేపట్టిన పారదర్శక ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాల ని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎం. సుబ్రహ్మణ్యేశ్వరరావు సూచించారు. సోమవారం పులివెందుల, వేంపల్లె మండలాల్లోని పలు ఎరువు ల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులను పారదర్శకం గా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, విస్తీర్ణం ఆధారం గా యూరియా,డీఏపీ తదితర ఎరువులను ప్రభు త్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే అందించాలని ఎరువుల దుకాణదారులకు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు ఎరువుల దుకాణాలు, సహకార సంఘాల ద్వారా ఏపీ ఎయిమ్స్ యాప్‌లో నమోదు చేసిన రైతులకు మాత్రమే నిర్దేశిత మోతాదులో ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. యాప్‌ను తప్పనిసరిగా వినియోగి స్తూ ఎరువుల పంపిణీ చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయ అధికారి కార్యాలయ సహాయ సంచాలకు రాలు (ఏడీ) మాధవి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సుమంత్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, బాలగంగాధర్‌రెడ్డి, ఏఈఓ మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలన్నదే వైకాపా లక్ష్యం

### ఇంటింటికి వెళ్లి ఓట్లు తనికి చేసిన వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని 20 వార్డులో వైకాపా నాయకులు వీరారెడ్డి, నర్సారెడ్డి, ప్రదీప్ రెడ్డి, లు ఇంటింటికి వెళ్లి ఓట్లను వారి ఓట్లు ఓటర్ లిస్టులో ఉన్నాయా లేవా అని తనిఖీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓట్లు ఓటర్ లిస్టులో ఉండే విధంగా చూడాలన్నదే వైకాపా లక్ష్యం అన్నారు. ఎవరైనా ఓట్లు లేకుండా బి ఎల్ వోలు వచ్చినప్పు డు వారి ఓట్లను ఎక్కించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నిండిన వారి ఓట్లు కూడా ఎక్కించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో హాజీరా, రిహానా హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ వేరుశనగకాయల పంపిణీ.

### -మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

మండలంలో రైతులు సబ్సిడీ వేరుశనగకాయల కొరకు నేటి నుండి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి తెలిపారు. పులివెందుల మండలానికి 120 క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. వీటిని 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామని తెలిపారు. క్వింటాలు పూర్తిగా రూ 10200 కాగా సబ్సిడీ రూ 4080 ఫోను రైతు వాటా రూ 6120 చెల్లించాల్సి ఉంటుం దని తెలిపారు. ప్రతి రైతుకు విస్తీర్ణం ఆధారంగా గరిష్టంగా 90 కిలోల అందిస్తామని తెలిపారు. మండలంలో వేరుశనగ సాగు చేసే రైతులు తమ యొక్క భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే వేరుశనగకాయలు పంపిణీ చేస్తామని అయన తెలిపారు.

## సిద్ధవటం అభివృద్ధికి సహకరిస్తాం

### -: తహసీల్దార్‌కు టీడీపీ నాయకుల హామీ



ప్రజాభూమి, సిద్ధవటం: మండల సర్వతోముఖా భివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న టీడీపీ నాయకుల బృందం నూతన తహసీల్దార్ విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకం గా కలిసింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రధాన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని కోరారు. అభివృద్ధికి తమ పూర్తి సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాషా తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, గజ్జల బాలిరెడ్డి, సయ్యద్ ఖాజాపిరాన్, బత్తిన వెంకటయ్య, సయ్యద్ నయీమ్, కల్లోజి వినోద్‌కుమార్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో మౌలిక వసతుల కొరత..

### - విషపురుగుల భయంతో నివాసితుల ఆందోళన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం–1 జగనన్న కాలనీలో మౌలిక వసతుల లేమితో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోవ డంతో రాత్రి వేళల్లో విషపురుగులు సంచరిస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ, రహదారి పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు అంశాన్ని ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవెన్యూ విచారణ..

### - ఆక్రమిత స్థలం స్వాధీనానికి చర్యలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 986, 995లో ఉన్న వంక పోరంబోకు భూమిని ఆక్రమించి కంచె ఏర్పాటు చేశారంటూ స్థానికులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. మండల తహసీల్దార్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఇన్‌చార్జి వీఆర్వో కేశవులు స్థలాన్ని పరిశీలించారు. మాధవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సుమారు మూడు సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించి కంచె ఏర్పాటు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఆక్రమణకు పాల్పడిన వ్యక్తికి నోటీసులు జారీ చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని వీఆర్వో వెల్లడించారు.

## ప్రభుత్వ డీకేటీ స్థలంలో పనులు నిలిపివేత



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని శాఖరాజుపల్లి రెవెన్యూ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామం సర్వే నంబర్ 4/24/2లో ఉన్న ప్రభుత్వ డీకేటీ 3 సెంట్ల స్థలంలో చేపట్టిన నిర్మాణ పనులను రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. స్థానికుల ఫిర్యాదుతో సోమవారం స్థలాన్ని పరిశీలించిన వీఆర్వో హరికృష్ణ, స్థలానికి సంబంధించిన పత్రాలను రెవెన్యూ కార్యాలయానికి సమర్పించాలని సంబంధిత వ్యక్తికి ఆదేశించారు. మండల తహసీల్దార్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తదుపరి విచారణ పూర్తయ్యే వరకు పనులు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నూతన తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు ఘన సత్కారం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్‌ను సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మండలం లోని 18 గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న రెవెన్యూ, భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

నేడు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ రూరల్ ఏ ఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజే శారు.మంగళవారం ఉదయం 8 గంటల నుండి 12.00 గంటల వరకు 11 కె. వి ఉలిమెళ్ళ ఫీడర్ , 11 కె. వి కనంపల్లి ఫీడర్, 11 కె. వి నల్లగొండు వారి పల్లి ఫీడర్ క్రింద చెట్లు తొలగింపు కార్యక్రమం ఉన్నందు న ఉలిమెళ్ల, నల్లపురెడ్డిపల్లి, నల్లగొండువారి పల్లి, కణంపల్లి, మోట్నుతలపల్లి గ్రామాలకు,వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలగనుందని , కావున దయచేసి ప్రజలు, రైతులందరూ సహకరించవలసినదిగా ఆయన కోరారు .

## వివాహ వేడుకలకు హాజరైన మున్సిపల్ వైకాపా ఇన్చార్జ వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



వులివెందుల పట్టణంలోని శిల్పారామం కళ్యాణమండపంలో వైసిపి నాయకులు షబ్బీర్ కుమారుడు అహ్మద్ వివాహ వేడుకలకు సోమవా రం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, రసూల్, బోనాల సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, నూరుల్లా లు హాజరై వధూవరులను ఆశీర్వదించా రు. అనంతరం వివాహ వేడుకలకు హాజరైన వారితో కాసేపు వారు ముచ్చటించారు.

# నాయుడుపేటలో ఘనంగా ఏజీపీ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్.. వైసీపీ నేతల హాజరుతో సందడి

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.





క్రీడాకారుల్లో ఉత్సాహం నింపిన వైసీపీ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పాలేటి నాగార్జున నాయుడుపేట లో అగ్రహారపేట(ఏజీపీ) యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు బుధవారం అట్టహాసంగా ముగిశాయి. వైసీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పాలేటి నాగార్జున సార థ్యంలో పలువురు వైసీపీ నాయకులు ఈ ఫైనల్ మ్యాచ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలేటి నాగార్జున వాలీబాల్ క్రీడాకారులను, యువతను కలిసి 'ఆల్ ద బెస్ట్' తెలిపారు. క్రీడలతో యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట టౌన్ వైసీపీ అధ్యక్షుడు కలికి మాధవ రెడ్డి, నాయుడుపేట రూరల్ అధ్యక్షుడు కిషోర్ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ నాగిరెడ్డి లక్ష్మీ ప్రసన్న కుమార్ రెడ్డి, దొరవారిసత్రం మండల అధ్యక్షుడు రాహుల్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భావన్, యువజన నాయకుడు భరత్, జిల్లా యువజన కార్యదర్శి కాటంరెడ్డి విష్ణు, విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి మీజూరు వంశీ(బాల), టౌన్ నాయకుడు సురేష్ రెడ్డి, యువజన నాయకుడు కాలగంధ సునీల్, ఎస్సీ సెల్ మండల నాయకుడు చందు, నాయకుడు రాజా తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఏజీపీ యూత్ సభ్యులను వైసీపీ నాయకులు ప్రత్యేకంగా అభినందించరు.

# నాగలాపురం సమీపంలో బయటకు కొడియంబేడు వద్ద రోడ్డు ప్రమాదం.. - నలుగురికి గాయాలు

ప్రజా భూమి ప్రతినిధి నాగలాపురం.



మండల పరిధిలోని బయటకు కొడియంబేడు ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీంబాక్కం బంధువుల ఇంటికి వచ్చిన వీరు తిరిగి శ్రీపెరంబుదూరుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఆ సమయంలో కొడియంబేడు మెయిన్ రోడ్డు ఎక్కగానే ఎదురుగా ఓ లారీ వస్తుండగా, అదే సమయంలో సుందరం బస్సు ద్విచక్ర వాహనాన్ని పక్కకు అంచినట్లు సమాచారం. దీంతో వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను నాగలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు తరలించి చికిత్స అందించారు. అనంతరం వారి పరిస్థితిని బట్టి మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించినట్లు తెలిసింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టి, పూర్తి వివరాలు తెలుసుకుంటామని పోలీసులు తెలిపారు.



# ఏర్పేడులో యథేచ్ఛగా బ్లాక్ మద్యం దందా:

## వినాయక వైన్ షాప్ పై ఆరోపణలు.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం సదాశివపురం సమీపంలో ఉన్న వినాయక వైన్ షాప్ లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉదయం షాపులో విక్రయించాల్సిన మద్యం, బీర్లను సాయంత్రం అయ్యేసరికి బయట బ్లాక్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయించాలి. కానీ ఇక్కడ రాత్రి సమయంలో, షాపు మూసివేసిన తర్వాత కూడా బీరు, లిక్కర్ బాటిళ్లను బ్లాక్ లో రెట్టింపు ధరలకు అమ్ముతున్నారని స్థానికులు చెబుతున్నారు. స్టాక్ మాయం: ఉదయం షాపులో ఉన్న స్టాక్ ను లెక్కల్లో చూపించకుండా సాయంత్రానికి బయటకు తరలించి అక్రమంగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పాత్రపై అనుమానాలు: ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా ఎక్సైజ్, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక వైన్ షాప్ యాజమాన్యంతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి విచారణ జరపాలని, వినాయక వైన్ షాప్ స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# కూడళ్ళు, డివైడర్లను పరిశుభ్రంగా ఉంచండి

## -కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



నగరంలోని ప్రధాన కూడళ్ళు, డివైడర్ల వద్ద చెత్తచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా సోమవారం ఉదయం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, గాంధీ విగ్రహం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన కూడళ్ళు, డివైడర్ల మధ్య పిచ్చి మొుక్కలు, చెత్తచెదారం ఎక్కువగా ఉందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే ఎండిపోయిన మొక్కలను తొలగించి, ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రోడ్లపైన ఉన్న చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, కాలువల్లో చెత్త తొలగించాలని సూచించారు. ప్రకాశం పార్కు వెనుక వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ సూపర్ వైజర్ సుమతి, పారిశుధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సింహవాహనంపై యోగనారాయణుడిగా దివ్య దర్శనమిచ్చిన శ్రీ వేణుగోపాలస్వామి

## సింహబల సమాన భక్తిబలానికి ప్రతీకగా వాహనసేవ

## గోవింద నామస్మరణలతో మారుమోగిన కార్వేటినగరం

ప్రజా భూమి ప్రతినిధి కార్వేటినగరం



కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణి-సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడో రోజైన సోమవారం ఉదయం స్వామివారు శ్రీ యోగనారాయణుడి అలంకారంలో సింహవాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. యోగశాస్త్రంలో సింహం వాహనశక్తికి, ధైర్యానికి, శీఘ్రగమనానికి ప్రతీకగా భావిస్తారు. భక్తుడు సింహబలం వంటి అచంచలమైన భక్తిశ్రద్ధలను కలిగి ఉన్నప్పుడే భగవంతుని అనుగ్రహానికి పాత్రుడవుతాడని ఆధ్యాత్మిక గ్రంథాలు పేర్కొంటున్నాయి. అలాగే స్వామివారు రాక్షసుల హృదయాలలో సింహస్వరూపుడిగా ప్రత్యక్షమవుతారని స్తోత్రవాఙ్మయం కీర్తిస్తోంది. ఈ సందర్భంగా జరిగిన వాహనసేవలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దివ్య మంగళరూపాన్ని దర్శించి పరవశించారు.

# సర్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఏర్పేడు మండల టిడిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.




సోమవారం ఏర్పేడు మండల పార్టీ కార్యాలయం నందు జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం యొక్క అధ్యక్షులు మంత్రివర్యులు ఆదేశానుసారం సర్ అవగాహనపై కార్యక్రమం నిర్వహించడం ఆ కార్యక్రమంలో నాయకులు కలిసి పాల్గొని దిశా నిర్దేశం చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ సర్ ప్రాధాన్యత గురించి బూత్ లెవెల్ ఉన్నటువంటి ఏజెంట్లకు వివరిస్తూ మరి 2002లో సర్ నిర్వహణ ప్రక్రియ జరిగింది మరి తదనంతరం 2026 లో జరుగుతోంది ప్రతి ఓటు కూడా చాలా ఇంపార్టెంట్ మనకి రేపు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు ఉపయోగపడేటటువంటి ప్రక్రియ ఏది? ఎక్కడైతే మ్యాపింగ్ జరగలేదో దాన్ని మ్యాపింగ్ చేయించాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీకి చెందినటువంటి బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామ కమిటీ నాయకులు మండల స్థాయి నాయకులు తీసుకోవాలని కోరారు అదేవిధంగా రాష్ట్రంలో 65% మాత్రమే మ్యాపింగ్ జరిగింది మిగతాది చేయించవలసిన అవసరం ఉంది అన్నారు బి ఎల్ ఓ లో తో కలిసి ఇంటింటికి వెళ్లి మనం చేయించాల్సిన పరిస్థితి ఈ రోజు ఉన్నాయి చంద్రబాబు నాయుడు.లోకేష్. ప్రత్యేకమైన శ్రద్ధతో ఈరోజు ఓటరు సర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామ మండల నియోజకవర్గ పార్లమెంటు స్థాయి మరియురాష్ట్రంలో ఉన్నటువంటి అందరు నాయకుల్ని కోరుతున్నారని అన్నారు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చే విధంగా ఈ యొక్క బోగస్ ఓట్లను ఎక్కడెక్కడ ఏరివేస్తూ అధికారులతో కలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ ప్రక్రియని ఉపయోగించుకుని మన పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని నాయకులు గురవారెడ్డికోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు నాయుడు సీనియర్ నాయకులు ధనంజీవన్ నాయుడు శివశంకర్ రెడ్డి పున్నారావు మోహన్ నాయుడు నిరంజన్ బాబు నాయుడు నాగేశ్వరరావు మురుగన్ రాఘవేంద్ర కిష్టప్ప మొదలి సుబ్రమణ్యం మునయ్య రాచేటి సుబ్రమణ్యం గుణ యాదవ్ చంద్రశేఖర్ మండల స్థాయి నాయకులు బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామనిస్థాయి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# సొత్రియం భూములును కాపాడాలని..

# గిరిజనులు సాగు చేస్తున్న భూములు గిరిజనులకు ఇవ్వాలి

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.




గిరిజనులు సాగు చేస్తున్న భూముల్లో పారిశ్రామిక వ్యర్థాలను కుమ్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని. కొత్త తాసిల్దార్ కు సిపిఐ ఆధ్వర్యంలో వికేఆర్వై కాలనీ గిరిజనులు వినతి. తిరుపతి జిల్లా సత్య వేడు నియోజకవర్గం లోని వరదయ్యపాలెం మండల కొత్త తాసిల్దార్ కు సిపిఐ ఆధ్వర్యంలో వికేఆర్ కాలనీ గిరిజనులు చిన్నపాండూరు పాదిరి కుప్పం రెవెన్యూలోని భూములను కాపాడాలని గిరిజనులు సాగు చేసుకున్న భూములు గిరిజనులకే సాగుకు అనుమతి ఇవ్వాలని గిరిజనులపై దౌర్జన్యం చేస్తూ భయం భ్రాంతులకు గురి చేస్తున్న గిరిజనుల సాగు చేసుకున్న భూములలో పారిశ్రామిక వార్థాలను కుమ్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గిరిజనులకు రక్షణ కల్పించాలని సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి ఆమ్బాకం చిన్ని రాజు డిమాండ్ చేశారు. వరదయ్యపాలెం మండలం లో గతంలో తాసిల్దారుగా పనిచేసిన సుధీర్ అవినీతి అక్రమాలకు పాల్పడి అనర్హులు స్థానిక ఇతరులకు అవకాశం కల్పించడం వల్ల గిరిజనులపై దాడులు పెరిగాయని గిరిజనులు సాగు చేస్తున్న భూములను కొంతమంది రెవెన్యూ అధికారులతో దురాక్రమనకు పాల్పడ్డారని దీనిని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు అడ్డుకొని భూములను కాపాడారని కొత్తగా వచ్చిన తాసిల్దార్ దృష్టికి తీసుకు పోవడం జరిగింది. సోత్రియ భూములలో అక్రమంగా సాగుచేసిన పుచ్చ గుమ్మడి కాయలను స్వాధీనం చేసుకుని వేలం వేస్తామని క్షత్రియ భూముల అక్రమంగా కట్టడాలు కట్టిన వారిపై చర్య తీసుకోవడానికి నోటీసులు ఇస్తామని గిరిజనులపై దౌర్జన్యం చేసిన దాడి చేసిన వారిపై మండల ఎగ్జిక్యూటివ్గా మెజిస్ట్రేట్గా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని గతంలో ఉన్న తాసిల్దార్ సుధీర్ పై గిరిజనుల ఆరోపించారు. గిరిజనులు కమ్యూనిస్టు నాయకులు గట్టిగా అడిగితే నాకు వీకేఆర్వై కాలనీ ఒకటే కాదు మండలమంతా చూడాలని అంటూ మీ వీఆర్వోనే అక్కడ ఇల్లు కట్టి బాడికిచ్చాడని మీ విఆర్ఏలు సోత్రం భూములు లీజులు తీస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని గట్టిగా కోరగా మేము చేసేది ఇంతే మీకు దిక్కున చోట చెప్పుకోండి అని దుర్మార్గంగా వ్యవహరించారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. అర్జీ తీసుకున్న తాసిల్దారు శివరామ సుబ్బయ్య గిరిజనులు ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో జరిగింది వద్దని ఇకమీదట గిరిజనులకు ఎలాంటి నష్టం జరగకుండా వారిపై ఎలాంటి దౌర్జన్యాలు జరగకుండా చూస్తానని వారు సాగు చేస్తున్న భూములు భూములు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారు సాగు చేసుకోవడానికి అవకాశం కల్పించే విధంగా మాట్లాడుతానని గిరిజనులు ఎలాంటి భయాలకు లోను కావద్దని ఏం జరిగినా నా దృష్టికి తీసుకుని వస్తే చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కోశాధికారి ధనుంజయ శెట్టి రైతు సంఘం నాయకులు ధనుంజయ నాయుడు.

# త్రాగునీటి సమస్య తీర్చండి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఐదు బోర్లు ఉన్న నోట్లో చుక్కనీరు లేదు. గుక్కెడు నీటి కోసం కిలోమీటర్ల కాలి నడక. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం. తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం కందాడు పాత అర్జునవాడలో తాగునీటి కష్టాలు గ్రామస్తులు గుక్కెడు తాగునీటి కోసం అల్లాడుతున్నారు. గ్రామంలో 5 తాగునీటి బోర్లు ఉన్నప్పటికీ ఏ ఒక్కటీ పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడుబడిన బోర్లు, పట్టించుకోని అధికారులు. గ్రామంలో ఏర్పాటు చేసిన హ్యాండ్ పంపులు, బోర్లు మరమ్మతులకు నోచుకోక పూర్తిగా పాడుబడ్డాయి. ఫొటోలో కనిపిస్తున్నట్టు పంపులు ఊడిపోయి పైపులు మాత్రమే మిగిలాయి. గ్రామస్తులు అధికారులకు, పంచాయతీకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు.

**కిలోమీటర్ల కొద్దీ కాలినడక** : తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క మహిళలు, చిన్నారులు సైతం కిలోమీటర్ల దూరంలోని పంట పొలాల దగ్గరకు వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో నీటి కోసం బారులు తీరడం ఇక్కడ నిత్యకృత్యమైంది. వేసవి తీవ్రత పెరుగుతుండటంతో ఈ కష్టాలు రెట్టింపయ్యాయి.

**గ్రామస్తుల ఆవేదన** : "5 బోర్లు ఉన్నా ఒక్క చుక్క నీరు రాదు. పిల్లల్ని, పనులు వదిలేసి రోజూ నీటి కోసం తిరగాల్సి వస్తోంది. అధికారులు వెంటనే స్పందించి బోర్లకు మరమ్మతులు చేయించాలి లేదా కొత్త బోరు వేయించాలి" అని గ్రామ మహిళలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కందాడు కొత్త అర్జునవాడ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. లేకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజా భూమి ప్రతినిధి రైల్వేకోడూరు



రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం సీఎం బలిజపల్లి గ్రామానికి చెందిన వరద చంద్రమ్మ గారికి రూ. 1,18,902 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును వారి నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారి తనయుడు యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోందని నాయకులు పేర్కొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి,



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక దామినేడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్ పి ఎల్ .సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, చంద్రగిరి, తిరుపతి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరని శ్రీనివాసులు, టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, తిరుపతి ఎం ఎల్ ఏ ఆరని శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడులతో కలిసి పరిశీలించారు. విధులు కేటాయించిన అధికారులు బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. పర్యటన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, అత్యవసర సదుపాయాలు, భద్రతా చర్యలు మరియు ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ , ప్రజాప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# తోపుడుబండ్ల వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించాలి

## - 2014 పార్లమెంట్ చట్టాన్ని అమలు చేయాలి

### చిరు వ్యాపారుల ఉపాధిపై దాడులు ఆపాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి నగరంలోని స్విమ్స్ సర్కిల్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ పరిసర ప్రాంతంలో దాదాపు రెండు దశాబ్దాలుగా తోపుడుబండ్లపై టిఫిన్లు, భోజనాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులను తొలగించే ప్రయత్నాలను నిరసిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా విజయోత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. అయితే పేదలు, కార్మికులు, చిరు వ్యాపారులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం ఏ విజయాన్ని సాధించిందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలు కల్పించకపోయినా, ఉద్యోగాలు ఇవ్వకపోయినా పేదలు అప్పులు చేసి, ఫైనాన్స్‌ల ద్వారా డబ్బులు సమకూర్చుకుని తోపుడుబండ్లు కొనుగోలు చేసి స్వయం ఉపాధితో జీవిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపై అధికార యంత్రాంగం ప్రతాపం చూపడం తగదన్నారు. ముందుగా చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించి, వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవల అలిపిరి జూ పార్కు రోడ్డులో చిరు వ్యాపారుల బండ్లను జేసీబీలు, ట్రాక్టర్లతో ధ్వంసం చేయడం, వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేయడం తీవ్రంగా ఖండనీయమన్నారు. వారికి అండగా నిలిచిన సిఐటియు నాయకులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. ఆ ఘటన జరిగిన కొద్ది రోజులకే స్విమ్స్ సర్కిల్ ప్రాంతంలోని వ్యాపారులను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

**ఎమ్మెల్యే, కూటమి నాయకులు స్పందించాలి :** తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చిరు వ్యాపారుల సమస్యలపై స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజల సమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు మౌనం వహించడం సరైన విధానం కాదన్నారు. అలాగే ఈ వివాదం తిరుపతి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నూరు సుగుణమ్మ నివాసానికి ఎదురుగానే జరుగుతున్నప్పటికీ ఆమె స్పందించకపోవడం బాధాకరమన్నారు. చిరు వ్యాపారస్తుల పక్షాన ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం, వారికి అండగా నిలవకపోవడం సమర్థనీయం కాదన్నారు. ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం దశాబ్దాలుగా జీవనోపాధి పొందుతున్న పేద కుటుంబాలను రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. చిరు వ్యాపారస్తుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. తిరుపతి నగరంలోని తోపుడుబండ్ల వ్యాపారులందరికీ సిఐటియు అండగా ఉంటుందని నాగరాజు స్పష్టం చేశారు. వారి హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

**2014 చట్టాన్ని అమలు చేయాలి :** తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం--సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బుజ్జి మాట్లాడుతూ, తిరుపతికి కొత్తగా వచ్చే ప్రతి మున్సిపల్ కమిషనర్ తోపుడుబండ్ల వ్యాపారులపైనే దృష్టి సారించడం బాధాకరమన్నారు. నగరంలోని ఇతర సమస్యలను విస్మరించి పేద వ్యాపారులను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమన్నారు. పార్లమెంట్ 2014లో ఆమోదించిన స్ట్రీట్ వెండర్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ లైవ్లీహుడ్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ స్ట్రీట్ వెండింగ్) చట్టం--2014ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తోపుడుబండ్ల వ్యాపారులకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని కోరారు.

**కమిషనర్‌కు వినతిపత్రం :** ధర్నా అనంతరం సిఐటియు ప్రతినిధి బృందం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించి సమస్యలను వివరించింది. స్పందించిన కమిషనర్ స్వయంగా ప్రాంతాన్ని పరిశీలించి అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, నాయకులు పి. రమేష్, జి. వాసు, తోపుడుబండ్ల వ్యాపారస్తుల సంఘం నాయకులు ఈశ్వర్, మురళి, సురేష్, మణిమాల, విజయ్, శ్రీనివాసులు, వెన్నెల, సోపా, మంజుల, సూరి, వినోద్, విశ్వరాజు, గోవిందు, కుమార్, భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు పరిష్కార వేదికగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం - జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు



ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించడం లక్ష్యంగా చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం ప్రజలకు మరింత చేరువవుతోంది. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 62 ఫిర్యాదులు అందాయి. ఇందులో కుప్పం నుంచి 26 ఫిర్యాదులు, చిత్తూరు పట్టణం నుంచి 36 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల సౌకర్యార్థం కుప్పం ఉపవిభాగ పరిధిలోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్వయంగా పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీకి వివరించగా, ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విని సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా చిత్తూరు పట్టణంలోని జిల్లా సాయుధ దళం కార్యాలయంలో నాన్ క్యాడర్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదులపై స్పందించిన జిల్లా ఎస్పీ ప్రతి అర్జీని నిర్లక్ష్యం చేయకుండా సమగ్రంగా విచారణ జరిపి, చట్టపరమైన విధానాల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బలహీన వర్గాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రాధాన్యంతో పరిగణించాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం కావడం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను స్థానిక పోలీసు స్టేషన్లలో లేదా ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో నేరుగా తెలియజేయాలని, ఏ విధమైన సమస్య అయినా చట్టబద్ధంగా పరిష్కారం పొందేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అందిన 62 ఫిర్యాదుల్లో మోసాలకు సంబంధించినవి 2, కుటుంబ తగాదాలకు సంబంధించినవి 17, వేధింపులకు సంబంధించినవి 3, భూ తగాదాలకు సంబంధించినవి 22, డబ్బు తగాదాలకు సంబంధించినవి 7, చిన్న గొడవలకు సంబంధించినవి 3, పోలీసు సేవలకు సంబంధించినవి 2, ఆస్తి తగాదాలకు సంబంధించినవి 4, దారి సమస్యలకు సంబంధించినవి 2 ఫిర్యాదులు ఉన్నాయి. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి, చట్టబద్ధంగా మరియు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



# విద్యార్థులకు నాణ్యమైన ఆహారమే లక్ష్యం: పాల్గొన్న విద్యాశాఖ అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా కుక్ కమ్ హెల్పర్లకు ప్రత్యేక పోషకాహార శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రముఖ స్వచ్ఛంద సంస్థ 'టాటా ట్రస్ట్' సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారు చేసే సిబ్బందికి ఆహార భద్రత, పోషక విలువల ప్రాధాన్యతను వివరించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ-1 ఆర్. భువనేశ్వరి, ఎంఈఓ-2 ఎ. బాలయ్య, మరియు జెడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు నిత్యం నాణ్యమైన, రుచికరమైన మరియు సమతుల్యమైన పోషకాహారాన్ని అందించడం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. శిక్షణా తరగతుల్లో భాగంగా టాటా ట్రస్ట్ ప్రోగ్రామ్ అసోసియేట్లు వి. లక్ష్మి, వరలక్ష్మి సిబ్బందికి పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే పోషకాహార లోపాలు, రక్తహీనత (అనీమియా) నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మధ్యాహ్న భోజనంలో ఫోర్టిఫైడ్ బియ్యం, అయోడైజ్డ్ ఉప్పును తప్పనిసరిగా ఉపయోగించాలని, వంట పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆహార భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని వారు సూచించారు. అనంతరం కుక్ కమ్ హెల్పర్ల నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల పోషక విలువలతో కూడిన సాంప్రదాయ, ఆధునిక వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. వీటిని పరిశీలించిన అధికారులు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విజేతలను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు.



## నిరుపేద వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయం

### -: ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జరీనా

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు

స్థానిక గూడూరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. 'డా. సి.ఆర్. రెడ్డి ఆరోగ్య సంజీవని' పేరిట ప్రముఖ దాతలు డాక్టర్ సి. జనార్ధన్ రెడ్డి, డాక్టర్ సి. రోహిణిల సంపూర్ణ ఆర్థిక సౌజన్యంతో సుమారు 30 మంది బాధితులకు ఈ పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జరీనా మాట్లాడుతూ, తీవ్ర వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు మందులతో పాటు బలమైన పౌష్టికాహారం ఎంతో అవసరమని, ప్రతి నెలా ఈ సేవలు అందిస్తున్న ప్రగతి సేవా సంస్థను అభినందించారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, సంస్థ చేపట్టిన మూడు ప్రధాన లైఫ్-టైమ్ ప్రాజెక్టులలో ఎయిడ్స్ బాధితులకు అండగా నిలవడం ఒకటని పేర్కొన్నారు. దానధర్మాల్లో డాక్టర్ సి.ఆర్. రెడ్డి గారి కుటుంబం ఎల్లప్పుడూ ముందే ఉంటుందని కొనియాడారు. బాధితులలో రోగనిరోధక శక్తిని (ఇమ్యూనిటీ) పెంచేందుకు ప్రభుత్వ ఆసుపత్రి మందులతో పాటు ఈ ఆహారం ఎంతో దోహదపడుతుందన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా రోగులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్రావు వాచి షాప్ రాము కుమార్ నాయుడు శ్యామ్ రాజశేఖర్ రెడ్డి గోల్డ్ షాప్ కృష్ణ రెడ్డి సోనాలి గోల్డ్ షాప్ మల్లీ నాగేంద్ర తదితరులు




## డీజిల్ గోల్ మాల్ జరిగిందనేది అవాస్తవం

### ఇంటి పన్నులకు సంబంధించిన నగదు చెల్లింపులు అన్ని ఆన్లైన్లోనే - తొట్టంబేడు పంచాయతీ సెక్రెటరీ హరిప్రియ

ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు



డీజిల్ గోల్ మాల్ జరిగిందనేది అవాస్తవమని,ఇంటి పన్నులకు సంబంధించిన నగదు చెల్లింపులు అన్ని ఆన్లైన్లోనే జరుగుతున్నాయని తొట్టంబేడు పంచాయతీ సెక్రెటరీ హరిప్రియ అన్నారు. తొట్టంబేడు పంచాయితీ పరిధిలోని సచివాలయం-2 లో డీజిల్ లో గోల్ మాల్, ఇంటి పన్నులు వసూల్లో మామూళ్లు దందా అంటూ పలు వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురించారు. వార్త కథనాలపై తొట్టంబేడు మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆదేశాల మేరకు తొట్టంబేడు పంచాయతీ కార్యదర్శి హరిప్రియ సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో పంచాయతీ కార్యదర్శి హరిప్రియ మాట్లాడుతూ తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని సచివాలయం -2లో చెత్త సేకరణకు వెళ్లే ట్రాక్టర్ డీజిల్ కోసం తాను హరీష్‌కు 1000 ఫోన్ పే ద్వారా పంపించడం జరిగిందన్నారు. రూ. 1000 రూపాయల నగదు కు డీజిల్ తీసుకొచ్చి ట్రాక్టర్ కు పట్టడం జరిగిందన్నారు. 500 రూపాయలకు మాత్రమే డీజల్ పట్టి 500 రూపాయలు పారిశుధ్య కార్మికులు స్వాహా చేశారని చెప్పడం అవాస్తవమన్నారు. దానికి సంబంధించిన అసలు బిల్లు తమ వద్ద ఉందని స్పష్టం చేశారు. దానికి సంబంధించిన బిల్లును కూడా పాత్రికేయులకు చూపించారు. పంచాయతీ సిబ్బంది హరీష్ ద్వారానే ఈ కొనుగోలు జరిగిందని, అతనిపై ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు లేవని తెలిపారు.గత రెండేళ్లుగా ఇంటి పన్నులు, కొలతలు, చెల్లింపుల వివరాలన్నీ 'స్వర్ణ పంచాయతీ' ఆన్‌లైన్ పోర్టల్‌లోనే నమోదు చేయబడుతున్నాయని, అవన్నీ పారదర్శకంగా ఉన్నాయని వివరించారు. మ్యుటేషన్ ఛార్జీలను నేరుగా ప్రభుత్వానికే చలానా రూపంలో వినియోగదారులు చెల్లిస్తున్నారని, ఇందులో ఎలాంటి అక్రమాలకు తావులేదని తెలియజేశారు. పంచాయతీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావచ్చు అని వాటిని పరిష్కరించేందుకు తాము ఎప్పుడూ ముందు ఉంటామని అన్నారు. వార్త కథనాలు ప్రచురించేటప్పుడు పాత్రికేయులు అధికారుల వివరణ కూడా తీసుకుంటే వాస్తవాలు ఏంటో తెలుస్తాయని మా వైపు నుంచి ఏం జరుగుతుందో కూడా చెప్తామని అన్నారు.

## నిస్సహాయ కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేసిన జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్రబృందం

ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు



మండలంలోని పిల్లమేడు గిరిజన కాలనీలో జనసేన పర్యటన చేసినప్పుడు ఒక నిస్సహాయ కుటుంబాన్ని గుర్తించడం జరిగింది, జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ప్రజలకు చేసేటువంటి సేవను స్ఫూర్తిగా తీసుకొని నిస్సహాయ కుటుంబానికి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు ఆ కుటుంబంలో ఉన్న నలుగురు చిన్న పిల్లలకు బట్టలు మరియు చెప్పులు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, తేజ, గంధం శీను, ఆరిఫ్, మహేష్, లోకేష్, కళ్లిపూడి వెంకటేష్, దినేష్, నవీన్, రమేష్ బాబు, చందు, పసల ఎలిషా, వీర మహిళ మరియు టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత పాల్గొన్నారు

## పంచాయతీ ఆఫీస్ లో చెత్త తీసే వారే లేరా.....

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి జిల్లా రేణిగుంట మండలం పరిసరాలను పరిశుభ్రతను కాపాడాల్సిన రేణిగుంట మేజర్ పంచాయతీ కార్యాలయం ప్రస్తుతం చెత్త కుప్పగా దర్శనమిస్తుంది. పట్టణానికి క్లీన్ అండ్ గ్రీన్ చేయాల్సిన బాధ్యత కలిగిన పంచాయతీ అధికారులు తమ సొంత కార్యాలయము ఆవరణము మాత్రం చెత్త మయంగా మార్చడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే పంచాయతీ ఆవరణలోని చెత్తను తొలగించి, కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి రూరల్



ప్రజా పీడిత పాలనకు ముగింపు పలికి ప్రజా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైన సందర్భంగా జూలై 9, 2026న తిరుపతి పట్టణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, జనసేన పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్, తిరుపతి జనసేన పార్టీ కార్యదర్శి జయప్రకాశ్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదికతో పాటు సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించనున్న సౌకర్యాలు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఈ భారీ బహిరంగ సభ విజయవంతం అయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.



## నాల్గవ మంగళవారం సందర్భంగా శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు విశేష ఫలాలంకరణ -- భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో గంగజాతర-2026 అనంతర వారోత్సవాల్లో భాగంగా రేపు అనగా జూన్ 9వ తేదీ నాల్గవ మంగళవారం అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పండ్లతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు, నైవేద్యాలు సమర్పించనున్నారు. ఆలయ ఆగమ శాస్త్ర సంప్రదాయాల ప్రకారం నిర్వహించే ఈ విశేష సేవల్లో భక్తులు పాల్గొని అమ్మవారి దివ్య దర్శనం పొందేలా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గంగజాతర అనంతరం వచ్చే మంగళవారాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుంటే కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం చేకూరుతాయని భక్తుల విశ్వాసమని ఆలయ వర్గాలు తెలిపాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన, తీర్థప్రసాదాల పంపిణీ ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. అమ్మవారి అనుగ్రహం పొందేందుకు తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, పాలకమండలి సభ్యులు మరియు కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## వీ,ఆర్వో,మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి..,, -కాళహస్తి డివిజన్ , అధ్యక్షుడు,శంకర్.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.




అధికారుల పని ఒత్తిడి తట్టుకోలేక కర్నూలు జిల్లా వెంకయ్యపల్లి వీ,ఆర్వో ,మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు పాల్పడం చాలా బాధాకరం అని (వీఆర్వో, వి, ఎస్, వీ,ఆర్ఏ), సంఘాలు, తీవ్రంగా ఖండించాయి. భవిష్యత్తులో ఏ ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి పరిస్థితి ఎదుర్కోకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి క్రింది స్థాయి ఉద్యోగులపై వేధింపులు సరికాదు అని,ఏ డిపార్ట్మెంట్ ఉద్యోగి ఆ డిపార్ట్మెంట్ పనులు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ముఖ్యంగా అన్ని డిపార్ట్మెంట్ పనులు (వీ,ఆర్వో) కి అప్పగిస్తున్నారని, విమర్శలు చేశారు. ఇందువల్ల పని భారం ఎక్కువగా ఉన్నందున, ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితి కూడా పై అధికారులు పరిగణలోకి తీసుకోవాలి రాష్ట్రంలో ఏ ఒక్క(వీ,ఆర్వో )కూడా అధికారుల ఒత్తిడికి లొంగిపోయి మనస్థాపంతో తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు మన సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. మరణించిన (వీ,ఆర్వో)మహమ్మద్ హుస్సేన్ మరణం పై సమగ్ర విచారణ చేసి బాధితులపై చట్టబద్ధమైన,చర్యలు తీసుకుని కుటుంబానికి న్యాయం చేయగలరని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండలం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సర్వేర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు, పాల్గొన్నారు.

# రెండేళ్లలో అభివృద్ధి....సంక్షేమం... ప్రజా పాలన

## - ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని)


### అనుపల్లి లో రూ 41 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం.





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అభివృద్ధి... సంక్షేమం.... ప్రజాపాలనతో ప్రజల మన్ననలు పొందిన మంచి ప్రభుత్వమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. సోమవారం మండలంలోని అనుపల్లె పంచాయతీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గం ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నానని పేర్కొన్నారు. అనుపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిలో సుమారు 28 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు, గోకులాపురం గ్రామంలో 13 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.... చేతల ప్రభుత్వం అని మరో సారి నిరూపించుకుందని తెలిపారు. అనుపల్లి టిడిపి యూనిట్ కో.. ఇంచార్జ్ బండి విజయ్ కుమార్ రెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడు బండి త్రియాంష్ రెడ్డి మొదట జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని "భారీ కేక్ కటింగ్" చేసి, చిన్నారి బండి త్రియాంష్ రెడ్డికి ఆశీర్వాదాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు, టిడిపి అధ్యక్షులు మేకల తిరుమల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చేకూరు జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీలు డి. బిందు మాధవి, టి కేశవుల నాయుడు, ఎంపీడీవో బి పులి రాంసింగ్, మండల విద్యాశాఖ అధికారులు వి మార్కండేయ నాయుడు, జయవేలు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ భాష, స్థానిక టిడిపి నాయకులు ఆకా దేవరాజులు, గుర్రం దేవరాజుల రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, చిట్టిబాబు, యారం జోహార్ రాయల్, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రకాష్, వెంకటేష్ రెడ్డి, గుణసుందరి, బి రమణారెడ్డి, జగదీష్ రాయల్, బీగాల అరుణ, సంజీవ హరి, జనార్దన్ నాయుడు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గూడూరులో వైభవంగా ముగిసిన స్కేటింగ్ సమ్మర్ క్యాంప్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపం నందు గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న "స్కేటింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంప్-2026'' ఆదివారం సాయంత్రంతో అత్యంత వైభవంగా ముగిసింది. క్యాంప్ ఆర్గనైజర్ కమ్ కోచ్ విజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగింపు వేడుకలకు గూడూరు ఎమ్మెల్యే సతీమణి పాశం సంధ్యారాణి, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, మరియు లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పాశం సంధ్యారాణి మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృథా చేయకుండా స్కేటింగ్ నేర్చుకోవడం అభినందనీయమని, ఇది వారిలో క్రమశిక్షణను, పట్టుదలను పెంచుతుందని అన్నారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో పిల్లలకు శారీరక శ్రమ అవసరమని, స్కేటింగ్ వల్ల మానసిక ఉల్లాసం, ఏకాగ్రత లభిస్తాయన్నారు. మరో అతిథి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కోచ్ చొరవతో 50 మందికి పైగా పిల్లలు విజయవంతంగా శిక్షణ పొందారని హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా సర్టిఫికెట్ల పంపిణీ: శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేశారు. క్యాంప్ కోచ్ విజిత్ మాట్లాడుతూ.. శిబిరానికి క్రీడా పరికరాలు, పౌష్టికాహారం (చిక్కీలు) అందించి ప్రోత్సహించిన శాప్ ఛైర్మన్ రవి నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# సైదాపురం మండల సమస్యలపై అధికారులకు జనసేన పార్టీ వినతి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలోని పలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి పనులను పరిష్కరించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయ ఏఓ మురళీధర్‌కు గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలో మూతపడిన మైనింగ్ క్వారీ గుంటల వద్ద మనుషులకు, పశువులకు ప్రమాదాలు జరగకుండా ఇనుప ఫెన్సింగ్ కంచె ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కలిచేడులోని చెర్లో గిరిజన కాలనీ వాసులు మరణాల సమయంలో శ్మశాన వాటికకు వెళ్లడానికి తెలుగుగంగ మేజర్ కాలువ దాటలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా తెలుగుగంగ అధికారులను ఆదేశించాలని కోరారు. వీటితో పాటు కలిచేడులోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని టీటీడీ నిధులతో నిర్మించేలా దేవాదాయ శాఖకు సిఫార్సు చేయాలని,ఇటీవల అంకమ్మ మాను గుడి నుండి టైలర్ జిలానీ ఇంటి వరకు నిర్మించిన సిసి రోడ్డును పంచాయతీ రాజ్ శాఖ ఏఈ చేత కొలతలు వేయించి రికార్డు చేయించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్, షేక్ షరీఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# గూడూరు ప్రజల కోరిక మేరకు గూడూరు నెల్లూరు జిల్లాలో కలిపారు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు ప్రజల కోరిక నెల్లూరు జిల్లాలో కలవడం అధికారికంగా జిల్లా మార్పు జరిగిందని దీనికి ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని రాబోయే రోజుల్లో బూత్ లెవెల్ స్థాయిలో కూడా బిజెపి పార్టీని పటిష్టం చేయాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు వెలగపల్లి వరప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో బిజెపి నియోజకవర్గ క్రియాశీలక కార్యకర్తల సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నాయకులు వెలగపల్లి వరప్రసాద్ విచ్చేసి మాట్లాడుతూ వైసిపి పార్టీలో నిబద్ధతగా పనిచేశామని అనేకమంది దళితులకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు మరల అవకాశం ఇవ్వకుండా అవమానపరిచారని గుర్తు చేశారు గూడూరు ప్రజల ఆకాంక్ష నెల్లూరు జిల్లాలో కలవడం అని కూటమి ప్రభుత్వం జిల్లా మార్పు చేసిందని నేటి నుండి అధికారికంగా మారిందని తెలిపారు బిజెపి పార్టీ అవినీతి లేని పాలన దేశానికి అందిస్తుందని నియోజకవర్గ స్థాయిలో బిజెపి పార్టీని కార్యకర్తలు నాయకులు బలోపేతం చేయాలని సూచించారు ఈ సమావేశంలో సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బాలకృష్ణ నాయుడు, పనబాక కోటేశ్వరరావు, దయాకర్,ప్రకాష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# జె.వి.వి. ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్, వాకర్ పంపిణీ...

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనం నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పవన్ సాయి పుట్టినరోజు సందర్భంగా వారి తండ్రి సుబ్రహ్మణ్యం దాతృత్వం లో ఇద్దరు దివ్యాంగులకు వీల్ చైర్ మరియు వాకర్ బహుకరించడం జరిగింది. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మా కుమారుని పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి ఇంట్లో ఘనంగా జరుపుకోవడం కన్నా జనవిజ్ఞాన వేదిక వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు చూసి స్ఫూర్తి పొంది వారి ద్వారా ఇద్దరు దివ్యాంగులకి చేయూతగా నిలవాలని వీల్ చైర్, వాకర్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని సేవ చేసే అవకాశం మాకు కల్పించిన జే.వి.వి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జె.వి.వి. వారితో కలసి అనేక మంచి కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, పవన్ సాయి, చెంచునారాయణ, పురుషోత్తమ రావు, సుబ్బారావు, ప్రభాకర్, శ్రీనివాసాచారి, రజనీకాంత్, లవకుమార్, పసల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విదేశాల్లోనూ వాకాడు పేరు ప్రతిష్టలు

## - జర్మనీలో టీడీపీ కార్యక్రమాల్లో యువ ఇంజనీర్ కీలక పాత్ర



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

జర్మనీలోని మ్యూనిక్ నగరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ మహానాడు -- ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వాకాడు గ్రామానికి చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అన్నమేటి బాలసుబ్రమణ్యం క్రియాశీలకంగా వ్యవహరించి, ప్రధాన భాగస్వామిగా నిలిచి వాకాడు గ్రామ ప్రతిష్టను విదేశీ వేదికపై చాటారు. జర్మనీతో పాటు ఐర్లాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ దేశాల నుంచి వచ్చిన ప్రవాస తెలుగు ప్రజలు, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాలసుబ్రమణ్యం, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్, వాకాడు టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి గురించి కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీయులకు వివరించినట్లు తెలిసింది. జర్మనీలో టీడీపీ కార్యక్రమాల నిర్వహణలో బాలసుబ్రమణ్యం ఎప్పటికప్పుడు ప్రధాన పాత్ర పోషిస్తూ ఉంటారని ప్రవాస తెలుగు వర్గాలు పేర్కొన్నాయి. ఈ వేడుకల్లో ఆయన సతీమణి నవీన, కుమార్తె లాస్య ప్రియ, కుమారుడు విశ్వవత్ కార్తికేయ కూడా పాల్గొని వాకాడు గ్రామానికి మరింత గుర్తింపు తీసుకొచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఎన్టీఆర్ కుమారుడు నందమూరి రామకృష్ణ, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, గల్లా రామచంద్రరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్మనీ విభాగానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను గల్లా మాధవి ఆవిష్కరించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు."జై టీడీపీ","ఎన్టీఆర్ అమర్ రహే","జై చంద్రబాబు","జై లోకేష్" నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది. సభలో వక్తలు తెలుగుదేశం పార్టీ మహిళలకు 33 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే నిర్ణయాన్ని చారిత్రాత్మకమని అభివర్ణించారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి, రాజకీయ మార్పులు, ప్రవాసాంధ్రుల పాత్రపై పలు అంశాలు ప్రస్తావించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ ఆంధ్ర వంటకాలతో ప్రత్యేక విందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తం మీద, ఈ మినీ మహానాడు ప్రవాస తెలుగువారిని ఒక వేదికపైకి తీసుకువచ్చి, ఎన్టీఆర్ వారసత్వాన్ని స్మరించుకుంటూ తెలుగు సంస్కృతి, రాజకీయ చైతన్యాన్ని ప్రతిబింబించిన వేడుకగా నిలిచింది.

# తిప్పవరప్పాడు రైతు సేవా కేంద్రంలో అభియాన్ కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

తిప్పవరప్పాడు రైతు సేవాకేంద్రం లో ఇంటింటికి కేత్ బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు గూడూరు బి.గోపీనాయక్ హాజరై, రైతులు పంట మోతాదును అనుసరించి ఎరువులు వాడాలని , అతిగా యూరియా వాడితే కాన్సర్ బారిన పడతామని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి గూడూరు వి.రమేష్ మాట్లాడుతూ పెరుగుతున్న యూరియా వాడకాన్ని తగ్గించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఎరువుల విక్రయాలను 2.0 యాప్ ద్వారా జరపాలని సూచించిన కారణంగా ప్రతి డీలర్ 2.0 యాప్ ద్వారానే యూరియా, మరియు ణూరా ఎరువుల విక్రయాలు జరపాలని కావున దీనికి రైతుసోదరులు సహకరించి మోతాదు ను అనుసరించి ఎరువులు వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిని యన్.సునీత, ఉద్యాన సహాయకురాలు పూజిత మరియు రైతులు పాల్గొన్నారు..

# మామిడి రైతుల సమస్యలపై ప్రత్యేక చర్యలుచేపడుతున్నాము

### క్రిష్ణగిరి నందు మామిడి పంటకు ఎలాంటి ధర అందజేస్తున్నారు ఉద్యానవన, మార్కెటింగ్ టీం బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు అందజేయాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:క్రిష్ణగిరి నందు మామిడి పంటకు ఎలాంటి ధర అందజేస్తున్నారు ఉద్యానవన, మార్కెటింగ్ టీం బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, సోమవారం స్థానిక కలెక్టరేట్లోనే సమావేశ మందిరంలో ఉద్యానవన శాఖ అధికారులతో మార్కెటింగ్ శాఖ అధికారులతో తోతాపురి మామిడికి గిట్టు బాటు ధర అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి వచ్చిన వినతులు, సంఘాల డిమాండ్లు, ప్రజాప్రతినిధుల సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుని సాధ్యమైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు జిల్లాలో 31 జ్యూస్ ఫ్యాక్టరీలో ఉండగా అందులో 28 ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న గుజ్జు పరిశ్రమల్లో కేవలం 14 ఫ్యాక్టరీలు మాత్రమే తోతాపురి మామిడి కొనుగోళ్లు చేపడుతున్నాయి. మిగిలిన పరిశ్రమలు కొనుగోళ్లకు ముందుకు వచ్చే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గుజ్జు పరిశ్రమ వద్ద రైతులకు కిలోకు రూ. ధర పట్టిక ప్రదర్శించాలని ఆదేశించారు, ప్రతిరోజు ఎంత ధర రైతులకు చెల్లిస్తున్నారు నివేదికల రూపంలో నాకు అందజేయాలని ఆదేశించారు.ఫ్యాక్టరీ యాజమాన్యంతో సమావేశమై రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఫ్యాక్టరీల వద్దకు వచ్చే ట్రాక్టర్లు, లారీలను వచ్చిన క్రమంలో పంపుతున్నారని, లేదా పరిశీలించాలన్నారు, ఫ్యాక్టరీలపై మరింత నిఘా ఉండే విధంగా సంబంధిత ఎమ్మార్వోలకి ఆదేశాలు జారీ చేయుచున్నామని తెలిపారు, రేపటినుండి ఉద్యానవన శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు ఫ్యాక్టరీలలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని రైతులకు ఎలాంటి సమస్య రాకూడదని ఆదేశించారు.రైతులు నేరుగా ఫ్యాక్టరీలకు సరఫరా చేస్తే ప్రభుత్వం పర్యవేక్షణ ఉంటుందని,ర్యాంపుల దగ్గర అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. మామిడి పంట పండించిన రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి సమస్యను పరిష్కరించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, అధికార యంత్రాంగం కృష్ణ గిరిలో మామిడి పంటకు ఎలాంటి ధర చెల్లిస్తున్నారు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డిడి సతీష్, కోటేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ అధికారి పరమేశ్వరన్, ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి బహిరంగ సభను విజయవంతం చేయండి

### -కోలా ఆనంద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం ఉదయం 10.00 గంటలకు తిరుపతి సమీపంలోని దామినేడు నందు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీ వీ,ఎన్ మాధవ్ ముఖ్యఅతిథిలుగా హాజరుకానున్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలోను, రాష్ట్ర అభివృద్ధిలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తూ, రెండేండ్లు ప్రజారంజకమైన పాలన పూర్తయిన సందర్భంగా దామనేడులో "ఎన్డీయే కూటమి సంక్షేమ" భారీ బహిరంగ సభకు వేలాది సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు విజయవంతం చేయాలన్నారు. బీజేపీ నేత రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తెలిపారు.

# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల నుండి బంగారు ఆభరణాలు దొంగలించిన మహిళలు అరెస్ట్.!




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండల పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల బ్యాగుల నుండి బంగారు ఆభరణాలు దొంగిలిస్తున్న ముగ్గురు మహిళా నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.నిందితులు చిత్తూరు జిల్లాకు చెందిన జి.దివ్య (31), బి.రాధిక (38), బి.మేరీ (33)లుగా గుర్తించి, జూన్ 7వ తేదీ ఆదివారం సాయంత్రం శంఖంపల్లి ఫ్లైఓవర్ కింద ప్రత్యేక పోలీసు బృందం అదుపులోకి తీసుకుంది.నిందితుల వద్ద నుండి సుమారు రూ.3.5 లక్షల విలువైన, 32 గ్రాముల బరువు కలిగిన డైమండ్ గోల్డ్ నెక్లెస్ చైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ నిందితులు ఆర్టీసీ బస్సుల్లోని రద్దీని ఆసరాగా చేసుకుని, మహిళా ప్రయాణికులే లక్ష్యంగా వారి హ్యాండ్ బ్యాగుల నుండి విలువైన ఆభరణాలను అపహరిస్తున్నట్లు విచారణలో తేలింది.తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, పాకాల సీఐ టి.చిన్న గోవిందు పర్యవేక్షణలో ఎస్.ఐ లు తరుణ్, నాగ మంజులలతో కూడిన ప్రత్యేక బృందం ఈ కేసును ఛేదించింది.నిందితులను కోర్టు ముందు హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# బిజేపి జిల్లా అధ్యక్షుడు సామంచికి పుట్టిన రోజు శుభాకాంక్షలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా బిజేపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు పెద్ద ఎత్తున వెలువడ్డాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా సంయుక్త కార్యదర్శి గాదె మునిచంద్రా రెడ్డి, అడ్వకేట్ రమేష్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ సుబ్బరాయుడు తదితరులు సామంచిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మున్సిపాలిటీలోని అంగన్వాడీ కార్యకర్తలకు మొదటి బ్యాచ్ కి ఏఐ ఎనేబుల్డ్ ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్మెంట్ స్క్రీనింగ్ మీద ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్కే మహబూబి . పాల్గొన్నారు తర్వాత కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల సమగ్ర అభివృద్ధి కోసంగా దీన్ని డిజైన్ చేయడం జరిగింది. దీన్ని నవచేతన అనే యాప్ ద్వారా కార్యకర్తలు వాళ్లు నమోదు చేసుకున్న పిల్లలందరికీ స్క్రీనింగ్ చేయాల్సి ఉంది. అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా బిడ్డ ఎదుగుదల మొదటి రెండు సంవత్సరాల్లో 80 శాతం జరుగుతుంది. అదేవిధంగా 3 – 6 పిల్లలకు 90 శాతం అభివృద్ధి అనేది జరగడం జరుగుతుంది కాబట్టి దీన్ని అందరూ వినియోగించుకోవాలని వివరించడం జరిగింది తర్వాత సూపర్వైజర్ ఆర్ సుజనా ,స్వరూప రాణి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిల్లల అభివృద్ధిని 9 దశలలో గుర్తించడం జరుగుతుందని వివరించడం జరిగింది. అదేవిధంగా మంత్రి సందేశాన్ని కూడా వాళ్ళకి వివరించడం జరిగింది. యాప్ ఎలా వినియోగించుకోవాలతల్లుల అంటే వాళ్ల తల్లిదండ్రుల సమక్షంలోనే వారిని పరివేక్షించాలో వాళ్ళకి చెప్పారు. మనం తల్లులకి పిల్లలు అభివృద్ధి దశలు వయసు ప్రకారంగా జరుగుతున్నాయా లేదా అనేదాన్ని గురించే మేము పరివేక్షిస్తాము ఇది వ్యాధి నిర్ధారణ కాదని చెప్పి వాళ్ళను మోటివేట్ చేయాలి. అంగన్వాడీ కేంద్రంలోని ప్రతి బిడ్డను పరిశీలించి యాప్ నందు నమోదు చేయాలని అదే విధంగా డాక్టర్ రోహిత్ రెడ్డి అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ గారు డిజేబులిటీ అంటే 4 ఐ ం గురించి చెప్పడం జరిగింది. పుట్టుకతో వచ్చే వికలాంగత అదేవిధంగా రుగ్మతలు తర్వాత డెఫీషన్సీ విటమిన్ లోపం వల్ల వచ్చే వ్యాధులు వీటి గురించి కూడా సమగ్రంగా విపులంగా కార్యకర్తలకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంచెలంచెలుగా చిత్తూరు అభివృద్ధి

### - రోడ్ల అభివృద్ధితోనే నగరం అభివృద్ధి చెందుతుంది లి రూ.245 లక్షలతో గాంధీ రోడ్డు అభివృద్ధి
### - గాంధీ రోడ్డు ను ప్రారంభించిన కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు : చిత్తూరు నగరాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని, రోడ్లు అభివృద్ధి చెందితేనే నగరం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగర పరిధిలో రూ.245 లక్షలతో విస్తరించి, అభివృద్ధి చేసిన గాంధీ రోడ్డును కలెక్టర్, ఎమ్మెల్యే, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కొంగారెడ్డి పల్లి వద్ద రూ.61 లక్షలతో నూతనంగా నిర్మించిన డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో చిత్తూరు నగరంలో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. కట్టమంచి – సాంబయ్యకండిగా బైపాస్ రోడ్డును మరో నెలలో పూర్తిచేసి ప్రారంభిస్తామన్నారు. దర్గా సర్కిల్ నుండి ఇరువారం వరకు రోడ్డు పనులు పూర్తి చేస్తామని, కట్టమంచి నుంచి ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ అభివృద్ధి కోసం రూ.37 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. వచ్చే 9 నెలల్లో నగరంలోని ప్రధాన రోడ్లన్నింటిని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకారంతోనే చిత్తూరు అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. ఎన్నికల ముగిసిన తర్వాత సామాజిక మాధ్యమాల్లో చిత్తూరు రోడ్ల గురించి ఎక్కువగా సందేశాలు వచ్చాయని, 40–50 ఏళ్లుగా చిత్తూరులో రోడ్ల అభివృద్ధి ముందుకు పోలేదన్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రధాన రోడ్లు అన్నింటిని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకెళ్లాలని చెప్పారు. నగరంలో రోడ్ల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్క భవన యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, కలెక్టర్ గారి సహకారంతో నగరంలో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. సాంబయ్యకండిగా కట్టమంచి రోడ్డును, దర్గా సర్కిల్ నుంచి ఇరువారం రోడ్డు పనులు వేగంగా పూర్తి చేయిస్తామన్నారు. కట్టమంచి నుంచి ఎమ్మెస్సార్ వరకు నాలుగు వరుసల రోడ్డు అభివృద్ధి కోసం రూ. 37 కోట్ల మంజూరు అయిందన్నారు. ప్రజలు, స్థానిక నాయకుల సహకారంతో చిత్తూరును అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామని, ఎన్ని ఆటంకాలు ఎదురైనా నగరంలో రోడ్లను విస్తరించి అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఎన్నిక సమయంలో హామీ ఇచ్చిన విధంగా చిత్తూరును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో పనిచేసిన నగరపాలక అధికారులను, సహకరించిన ట్రాన్స్కో అధికారులను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ మేయర్ ఎస్ అముద, రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను వేగంగా, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా..నిర్ణీత గడువులోపు పరిష్కారించాలి..

### పీజీఆర్ఎస్ కు 241 అర్జీలు.. - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను వేగంగా, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా.. నిర్ణీత గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ అమలులో భాగంగా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ూ. రాజేంద్రన్ , కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలను వేగంగా అందించాలన్నారు. లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచే లక్ష్యంతో ప్రతి అర్జీని తప్పనిసరిగా గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అర్జీలు పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈరోజు నిర్వహించిన కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 241 వినతలు స్వీకరించారు. రెవెన్యూ మరియు సర్వే శాఖ 201, పంచాయతీ రాజ్ 03, పోలీస్ 4, డి ఆర్ డి ఏ 18, రూరల్ డెవలప్మెంట్ 03, సివిల్ సప్లైస్ -2, ఏపీ ఎస్ పీ డి సీ యల్ 04, వాటర్ రిసోర్స్ 01, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 01, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 04, డిఎం అండ్ హెచ్ ఓ -2, ఎండోమెంట్ -2, ఫిషరీష్ -1, ఏపీఎస్ఆర్టీసీ -1, డీఈవో -1, హార్టికల్చర్ -2, హౌసింగ్ -2 వెరసి మొత్తం 241 అర్జీలు వచ్చాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు , ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో ప్రతి బిఎల్ఎ కీలక పాత్ర పోషించాలి- మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిమిత్తం ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ సర్వేపై ప్రతి నాయకుడు, కార్యకర్త, బూత్ స్థాయి ఏజెంట్లు తప్పనిసరిగా అవగాహనా కలిగి ఉండాలని తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి, టిడిపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి లు అన్నారు. సోమవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో వేముల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కు పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బి ఎల్ ఎల బాధ్యతలపై కార్యకర్తలకు అవగాహన కల్పించి పార్టీ బలోపేతం చేయడానికి అందరం కలిసి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గ పరిధిలోని బూత్ లకు సంబంధించి జూన్ 15 నుంచి జూలై 15 వరకు చేపట్టనున్న ఈ ప్రక్రియలో అర్హులైన ఓటర్లను నమోదు చేసి, ప్రతి ఓటరుతో ఫారం–2 సక్రమంగా పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల మండల ఇంచార్జ్ బ్రహ్మయ్య,శ్రీనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి ,భాస్కర్ రెడ్డి ఓబుల్ రెడ్డి యాదవ్ ,రమణారెడ్డి, నాగ భూషణ్ రెడ్డి ,కస్తూరి రామన్న (ఏసు) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంధులకు అన్నదానం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణము కచేరీ రోడ్డు గీత మందిరం సమీపంలో ఉన్న శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమంలో అర్బన్ సీఐ శ్రీరామ్ జన్మది నాన్ని పురస్కరించుకొని సోమవారం అనంత పురం జిల్లా నివాసి తరిమల బాగ్యలక్ష్మి , వెంకటేశ్ మిత్ర బృందం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి సీఐ శ్రీరామ్ హాజరై ఆయన జన్మదిన కేకును కట్ చేసి వారికి పంపిణీ చేసి, అనంతరం అన్నాన్ని వారికి వడ్డించారు. ఈ సందర్భంగా వారు సీఐ శ్రీరామ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాల ని దేవుని ప్రార్థన చేసి ఆశీర్వ దించారు . ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మానవుని సేవ యే మాధవుని సేవ అన్నారు. ప్రతి ఒక్కరూ చేతనైనా సహాయము చేయాలి అని తెలిపా రు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీను,భాష, ఆశ్రమం నిర్వాహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు.

# కల్తీ పాల బాధిత చిన్నారులకు వైద్యం కొనసాగించాలి

### -: మాజీ ఎంపీ మార్గాని భరత్

ప్రజాభూమి ప్రతినిధి,రాజమహేంద్రవరం:

కల్తీ పాల ఘటనలో ఆస్పత్రి పాలైన ఇద్దరు చిన్నారులు కోలుకునే వరకు వైద్యం కొనసాగించాలని, వైయస్సార్సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో ఆయన బాధిత కుటుంబాలతో కలిసి మీడియాతో మాట్లాడారు. చిన్నారులను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తామని, అక్కడే ఉంచితే వారి వైద్య ఖర్చులు ఆ కుటుంబాలే భరించాలని ఆస్పత్రి యాజమాన్యం ఒత్తిడి చేయడం దారుణమని మాజీ ఎంపీ మండిపడ్డారు. పాల కల్తీకి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, ఘటన జరిగినప్పుడు వారు కోలుకునే వరకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందిస్తుందని కలెక్టర్, మంత్రులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ మేరకు చిన్నారులకు వైద్యం కొనసాగించడంతో పాటు, గతంలో వారు చేసిన ఖర్చులను కూడా బాధిత కుటుంబాలకు రీయింబర్స్ చేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ తేల్చి చెప్పారు.ప్రెస్‌మీట్‌లో మార్గాని భరత్ ఇంకా ఏం మాట్లాడారంటే..:

అవసరమైతే న్యాయపోరాటం: బాధితులు పేద వారే కదా, వాళ్లేం చేస్తారులే అనే ధీమాతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. వారి కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వైయస్సార్సీపీ వారి పక్షాన నిలబడి పోరాడుతుంది. ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధితుల తరపున న్యాయస్థానాలను ఆశ్రయించి పోరాడుతాం.

ఇప్పటికీ కారణాలు వెల్లడించలేదు: కల్తీ పాల కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఇప్పటివరకు 16 మంది చనిపోయారు. ఈ ఘటన జరిగి 4 నెలలు గడిచినా పాలలో ఏం కలిసిందని ఇంతవరకు ప్రభుత్వం ప్రకటించలేదు. ప్రభుత్వ వైద్య విభాగం, పోలీసులు కూడా 16 మంది మరణాలకు కారణం చెప్పడం లేదు. ఇంతమంది చనిపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మృతుల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదు సరికదా.. ఈ దుర్ఘటనపై కనీసం రివ్యూ కూడా చేయలేదు.

ఆస్పత్రి ఒత్తిడి చేయడం సరి కాదు: నెలల చిన్నారి రుహానియా 4 నెలలుగా మృత్యువుతో పోరాడుతోంది. రెయిన్‌బో ఆస్పత్రి సిబ్బంది ఇప్పుడు పాపను ఇంటికి తీసుకెళ్లాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒకవేళ తీసుకెళ్లనట్టయితే రేపటి నుంచి చేసే వైద్య ఖర్చుల భారం భరించాల్సి ఉంటుందని బెదిరిస్తున్నారు. ఈ ఘటన జరిగినప్పుడు వైద్యానికయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్, మంత్రులు హామీ ఇచ్చారు. కానీ తీరా చూస్తే ఆస్పత్రి సిబ్బంది మాత్రం డిశ్చార్జి చేస్తామని చిన్నారి తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు.ఇప్పటికే ఈ పాప వైద్యం కోసం తల్లిదండ్రులు దాదాపు రూ.4 లక్షల వరకు ఖర్చు చేశారు. ఆ పేద కుటుంబానికి డబ్బులు వెచ్చించే స్థోమత లేదు. వీరితోపాటు మరో రెండేళ్ల బాబు రిత్విక్‌ని కూడా తీసుకెళ్లాలని ఆస్పత్రి సిబ్బంది వేధిస్తున్నారు. ప్రభుత్వం ఇకపై వారికయ్యే వైద్య ఖర్చులు భరించదని చెబుతున్నారు. బాధితులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని కలిసినా నాకు సంబంధం లేదు, కలెక్టర్‌ని కలవాలని చెప్పి తప్పించుకుంటున్నాడు. దీంతో కూటమి ప్రభుత్వంలో న్యాయం జరగదని వారికి అర్థమై చేసేదేమీ లేక న్యాయం కోసం నన్ను ఆశ్రయించారు.

తక్షణమే ప్రభుత్వం స్పందించాలి: తక్షణం చిన్నారులిద్దరికీ ప్రభుత్వం వైద్యం కొనసాగించాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే కల్తీ పాలు తాగి 16 మంది చనిపోయారు. ఇద్దరు చిన్నారులు నాలుగు నెలలుగా మృత్యువుతో పోరాడుతున్నారు.

# ఓటర్ల జాబితా పకడ్బందీకి వాకాడులో బీఎల్‌ఓల శిక్షణ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి,వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం మరియు ఓటర్ల మ్యాపింగ్‌పై బీఎల్‌ఓలకు శిక్షణ, సమీక్ష సమావేశం నిర్వహించా రు.ఈ సమావేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకోవా ల్సిన చర్యలపై అధికారుల నుంచి మార్గదర్శకాలు అందించారు. ముఖ్యంగా ఓటర్ల నమోదు,తొలగింపులు, మార్పు లు,ఇంటింటి పరిశీలన, ఓటర్ల వివరాల మ్యాపింగ్ వంటి అంశాలపై బీఎల్‌ఓలకు అవగాహన కల్పిం చారు. ప్రతిబూత్ పరిధిలో అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులు బీఎల్‌ఓలకు ఆదేశించారు. సమావేశంలో పలువురు సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఏఐబీఈ--21 పరీక్షకు హాజరైన పులివర్తి సుధారెడ్డి..!

### చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు..



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్–-21 ( ఏఐబిఇ--21) పరీక్షకు హాజరయ్యారు. చంద్రగిరి మండల పరిధిలోని కెఎంఎం కళాశాల పరీక్షా కేంద్రంలో ఆమె ఈ పరీక్షను రాశారు.న్యాయ విద్య (ఎల్ఎల్‌బీ) పూర్తి చేసిన అభ్యర్థులు దేశంలో న్యాయవాద వృత్తిని కొనసాగించాలంటే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ( బి సి ఐ ) నిర్వహించే ఈ 'ఏఐబీఈ' పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం తప్పనిసరి. ఈ పరీక్షలో క్వాలిఫై అయిన అభ్యర్థులకు 'సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్' ( సి ఓ పి ) జారీ చేయబడుతుంది. దీని ద్వారా దేశంలోని ఏ కోర్టులోనైనా కేసులను వాదించే అధికారిక అర్హత లభిస్తుంది.పరీక్ష రాసిన అనంతరం పులివర్తి సుధారెడ్డి మీడియాతో మాట్లాడారు. న్యాయ రంగంపై ఉన్న ప్రత్యేక ఆసక్తితోనే తాను చట్టాలపై పట్టు సాధించి, ఈ పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. విద్య నేర్చుకోవాలనే తపన, ఆసక్తి ఉంటే వయస్సుతో సంబంధం లేదని, ఏ రంగంలోనైనా అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు చట్టపరమైన సేవలు అందిస్తూ, సమాజంలో న్యాయం చేకూర్చే ప్రక్రియలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతోనే తాను ఈ పరీక్ష రాశానని వెల్లడించారు. మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా.. విద్య, ఉద్యోగం, న్యాయ, వైద్య, రాజకీయ, వ్యాపార తదితర అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఈ సందర్భంగా సుధారెడ్డి పిలుపునిచ్చారు. మహిళా సాధికారతకు చదువే బలమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు అభ్యసించి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. నేటి యువతులు తమ ప్రతిభను గుర్తించి సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమాజంలో హక్కుల పరిరక్షణకు, సమానత్వానికి న్యాయ పరిజ్ఞానం ఎంతగానో దోహదపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే సతీమణి, ప్రజా ప్రతినిధిగా ఎంతో బిజీగా ఉంటూనే.. పట్టుదలతో న్యాయ పరీక్షకు హాజరైన పులివర్తి సుధారెడ్డిని పలువురు ప్రముఖులు, కూటమి నేతలు మరియు నాయకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెల రోజులుగా వెలగని వీధి దీపాలు..

### పంచాయతీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలంటున్న కొన్నెంబట్టు ప్రజలు

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.

సూళ్లూరుపేట మండల పరిధిలోని కొన్నెంబట్టు గ్రామంలో నెల రోజులుగా వీధి విద్యుత్ దీపాలు పనిచేయకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో గ్రామమంతా చీకటిమయం కావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.వీధి లైట్లు పనిచేయడం లేదని పలుమార్లు పంచాయతీ సెక్రటరీకి తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు పరిష్కారం కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.చీకటి కారణంగా రాత్రి సమయంలో గ్రామంలో సంచరించడం కష్టంగా మారిందని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు. విషపురుగులు, పాముల భయం కూడా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ దృష్టికి సమస్యను మీడియా ద్వారా ఎమ్మెల్యే తెలియజేయాలని, వెంటనే స్పందించి వీధి విద్యుత్ దీపాలను మరమ్మతు చేయించి గ్రామానికి వెలుగులు తీసుకురావాలని కోరారు. "నెల రోజులుగా చీకట్లోనే జీవిస్తున్నాం. అధికారులు వెంటనే స్పందించి వీధి లైట్లను బాగు చేయాలి" అని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని, సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.



# ప్రజాభూమి

జనరల్

మంగళవారం, జూన్ 09, 2026




# కూటమి పాలనలో ఖాకీల కన్నీళ్లు.. బందరు పోర్టు క్రయవిక్రయాలు

## చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం

అమరావతి/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల తరహాలోనే పోలీసు వ్యవస్థను కూడా పూర్తిగా మోసం చేసిందని వైయస్సార్సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీస్ కానిస్టేబుళ్ల సమస్యలు, బందరు పోర్టు అమ్మకం వ్యవహారం మరియు చంద్రబాబు కుల పక్షపాతంపై నిప్పులు చెరిగారు.కానిస్టేబుళ్లను నిలు వునా ముంచిన బాబు ప్రభుత్వంకూటమి ప్రభుత్వం పోలీసుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, వారిని తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని పేర్ని నాని మండిపడ్డారు.సరెండర్ లీవుల ఎగనా మం రాష్ట్రంలో పనిచేస్తున్న కానిస్టే బుళ్లకు ఇవాల్టికీ 6 సరెండర్ లీవులు బకాయి పెట్టారు. సరెండర్ లీవ్ లను కూడా వన్ బై టు టీ తరహాలో హాఫ్ చేసిన ఘనత చంద్రబాబుదే. గత నవంబరులో ఇవ్వాల్సిన డబ్బులను ఎగ్గొట్టి, జనవరిలో చెల్లించి కాలయాపన చేశారు.

**వేల రూపాయల టీఏ బాకీ:** లా అండ్ ఆర్డర్ లో పనిచేసే పోలీసులకు టీఏ కింద ఏకంగా రూ. 72 వేలు, ఏపీఎస్పీ, ఏఆర్ రిజర్వు కానిస్టేబుళ్లకు ఏడాదికి రూ. 36 వేల చొప్పున ప్రభుత్వం బాకీ పడింది.

**హామీలన్నీ తుంగలోకి:** పెళ్లి రోజు, భార్య పుట్టిన రోజుకు సెలవులు ఇస్తామన్న హామీ ఏమైంది? పోలీసులకు 'వర్క్ ఫ్రమ్ హోమ్', ఏపీ ఎస్పీ కానిస్టే బుళ్లకు శని, ఆదివారాలు సెలవులు ఇస్తామని చెప్పి ఘోరంగా మోసం చేశారు.

**బానిస చాకిరి (ఆర్డర్లీ వ్యవస్థ):** బ్రిటిష్ కాలం నాటి 'ఆర్డర్లీ' వ్యవస్థ పేరుతో కానిస్టేబుళ్లతో వెట్టిచాకిరి చేయిస్తున్నారు. రిటైర్ అయిపోయిన ఐపీఎస్ అధికారుల ఇళ్లల్లో కూడా కానిస్టేబుళ్లతో బానిస చాకిరి చేయిస్తుండటం దారుణం."నేను కానిస్టేబుల్ కొడుకునని చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు పోలీసులను పట్టించు కోరా? హోంమంత్రి వంగలపూడి అనితకు పోలీసుల సంక్షేమం గురించి అస్సలు పట్టింపు లేదు.పేర్ని నాని ఆగ్రహంపోలీసులపై డ్రంక్ అండ్ డ్రైవ్ టార్గెట్ల ఒత్తిడిమద్యం తాగించడమే కాకుండా, పోలీసులను బ్రాందీ షాపుల చుట్టూ తిరిగేలా చంద్రబాబు చేస్తున్నారని నాని ఆరోపిం చారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజుకు కనీసం 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. టార్గెట్ రీచ్ కాకపోతే పోలీసులను వీఆర్ (VR) కు పంపుతామని ఉన్నతా ధి కారులు బెదిరిస్తున్నారు.కొందరు డీఎస్పీ, ఎస్పీ, సీఐలు మాత్రమే ప్రభుత్వ మెప్పు కోసం తప్పుడు కేసులు పెడుతు న్నారని ఆయన హెచ్చరించారు.బందరు పోర్టు చంద్రబాబు ఖర్జూరాపు నాయుడి ఆస్తి కాదుమచిలీపట్నం (బందరు) పోర్టును తెలంగాణకు విక్రయించేం దుకు తెరవెనుక పెద్ద కుట్ర జరుగుతోం దని పేర్ని నాని సంచలన ఆరోపణలు చేశారు.



**చీకటి ఒప్పందాలు:** చీకట్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో బందరు పోర్ట్ అమ్మకంపై చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారు.

**ఆంధ్రుల హక్కు:** బందరు పోర్టు ఖర్జూరాపు నాయుడు సొంత ఆస్తి కాదు.. అది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆస్తి. దానిని తెలంగాణకు అమ్మడానికి చంద్రబాబు నాయుడు ఎవరు? అని ప్రశ్నించారు.

రాజ్యసభ సీట్లలో 'సేమ్ కాస్ట్' (సొంత కులం) రాజకీయంచంద్రబాబు నాయుడు సామాజిక న్యాయాన్ని పూర్తిగా అపహాస్యం చేశారని పేర్ని నాని విమర్శించారు.రాజ్యసభ స్థానాల్లో రెండు సీట్లను 'ఎస్సీ'ల కు అంటే.. తన 'సేమ్ కాస్ట్' (సొంత కులం) వారికే చంద్రబాబు ఇచ్చుకున్నారని ఎద్దేవా చేశారు.**డిమాండ్:** ఆర్డర్లీ వ్యవస్థను తక్షణమే రద్దు చేసి, పోలీసులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, బకాయిలను వెంటనే చెల్లించాలని వైయస్సార్సీపీ తరపున పేర్ని నాని డిమాండ్ చేశారు.

# తాళ్లపాలెం కెనరా బ్యాంక్‌లో ఖాతాదారుల ఆగ్రహం

**గంటల తరబడి క్యూలో ఉంచి... చివర్లో రేపు రండి అంటారా?**

**సిబ్బంది కొరతతో ప్రజల తిప్పలు.. ఎదురు తిరిగిన బాధితులు**

**డ్యూటీలో ఉన్నామంటూ ఖాతాదారులకే బ్యాంక్ స్టాఫ్ హెచ్చరికలు.**



**ఆర్బీఐ (RBI) రూల్స్ ఏం చెప్తున్నాయి? అధికారులు ఏం చేస్తున్నారు?**

మచిలీపట్నం/ప్రజాభూమి రూరల్

కృష్ణాజిల్లా మచిలీపట్నం నార్త్ మండలం పరిధిలోని తాళ్లపాలెం పంచాయతీలో అతిపెద్ద గ్రామీణ బ్యాంక్‌గా సేవలందిస్తున్న కెనరా బ్యాంక్ శాఖలో ఖాతాదారుల సహనం నశించింది. చిలకలపూడి గేటు దాటిన దగ్గర నుండి చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ ఈ ఒక్క బ్యాంకే దిక్కు కావడంతో ఇక్కడ నిత్యం తీవ్ర రద్దీ నెలకొంటుంది. అయితే, అందుకు తగ్గట్టుగా సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఖాతాదారులు నరకం చూస్తున్నారు.గత కొన్ని రోజులుగా పాస్ బుక్స్ ప్రింటింగ్ దగ్గర నుండి ప్రతీ చిన్న పనికి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నిన్న (సోమవారం) బ్యాంక్ లోపల తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.

క్యూలో ఉండగానే కౌంటర్ బంద్.. తిరగబడ్డ జనంమధ్యాహ్నం నుండి పెద్ద ఎత్తున ఖాతాదారులు డబ్బులు డిపాజిట్ చేయడానికి, డ్రా చేయడానికి క్యూ లైన్లలో నిలబడ్డారు. తీరా సాయంత్రం 4 గంటలు కాగానే, లైన్లలో ప్రజలు ఉన్నారనే విచక్షణ కూడా లేకుండా టైమ్ అయిపోయింది.. ఇక క్యాష్ లావాదేవీలు జరగవు.. రేపు రండి అంటూ సిబ్బంది చేతులెత్తేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఖాతాదారులు బ్యాంక్ అధికారులపై తిరగబడ్డారు. గంటల తరబడి లైన్లలో నిలబెట్టే ముందే టైమ్ అయిపోతుందని చెప్తే ఇళ్లకు వెళ్ళిపోయేవాళ్ళం కదా సమయమంతా వృథా చేసి ఇప్పుడు వెళ్ళిపొమ్మంటే ఎలా?అని గట్టిగా నిలదీశారు. దీనికి బ్యాంక్ సిబ్బంది సానుకూలంగా సమాధానం చెప్పాల్సింది పోయి.. మేము డ్యూటీలో ఉన్నాం, మా జోలికి వస్తే మీకే ఇబ్బంది అవుతుంది అంటూ ఖాతాదారులనే రివర్స్‌లో హెచ్చరించడం అక్కడి వారిని మరింత రగిలించింది. లోపల చిన్నపాటి గొడవ జరిగి, తోపులాట జరిగే పరిస్థితి వచ్చింది.అసలు ఆర్బీఐ (RBI) రూల్స్ ఏం చెప్తున్నాయి?బ్యాంక్ సిబ్బంది తామేదో సర్వాధికారులైనట్లు ప్రవర్తిస్తున్నారు కానీ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) నిబంధనల ప్రకారం కస్టమర్ల పట్ల ఇలా ప్రవర్తించడం చట్టవిరుద్ధం.పనివేళలు ముగిసినా సేవలు అందించాలి ఆర్బీఐ కస్టమర్ సర్వీస్ నిబంధనల ప్రకారం.. బ్యాంక్ లావాదేవీల సమయం (ఉదాహరణకు సాయంత్రం 4 గంటలు) ముగిసే సమయానికి ఎవరైతే బ్యాంక్ ప్రాంగణంలో/క్యూ లైన్లో ఉంటారో, వారందరికీ టోకెన్లు ఇచ్చి, ఆ రోజు లావాదేవీలు పూర్తయ్యే వరకు బ్యాంక్ సేవలు అందించాలి. టైమ్ అయిపోయిందని లైన్లో ఉన్నవారిని పంపించడానికి వీల్లేదు.కౌంటర్ల నిర్వహణ రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలి.

కేవలం సిబ్బంది కొరత నెపంతో కస్టమర్లను ఇబ్బంది పెట్టకూడదు.అదనపు క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేయని కెనరా బ్యాంక్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులుకెనరా బ్యాంకులో అదనపు క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేయాలంటూ గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారుల నుండి వందల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నప్పటికీ, బ్యాంక్ సి బ్బంది కనీస చర్యలు తీసుకోకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి నిలువెత్తు నిదర్శ నంగా నిలు స్తోంది. గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడలేక వృద్ధులు, మహిళలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు.ఈ విషయమై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు... సమస్యలపై ఎప్పుడు స్పందిస్తారు? నిత్యం ఇబ్బందులు పడుతున్న మాకు ఏం సమాధానం చెబుతారు? అదనపు కౌంటర్లు ఎప్పుడు ఏర్పాటు చేస్తారు? అంటూ నేరుగా అధికారులనే నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే అదనపు క్యాష్ కౌంటర్లను ఏర్పాటు చేసి ఖాతాదారుల ఇక్కట్లను తొలగించాలని ఖాతాదారులు కోరుకుంటున్నారు .

కస్టమర్ల పట్ల మర్యాద డ్యూటీలో ఉన్నామనే నెపంతో ఖాతాదారులను భయభ్రాంతు లకు గురిచేసే హక్కు ఏ బ్యాంక్ ఉద్యోగికీ లేదు.ఉన్నతాధికారులు స్పందించాలి తాళ్లపాలెం కెనరా బ్యాంక్ పరిధిలోని వేలాది మంది గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, బ్యాంక్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి. ఇక్కడ అదనపు స్టాఫ్‌ను నియమిం చడంతో పాటు, ఖాతాదారులతో దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఆర్బీఐ రూల్స్ ప్రకారం పనివేళల చివరి నిమిషం వరకు క్యూలో ఉన్న ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా చూడాలని ప్రజానీకం డిమాండ్ చేస్తోంది.

# అందరికీ మంచి జరగాలని దుర్గమ్మను ప్రార్థించాను

## -సానా సతీష్ బాబు

విజయవాడ ప్రజా భూమి ప్రతినిధి

రాజ్యసభ సభ్యులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ACA) కార్యదర్శి సానా సతీష్ బాబు రెండవ సారి రాజ్యసభకు ఎంపికైన సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మవారిని ఆయన తన భార్య మరియు కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానం విజయవంతం కావాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగేందుకు దుర్గమ్మ ఆశీస్సులు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.దర్శనం అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించగా, అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసా దాలు మరియు చిత్రపటాన్ని ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ వారి చేతుల మీదుగా అందజేశారు.





# రాజకీయాలంటే నవ్వులాట కాదు..

## నానిపై టీడీపీ జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి ఫైర్

**కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విమర్శలకు ఘాటు కౌంటర్**

**రాజకీయ సన్యాసం అంటే ఊరూరా తిరిగి సొల్లు చెప్పడం కాదు**

**సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం పేరిట ప్రజలను ముంచింది వైసీపీనే..**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాజకీయాలంటే మాజీ మంత్రి పేర్ని నానికి నవ్వులాటగా మారిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై పేర్ని నాని చేస్తున్న విమర్శలను తనదైన శైలిలో తిప్పికొట్టారు.అబద్ధాల నాయుడు పేర్ని నానిప్రతి రోజూ మీడియా ముందుకు వచ్చి అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించడం పేర్ని నానికి అలవాటుగా మారిందని, అందుకే ప్రజలు ఆయనకు 'అబద్ధాల నాయుడు' అనే బిరుదు ఇచ్చారని గురుమూర్తి ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఇచ్చిన 11 స్థానాల తీర్పే వారి అబద్ధాల రాజకీయాలకు చెంపపెట్టని గుర్తు చేశారు. రాజకీయ సన్యాసం తీసుకున్నానని చెప్పిన నాని.. ఊరూరా తిరుగుతూ సొల్లు మాటలతో కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని ధ్వజమెత్తారు.వైసీపీ పాలనంతా మోసాల మయం:గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని గురుమూర్తి ఈ సందర్భంగా ఎండగట్టారు:ఉద్యోగులకు దగా: వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి ప్రభుత్వ ఉద్యోగులను ఘోరంగా మోసం చేశారు. చివరికి నెలాఖరుకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని తెచ్చారు. మద్యం మాఫియా: సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని చెప్పి, 'జే బ్రాండ్ల' పేరిట నాసిరకం మద్యం అమ్మి మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడారు. 30 వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లు తెంపిన పాపం జగన్‌దే.భయానక పాలన: తాడేపల్లి ప్యాలెస్‌కే పరిమితమై, పక్కనే ఉన్న అమరావతికి కూడా పరదాల చాటున వెళ్లిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిది."మెగా డీఎస్సీ ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 16,347 ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుడితే.. దానిని దగా డీఎస్సీ అనడం సిగ్గుచేటు. ఐదేళ్లలో వైసీపీ ఎన్ని ఉద్యోగాలిచ్చిందో సమాధానం చెప్పాలి."– వీరంకి వెంకట గురుమూర్తిచంద్రబాబు హయాంలోనే విద్యా, పారిశ్రామికాభివృద్ధి:నాడు చంద్రబాబు నాయుడు 12 సార్లు డీఎస్సీ నిర్వహించి 1.96 లక్షల మందికి ఉద్యోగాలిచ్చారని గురుమూర్తి గుర్తు చేశారు. కిలోమీటరుకో ప్రాథమిక పాఠశాల నుంచి జిల్లాకో మెడికల్ కాలేజీ వరకు విద్యా వ్యవస్థను బలోపేతం చేసింది టీడీపీయేనన్నారు. 'అంబేద్కర్ విదేశీ విద్యా నిధి' ద్వారా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను విదేశాలకు పంపిన ఘనత చంద్రబాబుది కాదా అని ప్రశ్నించారు. జగన్ రాగానే ఆ పథకాన్ని అటకెక్కించారని విమర్శించారు. కియా, అమరరాజా వంటి దిగ్గజ పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టి నిరుద్యోగుల పొట్టకొట్టారని మండిపడ్డారు.ఇప్పటికైనా పేర్ని నాని, వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని గురుమూర్తి హెచ్చరించారు.ఈ సమావేశంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కోస్తా మురళి, కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ వేము కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో డెడికేటెడ్ కమిషన్ పర్యటన



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుక బడిన తరగతుల (బీసీ) సామాజిక వర్గాలకు చెందిన వారికి స్థానిక సంస్థల్లో రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాలపై సమకాలీన, కఠిన మైన అనుభావిక విచారణ (Empirical Enquiry) నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ (Dedi cated Commission) ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌కు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కమిషన్ ఉమ్మడి కృష్ణా జిల్లాలో జూన్ 10వ తేదీన పర్యటించనుంది.ఈ సందర్భంగా చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజా సంఘాలు, మేధావులు మరియు ఇతర సంబంధిత వర్గాల నుండి అభిప్రాయాలు, వ్యక్తిగత సూచనలు, వినతిపత్రాలను స్వీకరించనున్నారు. సమావేశ వివరాలు:తేదీ: 10.06.2026 (బుధవారం)సమయం: ఉదయం 11:00 గంటలకు వేదిక: PGRS సమావేశ మందిరము, కలెక్టరేట్ ప్రాంగణం, కృష్ణా జిల్లా, మచిలీపట్నం.ముఖ్య గమనిక (సమయం మార్పు):ఇంతకుముందు ఇచ్చిన పత్రికా ప్రకట నలో సమయం ఉదయం 10:00 గంటలుగా తెలపడం జరిగింది. కానీ, అనివార్య కారణాల వల్ల ఆ సమయాన్ని ఉదయం 11:00 గంటలకు మార్చడమైనది.కావున, ఉమ్మడి కృష్ణాజిల్లా పరి ధిలోని అన్ని సంబంధిత వర్గాల వారు, స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రాజకీయ ప్రాతి నిధ్యం, రిజర్వేషన్ల ప్రభావం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు మరియు ఇతర అంశాలపై ఆసక్తి గల వ్య క్తులు, సంస్థలు మరియు సంఘాల వారు తమ లిఖితపూర్వక అభిప్రాయా లను చైర్మన్ రాజీవ్ రంజ న్ మిశ్రాకు నేరుగా సమర్పించవచ్చు.సమయం మార్పును గమనించి సంబంధిత వర్గాల ప్రజలం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు.

# పరిశోధనలకు పురిటిగడ్డ వైజెఆర్ డిఎమ్ఎస గ్రంథాలయం



మెహరాజ్ బేగం షేక్
( ఎం.ఏ; ఎం.ఎస్.సి;M.Li.Sc; PGDLAN; PGDCA; (Ph.D))
లైబ్రరీ హెడ్ (విభాగాధిపతి)
10 సంవత్సరాలు స్కూల్ ప్రిన్సిపాల్,
26 సంవత్సరాలు గ్రంథాలయ అధిపతిగా ఎక్స్‌పీరియన్స్

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

విద్యార్థుల మేధోవికాసానికి, సృజనాత్మక ఆలోచ నలకు కేంద్ర బిందువు విద్యార్థుల జ్ఞానార్జనకు, పరిశోధనలకు మరియు సృజనాత్మక ఆలోచన లకు కేంద్ర బిందువుగా ఉండే అద్భుతమైన గ్రంథాలయ వసతిని విద్యార్థులకు అందుబాటు లోకి తేవడంలో వైజెఆర్ డిఎమ్ఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సఫలీకృతమైంది. విద్యార్థుల విద్యా ప్రస్థానంలో మార్గదర్శకంగా నిలుస్తూ వారి మేధోవికాసానికి ఈ లైబ్రరీ ఎంతో తోడ్పడు తోంది. అధ్యాపకుల బోధనకు, విద్యార్థుల అభ్యా సానికి మరియు పరిశోధన కార్యక్ర మాలకు మూల కేంద్రంగా భాసిల్లే ఈ గ్రంథాలయం ప్రశాం త వాతావరణంలో, 22,150 చదరపు అడుగుల సువిశాలమైన రెండస్తుల భవనంలో కొలువై ఉంది. విజ్ఞాన సర్వస్వం వేల సంఖ్యలో పుస్తకాలు, జర్నల్స్అపార పుస్తక సంపద ఇంజినీ రింగ్, సాంకేతిక విద్య, సైన్స్, మేనేజ్ మెంట్ మరియు హ్యూమానిటీస్ (మానవీ య శాస్త్రాలు) విభాగాలకు సంబం ధించి 61,441 వాల్యూమ్స్ (పుస్తకాలు) మరి యు 12,554 టైటిల్స్ అందుబాటులో ఉన్నాయి. జర్నల్స్ విద్యార్థులు, అధ్యాప కులు తాజా సమాచారాన్ని, అంతర్జాతీయ పరిశోధనలను తెలుసుకోవడానికి వీలుగా 52 నేషనల్ (జాతీయ) మరియు ఇంటర్నే షనల్ (అంతర్జాతీయ) ప్రింట్ జర్నల్స్ ఉన్నాయి. డిజిటల్ వనరుల విప్లవం ఆధునిక సాంకేతికతను జోడించి ఈ లైబ్రరీ అనేక డిజిటల్ వనరులను అందిస్తోంది. డెల్నెట్ (DELNET), ఎనపిటఃఇఎల్ (NPTEL), స్వయం (SWAYAM), నేషనల్ డిజిటల్ లైబ్రరీ (NDL) మరియు ఇతర ఆన్‌లైన్ విద్యా వేదికల ద్వారా డిజిటల్ కంటెంట్‌ను అనుసంధానించారు. వీటి ద్వారా ప్రపం చంలోని ఏ ప్రాంతం నుంచైనా ఈ-పుస్తకాలు (e-books), ఈ-జర్నల్స్ (e-jour- nals), వీడియో పాఠాలు మరియు పరిశోధనా పత్రాలను సులభంగా ఉచితంగా పొందవచ్చు. అంతర్జాతీ య ప్రమాణాలతో వర్గీకరణఇక్కడి పుస్తకాలు, సమాచార వనరులను అంతర్జాతీయ ప్రమాణా లైన ఏఏసిఆర్-2 (ఆంగ్లో-అమెరికన్ క్యాటలా గింగ్ రూల్స్, సెకండ్ ఎడిషన్) మరియు ప్రపంచవ్యా ప్తంగా ప్రసిద్ధి చెందిన డ్యూయీ డెసిమల్ క్లాసిఫికేషన్ (DDC) విధానం ద్వారా శాస్త్రీయంగా వర్గీకరించారు. ఈ ఆధునిక విధానాల వల్ల విద్యార్థులు తమకు కావలసిన సమాచారాన్ని నిమిషాల్లో వెతుక్కోవచ్చు. విద్యార్థి కేంద్రిత సౌకర్యాలుఓపెన్ యాక్సెస్ విధానం విద్యార్థులు నేరుగా పుస్తకాల అలమారాల (ర్యాక్స్) వద్దకు వెళ్లి నచ్చిన పుస్తకాన్ని ఎంపిక చేసుకునే వీలుంది. ఇది వారిలో స్వయంగా నేర్చుకునే అలవాటును (సెల్ఫ్ లెర్నింగ్) పెంపొందిస్తుంది. విశాలమైన రీడింగ్ హాల్: ఒకేసారి 200 మంది కూర్చొని చదువుకునేలా చక్కటి గాలి, వెలుతురు (వెంటిలేషన్) కలిగిన సువిశాల రీడింగ్ హాల్ ఉంది. లైబ్రరీ సేవలను వేగంగా అందించడానికి ఇది ఫుల్లీ ఆటోమేటెడ్ లైబ్రరీగా (పూర్తిగా కంప్యూటరీకరించబడినది) మార్చబడింది. రిజర్వేషన్ వర్గాల విద్యార్థుల సంక్షేమం కోసం బుక్ బ్యాంక్ సౌకర్యం ఉంది. దీని ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాలను బయట కొనే పనిలేకుండా, సెమిస్టర్ మొత్తం తమ వద్దే ఉంచుకుని చదువుకోవచ్చు. యాజమాన్యం మరియు విభాగాధిపతి కృషి అభినందనీయంస మాజానికి ఉపయోగపడే, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సమర్థులైన ఇంజినీర్లను, పరిశోధకు లను తయారు చేయడంలో ఈ లైబ్రరీ కీలక పాత్ర



పోషిస్తోంది. కళాశాల ప్రెసిడెంట్ పీవీరావు నేతృత్వంలో మేనేజ్‌మెంట్ ప్రతినిధి వీరమాచినేని కిరణ్ కృషి ఎంతో అభినందనీయం.

లైబ్రరీ హెడ్ (విభాగాధిపతి): ఈ ప్రతిష్ఠాత్మక సెంట్రల్ లైబ్రరీకి విభాగాధిపతిగా మెహరాజ్ బేగం షేక్ (M.A; M.Sc; M.Li.Sc; PGDLAN; PGDCA; (Ph.D)) వ్యవహరిస్తున్నారు. ఈమెకు 10 సంవత్సరాలు స్కూల్ ప్రిన్సిపాల్‌గా మరియు 20 సంవత్సరాల పాటు లైబ్రేరియన్‌గా (గ్రంథాలయ అధిపతిగా) పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# రేషనలైజేషన్‌తో గిరి పుత్రులకు దూరమవుతున్న విద్య

## మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఉద్దండం ఏసుబాబు.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.
రేషనలైజేషన్ పేరుతో పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలోని ఐటిడిఏ ఆధ్వర్యంలోని పాఠశాలలను కుదించడం, స్థాయి తగ్గించడం గిరిపుత్రులను విద్యకు దూరం చేయడమేనని మాజీ ఎంపీటీసీ సభ్యుడు, సీనియర్ న్యాయవాది ఉద్దండం ఏసుబాబు వ్యాఖ్యానించారు. బుట్టాయిగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసుబాబు మాట్లాడుతూ కోట రామచంద్రపురం, ఐటిడిఏ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల బోధనా స్థాయిలను తగ్గించడంతో గిరిజన విద్యార్థులకు శాపంగా పరిణమించిందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో చదివే చిన్నారులకు గ్రామాల మధ్య ఉండే దూరం విద్యాభ్యాసానికి ఆటంకంగా మారుతుందని తెలిపారు. 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాష్ట్రంలో గిరిజనాభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా ఐటిడిఏ లను, వాటి ద్వారా గిరిజన పాఠశాలలను వసతి గృహాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆ పాఠశాలలను రేషనలైజేషన్ పేరుతో కుదించడం గిరిజనాభివృద్ధి, సంక్షేమంపై ఎన్టీఆర్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న 25 గిరిజన సంక్షేమఆశ్రమ పాఠశాలల్లో 21



పాఠశాలల్లో 3,4 తరగతులను తొలగించారని, మిగిలిన నాలుగు పాఠశాలలో మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మాత్రమే నిర్వహించడం వలన గిరిజన విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. గిరిజన వికాసానికి గిరిజన ప్రాంతాల్లో విద్యను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల రేషనలైజేషన్ పేరిట గిరి పుత్రులను విద్యకు దూరం చేయడం భావ్యం కాదన్నారు. పాఠశాలల స్థాయి కుదింపు గిరిజనుల్లో డ్రాప్ అవుట్ల సంఖ్యను పెంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు పూర్తిస్థాయిలో తరగతులను పునరుద్ధరించి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనా సిబ్బందిని, మౌలిక సదుపాయాలను సమకూర్చాలని, లేకుంటే ఈ నెల 12వ తేదీన ఆయా పాఠశాలలో ఎదుట విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# కవ్వగుంట గ్రామంలో కొత్త పశువులు ఆసుపత్రికి అనుమతులు మంజూరు చెయ్యాలి

## పిజిఆర్ఎస్‌లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అర్జీ.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశమందిరంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం. ముక్కంటికి, పెదవేగి మండలం కవ్వగుంట గ్రామానికి క్రొత్త పశువైద్యశాల నిర్మాణానికి పరిపాలన అనుమతులను మంజూరు చెయ్యాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పెదవేగి మండలం కవ్వగుంట గ్రామంలో గోపాలరావు అండ్ కో వారి భూ విరాళంతో మరియు గ్రామ పంచాయతీ నిధులతో 1968వ సంవత్సరంలో ఒక పశువైద్యశాల నిర్మించ బడిందని, కాని ఈ ఆసుపత్రిని 2008-2011 మధ్య కాలంలో కూల్చివేసి పోలవరం కాలువ భూసేకరణలో కలిపారని అన్నారు. రైతులు, పాడి రైతులు ఆసుపత్రి మరియు అనుబంధ సేవలు లేక బాధపడుతున్నారని తెలిపారు. అందువల్ల మాగ్రామ ప్రాంగణంలో కొత్త ఆసుపత్రిని నిర్మించడానికి పరిపాలన అనుమతులను మంజూరు చెయ్యాలని కోరామని తెలిపారు. గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు జరిగితే పశువులకు సకాలంలో వైద్యసేవలు అందడంతో పాటు పాడిపరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. రైతులు అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖ అధికారులు త్వరితగతిన స్పందించి పశువైద్యశాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చెయ్యాలని కోరారు. రైతులు, పాడి రైతులు సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం మరియు అవసరమైన మౌళిక వసతులు కల్పన కోసం నిరంతరం కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి ఎల్.దేవకీదేవి, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, జిల్లా పంచాయతీశాఖ అధికారి జి.మల్లిఖార్జున రావు, తదితర జిల్లాలో అధికారులు పాల్గొన్నారు.



## రాజ్యసభ అభ్యర్థులను సత్కరించిన ఎమ్మెల్యే బండారు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సోమవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల నామినేషన్ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థులు సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి చిత్రపటం, ఆలయ ప్రసాదాన్ని అందజేసి వారి విజయవంతమైన ప్రజాసేవకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజ్యసభ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం రాజ్యసభలో సమర్థవంతంగా పనిచేసి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను కాపాడాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎటపాక సీఐ కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన ఆటో యూనియన్ జేఏసీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక
ఎటపాక పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఎటపాక సీఐ వి. కృష్ణను ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, రవాణా వ్యవస్థకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు తెలిపారు. సీఐ కృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేస్తామని ఆటో యూనియన్ నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్మం శంకర్, ఏసుపాక వెంకట్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పని ఒత్తిడి తగ్గించాలంటూ తాసిల్దార్కు విఆర్వోలు వినతిపత్రం.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు
వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలంటూ కాజులూరు మండల పరిధిలో గల విఆర్వోలు కాజులూరు తహసిల్దార్ జి ఆర్ ఠాగూర్ వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు సోమవారం ఈసందర్భంగా మండల విఆర్వోలు కాజులూరు తాసిల్దార్ కార్యాలయం విచ్చేసి కర్నూలు జిల్లాలో కర్నూలు మండలం నందలి గ్రామ రెవెన్యూ అధికారి మహ్మద్ హుస్సేన్ అధికారుల పని వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య కు



పాల్పడంతో రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాజులూరు మండల విఆర్ఓలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ క్రింది స్థాయి అధికారులపై పై వతిడులు తగ్గించాలి అని, మరణించిన గ్రామ రెవిన్యూ అధికారి కుటుంబం నకు న్యాయం చేయాలని ప్రతి మండలంలో గల గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ లు ,గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ లు సోమవారం తహసీల్దార్ కార్యాలయాల ఎదుట, 9 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట, 10.వ తేదీన రాష్ట్రము అంతటా నిరశనలు చేయుటకు పిలుపునిచ్చిన నేపథ్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టమని పేర్కొన్నారు.

# కుయ్యేరులో ఘనంగా గంగమ్మ తల్లి పూజలు

## నూతనంగా నిర్మించిన స్నానాల రేవు ప్రారంభం.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు
గ్రామస్తుల సహకారంతో నిర్మించిన నూతన పాంచాల ప్రారంభం నేపథ్యంలో కుయ్యేరు గ్రామంలో పలువురు ఘనంగా గంగమ్మ తల్లి పూజలు నిర్వహించారు. ఈ మేరకు సోమవారం కాజులూరు మండలం పిఆర్ గ్రామంలో యానం-ద్రాక్షారామం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న వంటకాలవ అటువైపుకు కొర్ల రాంబాబు చొరవ, గ్రామస్తుల సహకారంతో సుమారు 80 వేల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాంచాల రేటును నిర్మించుకున్నారు. ముఖ్యంగా ఇక్కడ ఈ రేవు నిర్మాణానికి గ్రామానికి చెందిన స్మశాన వాటిక ఉప్పు మిల్లి శివారు గొప్ప రేవద్ద ఉన్నప్పటికీ ఆరోజు కార్యక్రమం మినహా మిగతా కార్యక్రమాలు గ్రామానికి చెందిన ఈ పాంచాల సమీపంలోనే నిర్వహిస్తారు. కానీ ఇక్కడ ఆయా కార్యక్రమం నిర్వహించే స్నానాలు చేసేందుకు సరైన రేవు లేకపోవడంతో పలు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో గ్రామస్తులు పలువురు ముందుకు వచ్చి ఈ ప్రదేశంలో రేవును నిర్మించేందుకు తమ తమ ఆర్థిక స్తోమతను బట్టి విరాళాలు ఇచ్చారు . దీంతో గ్రామానికి చెందిన కొర్ల రాంబాబు చొరవ తీసుకుని ఇక్కడ రేవు నిర్మాణం ఎట్టకేలకు పూర్తి చేయించారు. పూర్తయిన రేవుని ఇటీవల కాలువలకు నీరు విడుదల శుభ సందర్భంలో రేవు ప్రారంభోత్సవంతో పాటు గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు . పురోహితుల సహకారంతో వేదమంత్రాలతో పూజలు నిర్వహించిన అనంతరం ఇక్కడకు విచ్చేసిన భక్తులకు పులిహోర ప్యాకెట్లను ప్రసాదంగా వితరణ చేశారు. కార్యక్రమంలో కొర్ల రాంబాబు, నంది కోళ్ల రాంబాబు, నంది కోళ్ల వెంకటేశ్వరరావు లో దంపతులు గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన వారిలో ఉండగా గ్రామానికి చెందిన పలువురి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పని వత్తిడి తగ్గించాలంటూ రామచంద్రపురంలో వీఆర్వోలు నిరసన

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం
ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రామచంద్రపురం మండలం వీఆర్వోలు నిరసన చేపట్టారు. ఇటీవల అధికారులు వేధింపులకు తాళలేక పని ఒత్తిడి వలన కర్నూలు జిల్లా వెంకటాపురం విఆర్ఓ ఉరి వేసుకుని బలవన్మరణం చెంది ఆత్మహత్య చేసుకున్న మహమ్మద్ హుస్సేన్ కు నివాళులు అర్పించారు. ఒకవైపు రిసర్వ్ పనులు, రెవిన్యూ రికార్డులు కంప్యూటర్ కరుణ చేస్తుండగా జనగణన, ఎన్నికల కమిషన్ ఆదేశాలులో భాగంగా "సర్ " పనులతో వీఆర్వోల పై మోపిన పనివత్తిడికి తాళలేక మానసిక వత్తిడికి



గురవుతున్నారని దీనిలో భాగంగానే హుస్సేన్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడని ఆరోపిస్తూ తక్షణం ఉన్నతాధికారులు స్పందించి ఏకకాలంలో ఇన్ని రకాల సర్వేల పేరుతో పని ఒత్తిడికి గురి చేయరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర మండలం వీఆర్వోల అధ్యక్షులు చీకట్ల వీరాంజనేయులు, కార్యదర్శి నరహరశెట్టి సత్తిబాబు, ఉపాధ్యక్షులు సలాది చరణ్, కాకినాడ సత్యవతి, సహాయ కార్యదర్శి చామంత కుర్తి శ్రావణి, కోశాధికారి దుగ్గుదుర్తి శ్రీనివాసరావు మరియు మండల విఆర్వోలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీహార్‌లో నెల్లూరు యాత్రికుల బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం

- ప్రమాదంలో ముగ్గురు మరణించడం బాధాకరమన్న సీఎం
- క్షతగాత్రులకు తక్షణ వైద్యసాయం అందించేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి
బీహార్‌లోని ఔరంగాబాద్ సమీపంలో నెల్లూరు జిల్లాకు చెందిన కాశీ యాత్ర టూరిస్ట్ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు సానుభూతి తెలిపారు. ప్రమాద ఘటనపై అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. క్షతగాత్రులకు అందుతోన్న వైద్యంపై ఆరా తీశారు. నెల్లూరు జిల్లా నుంచి 46 మంది యాత్రికులతో కాశీ వెళ్లిన ఈ బస్సు ఔరంగాబాద్ వద్ద మరో వాహనాన్ని బలంగా ఢీకొట్టిందని అధికారులు సీఎంకు తెలిపారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని, 15 మందికి గాయాలయ్యాయని వివరించారు. బీహార్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి బాధితులకు సాయం అందేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రమాదం నుంచి బయటపడిన యాత్రికులను స్వస్థలాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. సీఎం ఆదేశాల మేరకు బీహార్ ఉన్నతాధికారులతో పాటు అక్కడి స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో ఏపీ అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను గయాలోని అనుగ్రహ నారాయణ మగధ్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న బాధితులంతా క్షేమంగానే ఉన్నారని అధికారులు తెలిపారు. యాత్రికులను స్వస్థలాలకు చేర్చే అంశంపై బీహార్ ప్రభుత్వంతో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు.

## పంట నమోదు ఆధారంగా ఎరువుల విక్రయాలు ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
మండలంలోని కృష్ణవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో పంట నమోదు వివరాల ఆధారంగా యూరియా, డీఏపీ ఎరువుల విక్రయాలను సోమవారం ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి జొన్నలగడ్డ భవాని తెలిపారు. రైతులు సాగు చేసిన పంట విస్తీర్ణం, అవసరమైన ఎరువుల మోతాదును పరిగణనలోకి తీసుకొని ఎరువులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయేతర అవసరాలకు ఎరువులు మళ్లకుండా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కౌలు రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రాల్లో పరిశీలించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు కె. శ్రీనివాసరావు, ప్రధాన కార్యనిర్వాహణ అధికారి బి. మధు, గ్రామ వ్యవసాయ సహాయకులు శివాజీ, రవికిరణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పెదవేగి తాసిల్దార్.

ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి



పెదవేగి మండలం నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని సోమవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజల రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడుతూ ప్రజల అభిమానాలు చురగొనాలని సూచించారు.

## అగ్నిప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం




ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి
మండలంలోని కొండ కాలనీకి చెందిన రాణి మేకల చుక్కమ్మ ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇంటితో పాటు నిత్యావసర వస్తువులను కోల్పోయి తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంది. ఈ ఘటనపై స్పందించిన మంత్రి సారథి బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5,000 నగదు సాయం, ఒక బియ్యం మూటతో పాటు నిత్యావసర సరుకులను పంపించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, మాదల సత్యకుమార్ కలిసి చుక్కమ్మకు ఈ సహాయ సామగ్రిని అందజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ విక్టర్‌బాబు, సీతయ్య, ఎస్.ఎస్.బాబు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతిపై దర్యాప్తు

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి
ఆగిరిపల్లి మండలం రాజవరం గొల్లగూడెం గ్రామానికి చెందిన మల్లెల విజయలక్ష్మి (భర్త నాగేంద్రం) సోమవారం తన నివాసంలో ఉరివేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ శుభశేఖర్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



నూజివీడు నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) మరియు సూపర్‌వైజర్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శిక్షణ తరగతులు సోమవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ బుధవారం వరకు మూడు రోజులపాటు కొనసాగనుంది. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ, ఇంటింటి సర్వే నిర్వ హణ, అర్హులైన ఓటర్ల నమోదు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివ రాల పరిశీలన, దరఖా స్తుల నిర్వహణ తదితర అంశాలపై బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు.

## పంట నమోదు ఆధారంగా రైతులకు ఎరువుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి



చాట్రాయి మండలంలోని రైతులకు పంట నమోదు వివరాల ఆధారంగా యూరియా, డి.ఏ.పీ. ఎరువుల పంపిణీ సోమవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి బి. శివశంకర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో నమోదు చేసిన పంటలు, కౌలు రైతుల వివరాలు రెవెన్యూ శాఖ సమాచారంతో అనుసంధానం చేసి సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని సహకార పరపతి సంఘాలు, ఎరువుల విక్రయ కేంద్రాలను ఈ విధానంతో అనుసంధానం చేసినట్లు తెలిపారు. రైతులకు అవసరానికి అనుగుణంగా దశలవారీగా ఎరువులు అందజేయనున్నట్లు చెప్పారు. భూమి వివరాలు నమోదు కాని రైతులు మండల వ్యవసాయ కార్యాలయం, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకుల ద్వారా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. పంట మార్పులు, సర్వే నంబరు వివరాల సవరణ వంటి అంశాలను కూడా గ్రామ స్థాయిలో నమోదు చేసుకునే సౌకర్యం ఉన్నందున రైతులు తమ గ్రామ రైతు సేవా కేంద్రాల్లో వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సహకార పరపతి సంఘాల అధికారులు పాల్గొన్నారు.

## దానా మూర్తి పల్లి లో రామోజీరావు 2వ వర్ధంతి..!



ప్రజా భూమి ప్రతినిధి–చంద్రగిరి

తెలుగు జాతి గర్వించదగ్గ పత్రిక దిగ్గజం మీడియా యుగవకర్త పద్మభూషణ్ రామోజీరావు గారి 2వ వర్ధంతి ని దానా మూర్తి పల్లి లో పకృతి రైతు దామోదర్ నాయుడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అక్షర యోధునికి ఘన నివాళులు. పత్రికా రంగం అంటే వ్యాపారం కాదు సామాజిక బాధ్యత అని నిరూపించిన ఆదర్శవాదిఅన్నారు. సామాన్య కుటుంబం నుంచి అ సామాన్య శిఖరాలను అధిరోహించి, విలువలు, నిబద్ధతతో ఆయన సాగించిన ప్రస్థానం తరతరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. తెలుగు ప్రజల హృదయాలు ఆయన స్థానం శాశ్వతం అని కొనియాడారు.

## అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందించాలి..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి..



ప్రజా భూమి ప్రతినిధి–వైఎస్ఆర్ కడప

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీల పట్ల బాధ్యతాయుతంగా స్పందిస్తూ.. అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ సమావేశపు హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈ వేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారం లో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలనన్నారు. ముఖ్యంగా వేసవిలో ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ క్లినిక్ ల ద్వారా భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు.. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..**

బి.మఠం మండలం చెంచయ్య గారి పల్లెకు చెందిన జయరాం రెడ్డి.. మండలంలోని మల్లేపల్లి గ్రామ పరిధిలోని తన భూమిని ఆన్లైన్ రికార్డుల్లో ఎక్కించి పట్టాదారు పాసు పుస్తకాన్ని చేయించవలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరారు. వల్లూరు మండలం ఏ.ఓబాయపల్లె గ్రామానికి చెందిన భూమిక.. అదే గ్రామ పొలంలో సర్వే నెంబర్ 63/1, 64 లలోని తన భూమిని ఇతరులు పేరుతో ఆన్ లైన్ లో ఎక్కించుకొని తనపై దౌర్జన్యం చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ ద్వారా విన్నవించుకున్నారు.

ప్రొద్దుటూరు మండలం ఖాదరబాద్ కు చెందిన శశికళ.. తన కూతురు వై. భవ్యకు డిజేబుల్ సర్టిఫికెట్ కొత్తది తీసుకునేందుకు.. అవకాశం కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ తెలియజేసారు. కడప మండలం అక్కాయ పల్లె కు చెందిన ఎం. దేవి తనకు ప్రభుత్వం నుంచి హౌసింగ్ పథకం ద్వారా ఇల్లు మంజూరు అయిందని, ఇంటి నిర్మాణం పూర్తి చేయించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శివరామిరెడ్డి, జడ్పి సిఇఒ సుబ్రమణ్యం, డిఆర్డిఎ పిడి జి.రాజ్యలక్ష్మి, ఇన్చార్జి డిపిఓ వెంకటసుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రతో ఆరోగ్య విప్లవం..!

–జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక కమిటీలు

ప్రజాభూమి ప్రతినిధి–వై ఎస్ ఆర్ కడప

శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యానికి.. యోగా అద్భుతమైన మార్గమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'యోగాంధ్ర క్యాంపెయిన్-2026' కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా "యోగా" ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని, నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలకు "యోగా" ఒక దివ్య ఔషధంగా.. సమర్థవంతమైన పరిష్కారాన్నిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి పౌరుడు యోగాభ్యాసంలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు. జిల్లాలో నాలుగు ప్రధాన కార్యక్రమాలతో యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# చల్లపల్లి జమీందార్ వ్యక్తిగత ఇనాం భూములపై '22-A' గ్రహణం

- ఘంటసాల మండలం శ్రీకాకుళం రైతుల ఆవేదన
- చారిత్రక రికార్డులను పక్కనబెట్టి రీ-సర్వే చేయడంపై అభ్యంతరం
- కృష్ణా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బాధితులు



ప్రజా భూమి బ్యూరో–కృష్ణాజిల్లా

తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హఠాత్తుగా చట్టపరమైన చిక్కులు తెచ్చి పెట్టడంపై కృష్ణా జిల్లా ఘంటసాల మండలం, శ్రీకాకుళం రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 227 సంవత్సరాల క్రితం చల్లపల్లి జమీందారు వ్యక్తిగత మంజూరుగా ఇచ్చిన భూములను, వాస్తవాలు పరిశీలించకుండా సెక్షన్ నిషేధిత జాబితాలో చేర్చడంపై రైతులు మండిపడుతున్నారు. ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి, నిషేధిత జాబితా నుండి తమ భూములను తొలగించాలని కోరుతూ కృష్ణాజిల్లా కలెక్టర్‌కు రైతులు సోమవారం ఒక సుదీర్ఘ వినతిపత్రాన్ని సమర్పించారు.

**చారిత్రక రికార్డులు ఏం చెబుతున్నాయి?**

బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో 1859లో రూపొందించిన ఇనాం ఫెయిర్ రిజిస్టర్లో సైతం ఈ భూములు వ్యక్తిగత మంజూరు స్వభావం కలిగినవిగానే స్పష్టంగా నమోదయ్యాయి. ఇవి ఏ దేవదాయ సంస్థకో లేదా ప్రభుత్వ సంస్థకో చెందిన ఇన్‌స్టిట్యూషనల్ ఇనాం భూములు కావని చారిత్రక రికార్డులు అత్యంత స్పష్టంగా నిరూపిస్తున్నాయి.

హైకోర్టు తీర్పులూ రైతులకే అనుకూలం

గతంలో 1956 ఇనాంల రద్దు చట్టం ప్రకారం.. స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ ఈ భూములను సంస్థ భూములుగా భావించినప్పటికీ, ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ రైతులు, ఇనాందారులు అప్పీలు చేసుకున్నారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, రికార్డులను పరిశీలించి, ఇవి సంస్థ ఆధీనంలోని భూములు కావని 08-07-1963న తేల్చిచెప్పారు. గౌరవ హైకోర్టు సమర్థన ఆర్డీవో తీర్పును సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లను మరియు తదనంతర అప్పీళ్లను (జీవా. పీటీం. 85, 86 & 87 శీట 1969) హైకోర్టు కొట్టివేస్తూ, రైతుల హక్కులను న్యాయపరంగా ధృవీకరించింది.

ప్రభుత్వమే యజమానులుగా గుర్తించింది

గతంలో కే.బి. కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం ఈ భూములలో కొంత భాగాన్ని సేకరించినప్పుడు, దానికి సంబంధించిన భూసేకరణ పరిహారాన్ని స్థానిక రైతుల ఖాతాల్లోనే జమ చేసింది. ఒకవేళ ఇవి దేవదాయ భూములే అయితే పరిహారం ఆ సంస్థకు వెళ్లేది. కానీ రైతులకు చెల్లించడం ద్వారా ప్రభుత్వమే వారిని భూ యజమానులుగా మరియు అనుభవదారులుగా అధికారికంగా గుర్తించినట్లయింది. ప్రస్తుతం ఈ భూములకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు, అడంగల్, 1-బీ, మరియు వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో కూడా రైతుల పేర్లే నమోదై ఉన్నాయి. అనేక దశాబ్దాలుగా రిజిస్టర్డ్ అమ్మకపు దస్తావేజుల ద్వారా క్రయవిక్రయాలు కూడా జరిగాయి. రీ-సర్వేతో ముంచుకొస్తున్న ముప్పు.. రైతుల డిమాండ్లు ఇవేఇలాంటి బలమైన న్యాయపరమైన రికార్డులు ఉన్నప్పటికీ, ప్రస్తుత క్షేత్రస్థాయిలో రికార్డులను సమగ్రంగా పరిశీలించకుండా జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియ వల్ల తమ దీర్ఘకాలిక భూ హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సేవ ఇనాం భూములు, సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న ముఖ్యమంత్రి ప్రకటనను వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కలెక్టర్‌కు సమర్పించిన ప్రధాన డిమాండ్లు**

వివాదాస్పద భూములపై తక్షణమే సమగ్రమైన, చట్టబద్ధమైన విచారణ చేపట్టాలి. సంబంధిత పట్టాదారులు, రైతులు మరియు ఆసక్తి గల పక్షాలందరికీ నోటీసులు జారీ చేసి వారి అభ్యంతరాలను స్వీకరించాలి. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత సర్వే నంబర్లలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేయాలి లేదా వాయిదా వేయాలి. ఇనాం ఫెయిర్ రిజిస్టర్, హైకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, ఈ భూములను సెక్షన్ 22-ఏ(1) నిషేధిత జాబితా నుండి శాశ్వతంగా తొలగించాలి. న్యాయం మరియు సముచిత పరిపాలన దృష్ట్యా జిల్లా కలెక్టర్ స్పందించి తగిన ఉత్తర్వులు జారీ చేయాలని శ్రీకాకుళం, అచ్చిరాజుపాలెం, పాపవినాశనం గ్రామ రైతులు కోరుతున్నారు.

# డీఎస్సీ సక్సెస్‌పై వైసీపీ అబద్ధాల ఫ్యాక్టరీ

- "సర్టిఫికెట్ వెరిఫికేషన్" అంటే ఏమిటో కూడా వైసీపీ నేతలకు కనీస అవగాహన లేదు
- కూన రవికుమార్, భరత్ గార్ల మీద వైసీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలు దమ్ముంటే నిరూపించాలి
- దొంగ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర వైసీపీది
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి–మంగళగిరి

రాష్ట్రంలో మెగా డీఎస్సీ 2025 ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ముగిసి, నిరుద్యోగుల ఇళ్లల్లో వెలుగులు నిండుతుంటే, ఆ విజయాన్ని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలకు తెరలేపారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డీఎస్సీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా వైసీపీ అబద్ధాల ఫ్యాక్టరీని నడుపుతోందని దుయ్యబట్టారు. "సర్టిఫికెట్ వెరిఫికేషన్" అంటే ఏమిటో కూడా తెలియని అజ్ఞానంలో వైసీపీ నేతలు ఉన్నారని రాంగోపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. దరఖాస్తు సమయంలో అభ్యర్థులు జతచేసిన పత్రాలను తనిఖీ చేయడమే వెరిఫికేషన్ ప్రక్రియ అని, కాల్ లెటర్లు పంపినంత మాత్రాన ఉద్యోగాలు ఖరారైనట్లు కాదనే కనీస పరిజ్ఞానం కూడా ప్రతిపక్షానికి లేకపోవడం శోచనీయమన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ఎంపికైన అభ్యర్థులు బోధన చేయలేరంటూ వైసీపీ చేస్తున్న వ్యాఖ్యలు క్రీడాకారులను తీవ్రంగా అవమానించడమేనని మండిపడ్డారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ పోస్టులకు టెట్, బీఈడీ అర్హతలు తప్పనిసరని, కేవలం పీఈటీ పోస్టులకు మాత్రమే నిబంధనల ప్రకారం మినహాయింపులు ఉన్నాయని స్పష్టం చేశారు. కూనా రవికుమార్, భరత్ గార్లపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని రాంగోపాల్ రెడ్డి సూటిగా సవాల్ విసిరారు. వారు ఫెడరేషన్ అధ్యక్షులుగా ఉన్న కాలంలో అక్రమాలు జరిగాయన్న ప్రచారంలో రవ్వంతైనా నిజం లేదన్నారు. గతంలో పథకాలు సాధించిన క్రీడాకారుల కోటాలలో ఉన్న విజయాలను (2008, 2012, 2021, 2022 నాటి విజయాలు) సాక్ష్యాలతో సహా ఉదాహరిస్తూ వైసీపీ అవాస్తవాలను తిప్పికొట్టారు. స్పోర్ట్స్ కోటాలో టెట్ పాస్ కాకుండా ఎక్కడైనా స్కూల్ అసిస్టెంట్ లేదా ఎస్‌జీటీ ఉద్యోగాలు ఇప్పించినట్లు నిరూపిస్తే తాము తక్షణమే రాజీనామాలకు సిద్ధమని హెచ్చరించారు. వైసీపీ నేతలకు దమ్ముంటే ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని రాంగోపాల్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. డీఎస్సీలో ఎక్కడైనా ఒక్క రూపాయి డబ్బులు చేతులు మారినా, సూచరతలు, కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ జరిగినట్లు నిరూపించినా తాము దేనికైనా సిద్ధమన్నారు. "మీ తాడేపల్లి సెంటర్ లో అయినా, విజయవాడ బెంజ్ సర్కిల్ లో అయినా, కడప కోటి సర్కిల్ లో అయినా, కర్నూలు కొండారెడ్డి బుర్జు దగ్గరయినా... ఆఖరికి మీ ఇడుపులపాయ ప్యాలెస్ లో అయినా సరే చర్చకు సిద్ధం.



మీరు ఒక్కరు వస్తే ఒక్కరం వస్తాం, 10 మంది వస్తే 10 మంది వస్తాం. డేట్, టైం మీరే చెప్పండి" అంటూ సవాల్ విసిరారు. ఈ చర్చకు సంబంధించిన వేదిక, సమయాన్ని ఖరారు చేయడానికి వీలుగా 9490122964 9111555111 నెంబర్లకు మీడియా ముఖంగా ప్రకటిస్తూ, వీటికి మెసేజ్ పంపాలని స్పష్టం చేశారు. గత తిరుపతి సమావేశంలోనే ఈ సవాల్ విసిరామని గుర్తుచేశారు. వైసీపీ నుండి ఎవరు వస్తే వారికి సమానమైన క్యాడర్ నేతలను పంపుతామన్నారు. వైసీపీ అధ్యక్షుడు వస్తే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారు వస్తారని, వారి ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్సీలు వస్తే తాము కూడా అదే స్థాయి నేతలను పంపుతామని, ఆఖరికి బూత్ ఇంచార్జ్ స్థాయిలోనైనా చర్చకు సిద్ధమని తేల్చిచెప్పారు. గత వైసీపీ హయాంలో ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికే దొంగ సర్టిఫికెట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టిన అప్రజాస్వామిక చరిత్ర వారిదని రాంగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం భారత క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ చాటిన నిజమైన క్రీడాకారులకే అవకాశాలు కల్పించిందని వివరించారు. గతంలో బొత్స సత్యనారాయణ విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఉపాధ్యాయ బదిలీల్లో రూ. 50 కోట్లు చేతులు మారిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడపలో గ్రూప్-1 ఉద్యోగాల వ్యవస్థను సర్వనాశనం చేశారని, అదే టీడీపీ హయాంలో 11 డీఎస్సీలు జరిగితే ఒక్క ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారు ఉపాధ్యాయ బదిలీల్లో రాజకీయ ప్రమేయం లేకుండా, యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్ల నియామకాలను రాజకీయాలకు అతీతంగా మెరిట్ ప్రాతిపదికన చేపట్టి విద్యా రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. ఒకటవ తారీఖున జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన జగన్ రెడ్డి మాటలను యువత నమ్మే పరిస్థితి లేదన్నారు. కష్టపడి, ఒకపూట తిని తినక చదివి ఉద్యోగాలు సాధించి విధుల్లో చేరిన 16 వేల మంది పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలను, వారి కుటుంబాలను వైసీపీ నేతలు తమ స్వార్థ రాజకీయాల కోసం భయభ్రాంతులకు గురిచేయడం తగదని హితవు పలికారు. డీఎస్సీ ప్రక్రియ అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని, ప్రతిభావంతులైన అభ్యర్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం 100% అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# రాజధానిలో ప్రతి బాధిత రైతుకీ అండగా ఉంటాం

- వారి పక్షాన వైయస్సార్‌సీపీ అండగా ఉండి పోరాడుతుంది
- కమిటీ తరపున నేరుగా గ్రామాలకు వెళ్లి రైతులను కలుస్తాం
- భూములివ్వమని బలవంతం చేస్తే ఊరుకునేది లేదు
- మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి–తాడేపల్లి

రాజధానికి భూమివ్వడం వల్లనో లేదా ఇవ్వడం ఇష్టం లేకపోవడం వల్లనో ప్రభుత్వం నుంచి వేధింపులు ఎదుర్కొంటున్న అమరావతి పరిధిలోని ప్రతి బాధిత రైతుకీ వైయస్సార్‌సీపీ సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ అండగా ఉండి వారి పక్షాన పోరాటం చేస్తుందని మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్‌సీపీ సమన్వయకర్త, కమిటీ సభ్యుడు దొంతిరెడ్డి వేమారెడ్డి స్పష్టం చేశారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజధాని ప్రాంత రైతులతో సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశం అనంతరం అక్కడే ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు జరిగిన సమావేశానికి తుళ్లూరు మండలం నుంచి కూడా బాధిత రైతులు హాజరయ్యారని చెప్పారు. తుళ్లూరు ప్రాంతం నుంచి వచ్చిన ఒక రైతు ప్రభుత్వం తన 12 ఎకరాల భూమిని ఇవ్వాలని వేధిస్తున్న అంశాన్ని కమిటీ ముందు చెప్పుకుని హృదయవిదారకంగా విలపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతులు కమిటీని తమ గ్రామానికి రావాలని ఆహ్వానిస్తున్నారని, త్వరలోనే నేరుగా ఆయా గ్రామాలకు వెళ్లి కలుస్తామని చెప్పారు. తమను ఆశ్రయించిన ప్రతి బాధిత రైతుకి వైయస్సార్‌సీపీ న్యాయ సహాయం చేస్తుందని భరోసా ఇచ్చారు.

**రైతులు కాదని నిరూపిస్తే రూ. లక్ష**

"ఉండవల్లి, పెనుమాక, ఎర్రబాలెం, నిడమర్రు గ్రామాలకు చెందిన పలువురు రైతులు భూసేకరణకు తమ పొలాలు ఇవ్వడం ఇష్టం లేకున్నా ప్రభుత్వం పెడుతున్న వేధింపులను చెప్పుకుని సహాయం కోరేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారిని క్యాంప్ కార్యాలయంలో కలవడం జరిగింది. అయితే దాన్ని వక్రీకరిస్తూ వందల యూట్యూబ్ ఛానెళ్లలో వాళ్లు రైతులే కాదని పథకం ప్రకారం ఫేక్ ప్రచారం మొదలుపెట్టారు. కడుపుకి అన్నం తినేవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరు. వారందరికీ నేను ఒకటే ఛాలెంజ్ విసురుతున్నా.. వైయస్ జగన్ గారిని కలిసిన వారు రైతులు కాదని నిరూపిస్తే వారికి లక్ష రూపాయలు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నా. అంతేకాని ఎండనకా వాననకా ఆరుగాలం పనిచేసే రైతులను విక్రత రాజకీయాల కోసం అవమానించడం తగదు" అని ఆయన హితవు పలికారు. సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ సమావేశంలో సభ్యులు మాజీ మంత్రులు పేర్ని నాని, అంబటి రాంబాబు, దేవినేని అవినాశ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎంపీ నందిగం సురేష్, దొంతిరెడ్డి వేమారెడ్డి, డైమండ్ బాబు, అడ్వకేట్లు జె. సుదర్శన్‌రెడ్డి, కె.శ్రీనివాస్, అమరావతి రాజధాని రైతులు తదితరులు పాల్గొన్నారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే..**

**– రైతులను రైతులే కాదని అవమానిస్తున్నారు**

ఉండవల్లి, పెనుమాక, ఎర్రబాలెం, నిడమర్రు గ్రామాలకు చెందిన పలువురు రైతులు భూసేకరణకు తమ పొలాలు ఇవ్వడం ఇష్టం లేదని చెప్పినా ప్రభుత్వం వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. దీంతో తమ కష్టాలను చెప్పుకుని సహాయం కోరేందుకు గత వారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారిని క్యాంప్ కార్యాలయంలో కలవడం జరిగింది. అయితే దాన్ని వక్రీకరిస్తూ వందల యూట్యూబ్ ఛానెళ్లలో వాళ్లు రైతులే కాదని పథకం ప్రకారం ఫేక్ ప్రచారం మొదలుపెట్టారు. కడుపుకి అన్నం తినేవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరు. వారందరికీ నేను ఒకటే ఛాలెంజ్ విసురుతున్నా.. వైయస్ జగన్ గారిని కలిసిన వారు రైతులు కాదని నిరూపిస్తే వారికి లక్ష రూపాయలు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నా. అంతేకాని ఎండనకా వాననకా ఆరుగాలం పనిచేసే రైతులను విక్రత రాజకీయాల కోసం అవమానించడం తగదు. కూటమి ప్రభుత్వమే భూదాహంతో రైతుల జీవితాలతో ఆటలాడుకుంటోంది. ఈ నాలుగు గ్రామాలు మాత్రమే కాదు.. అందరూ బయటకు చెప్పుకోలేకపోయినా రాజధానికి భూములిచ్చిన ప్రతి రైతూ తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారు. దాదాపు పన్నెండేళ్ల క్రితం ల్యాండ్ పూలింగ్‌కి భూములిచ్చిన రైతులకు ఒక్కరికైనా డెవలప్ చేసిన ప్లాట్ ఇవ్వకుండా మోసం చేసింది కాకుండా, భూసేకరణకు భూములివ్వమని ఎదురుతిరిగిన రైతులతో మాట్లాడి కష్టనష్టాలను తెలుసుకోవాల్సిన ప్రభుత్వమే ప్రభుత్వమే వారిపై కక్ష పెంచుకోవడం సిగ్గుచేటు. రైతులు కన్నెర్ర చేస్తే చంద్రబాబు ప్రభుత్వం ఎక్కడ ఉంటుందో వారి ఊహకే వదిలేస్తున్నా. రైతులను వేధించిన ఏ ప్రభుత్వానికి మనుగడ ఉండదు. కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి కాబట్టే ఈవిధంగా రైతులను క్షోభకు గురిచేస్తున్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు వైయస్సార్‌సీపీ వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదు. నష్టపోయిన ప్రతిరైతుకి వైయస్సార్‌సీపీ అండగా ఉండి వారి సమస్యలపై పోరాడుతుంది.

**రైతులు ప్రభుత్వ ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నారు**

తుళ్లూరు మండలం నుంచి కూడా కొందరు రైతులు సీఆర్డీఏ రైతు పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఒక రైతును కరకట్ట లోపలే తనకున్న 12 ఎకరాల పొలం ఇవ్వాలని అధికారులు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. గుండె సంబంధిత సమస్యతో బాధ పడుతున్న ఆ రైతు ఒత్తిడిని తట్టుకోలేక హృదయవిదారకంగా విలపిస్తున్నాడు. ఆయన భార్య కూడా బ్రెయిన్ వ్యాధితో బాధపడుతోంది. ఎంబీబీఎస్ చదివే కొడుకుని పోషించాలి. రైతు కుటుంబం తీవ్రమైన ఆరోగ్య సంక్షోభంలో ఉంటే ప్రభుత్వం మాత్రం ఆయన్ను భూమి కోసం ఇబ్బంది పెడుతోంది. ఇలాంటి ఎన్నో సమస్యలు రోజురోజుకీ రైతు పరిరక్షణ కమిటీ దృష్టికి వస్తున్నాయి. కొన్ని గ్రామాల వారు ఈ కమిటీని అక్కడికే రమ్మని కోరుతున్నారు. రాబోయే రోజుల్లో ఆయా గ్రామాలకు వెళ్లి బాధితులందర్నీ కమిటీ కలిసి వారి బాధలు వింటుంది. వైయస్సార్‌సీపీ లీగల్ టీమ్ ద్వారా వారికి సహాయ సహకారాలు అందజేస్తామని దొంతిరెడ్డి వేమారెడ్డి స్పష్టం చేశారు.